# THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_206233
UNIVERSAL LIBRARY

OUP—23—4-4-69—5,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T181.4 S49V Accession No. T2149

Author శేషయ్యకవి [illegible]

Title [illegible] 1927

This book should be returned on or before the date last marked below.

శ్రీ ర స్తు.

# వసిష్ఠ జనకసంవాదము

అను

# వేదాంతగ్రంథరత్నము.

యామునూరు శేషయాఖ్యకవి విరచితము.

బ్రహ్మశ్రీ, పండిత-పురాణం. సూర్యనారాయణతీర్థ పరిష్కృతము.

(సర్వస్వతంత్రప్రకాశిక పత్రికనుండి పునర్ముద్రితము)

గ్రంథప్రకాశకుడు:

కనుపర్తి. మార్కండేయశర్మ.

రిజిస్టర్డు కాపీరైటు] 1927 [వెల ౧౨ అణాలు

CHANDRIKA PRESS
WASHERMANPET MADRAS

శ్రీరస్తు.

# వసిష్ఠజనకసంవాదము.

## ప్రథమాశ్వాసము.

శా. శ్రీరాజిల్ల నశేషలోకచయసృష్టిస్పష్టయై విశ్వర
క్షారంభంబున నంబుజాతనయనుండై తత్ప్రణాశక్రియ
న్గౌరీవల్లభుఁడై సమస్తమును నెన్నన్ దానయై యొప్పు సీ
తారామాధిపతిం దలంచెదఁ గృతార్థత్వంబు నర్థించుచున్. ౧

సీ. నిజరజోగుణముచే నిఖిలలోకంబు లే దేవి నిర్మించు సద్భావమొనర,
నిజసత్త్వగుణముచే నియమించి యేకొన్న సకలభూతముల రక్షణము
సేయు, నిజతమోగుణముచే నిగ్రహంబున జగచ్ఛయ మేవధూమణి
లయ మొనర్చు, నంతకుఁ దానయై యలరుచు నేరాము రామవా
మాంకవిశ్రాంతిఁ గాంచు,

గీ. నట్టి భూజాత సకలలోకైకమాత, పరమసుమంగళగుణజాత పద్మభవసు
పర్వనాయకనుతపాదపంకజాత, సీత కృపతోడ నమ్ము రక్షించుఁగాత.

సీ. తతవిశ్వసంభవస్థితిలయస్ఫురద్రజోగుణసత్త్వగుణతమోగుణకలితుల
భారతీశాంభవకసృష్టిరక్షకుల సత్యసైకుంఠకైలాసవాసరతుల
నాతతపరకేతకీతులసీబిల్వదళపూజ్యమానసుందరచరణులఁ
గమనీయభారతీకమలాలయాసర్వమంగళాహృదయాబ్జమధుపవిభుల

గీ. సలలితసురాళిపన్నగాశనసృపాంక్య, హాయులఁ బరమాత్మరత్రితయము
స్వహస్తకుంభ గమంపలుచక్రశూలలలితులను, గమలభవహరిహ
రుల, జిత్తమున దలంతు ౩

మ. పొలుపారన్ జగదుద్భవస్థితిలయంబు ల్నేర్పునం జేయఁగా
జలజాతాసనవిష్ణుశంకరుల శశ్వత్ప్రక్రియ న్నిల్పి వా
రలకు స్త్రీవస్త్రైక్యసంపదఁ గృపన్ రంజిల్లఁగా నిచ్చి యు
జ్జ్వలతా వాక్కమలానగాత్మజల మత్స్వాంతంబునన్ గాంచెదన్.

క. ఘనవిశ్వోద్గతికారణ, మనఘుఁడు పురుషుండు బ్రహ్మ మాద్యుండు

నిరం, జనుఁడనుచుఁ బ్రాజ్ఞు లెవ్వనిఁ, గొనియాడుదు రవ్వినాయకునిఁ
బూజింతున్. ౫

చ. కరముల చేత రామపదకంజదళంబుల సేవ వాక్కుచే
నిరతము రామకీర్తనము నెమ్మి మనంబున రామతత్త్వత
త్పరత శిరంబుచే రఘునృపాలవరేణ్యునకు న్ప్రణామముల్
నిరతి నొనర్చు వాయుసుతుని న్భజియింతు నభీష్టసిద్ధికిన్. ౬

గీ. సులభమార్గంబు మన్ననశ్శుద్ధికొఱకు, మొదలఁ దారకయోగంబు
ముఖ్య మనుచుఁ, దెల్పి తత్సాధనంబులఁ దెల్పినట్టి, యప్పవరహరి
గురువుల నభినుతింతు. ౭

సీ. నిరతిశయానందనిరతుఁ డాపూర్ణుండు నిత్యుండు సత్యుండు నిరశనుం
డుఁ, బ్రత్యగభిన్నాత్ముఁ డత్యాశ్రముండు నత్యంతికనిరసనుం డాద్యుఁ
డాఢ్యుఁ, డప్రమేయుం డన్వయవ్యతిరేకానుభవనియుక్తుఁడు పునర్భ
వవిరహితుఁ, డమలుండు నిశ్చేష్టుఁ డనఘుండు నిర్వికల్పుఁడు నిర్వి
కారుండు పూర్ణుఁ డగుచుఁ,

గీ. బరఁగి సాంఖ్యామనస్కము లరుణఁ దెల్పి, శుద్ధచిత్త భవా యటం
చును గరంబు, శిరముపైఁ జేర్చి పరమసుస్థితి నొసంగ, గురుశిఖా
మణి యగు రామగురువరుండు. ౮

క. బ్రహ్మాండాధిష్ఠానుఁడు, బ్రహ్మోపేంద్రాంధకఘ్నభావ్యుఁడు సేవ
బ్రహ్మైక్యకరుఁడు రాము, బ్రహ్మాగురు న్మదిఁ దలంతుఁ బరమప్రీతిన్.

క. అద్వైతనిరతులను రాగద్వేషాంతకుల విగతకాముల సతతం
తాద్వయభావనిరూఢుల, విద్వన్నగపతుల నాత్మ సుభజింతున్.

మ. సముతేజ లోకజనానురాగ మొదవ న్సదోబ్ధి చూపట్టము
ఖ్యమతి న్నోటకదివ్యకావ్యచయము ల్గావించి భావించి స
ర్వము దమ్మున్మం బొగడ౯ దనర్చు కవిరాట్ప్రచేతసవ్యాసబా
ణమయూరాదిమహాకవీంద్రులఁ బ్రవీణత్వంబున౯ గొల్చెదన్. ౧౧

చ. గురుల వర్ణధర్మములు గూర్చి నియంతృకకర్తృకర్మ లిం
దరయఁ గ్రియావ్యయంబులు సముంచితలక్షణరీతు లాత్మలో
నెఱుఁగు కవీంద్రుఁ డేఘనకవీంద్రుఁ డతండు జగత్ప్రపూజ్యుఁడై
పరఁగు మహోపకారముగ భవ్యకృతుల్ రచియించుచుండఁగన్. ౧౨

వ. అట్లు గావున. ౧౩

మ. చటులాజ్ఞానతమోర్కు నన్నయను భాస్వత్కుండలీంద్రున్ వచః
పటుల న్భాస్కరపోతనాఖ్యుల యశఃపారీణు శ్రీనాథు ను
త్కటకావ్యైకవిలాసు భీముఁ బరతత్త్వశ్రీలు బోపూరి వేం
కటకోటీశ్వరు నెమ్మదిం దలఁతు మత్కావ్యంబు పెంపొందఁగన్.

క. తతపదగుంభనయుతసూనృతవాక్యము సన్నుతముగ సన్నుతవాక్య
ము సూనృతముగఁ గను కుకవుల నుద్ధతి మానుటకేఁ దలంతుఁ
దప్పక మదిలోన్. ౧౫

శా. ఉర్విన్ హేమ మశేషభూషణములై యొప్పారుచందంబునన్
సర్వేశుండు సమస్తలోకమయుఁడై సందీప్తుఁడౌఁ గావునన్
గీర్వాణోరగసాధ్యకిన్నరమరుత్కింపూరుషానీకయు
క్సర్వోద్దీర్ణచరాచరోజ్జ్వలితలోకశ్రేణికి న్మ్రొక్కెదన్. ౧౬

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, సద్గురుస్తోత్రంబును, సంస్కృతాంధ్రకవిస్మరణంబును, కుకవిప్రశంసనంబునుం గావించి యే నత్యంతంబును ముముక్షుజనాపేక్షితంబుగా సర్వోపనిషత్సారభూతంబును భవసాగరోత్తారకంబును దారకసాంఖ్యామనస్కాత్మకంబును జీవపరమాత్మసమరసైక్యానుభవార్థసాక్షాత్కార స్వాభావికం బయిన రాజయోగం బంతయు నొక్కప్రబంధంబుగా రచియింప నిశ్చయించి మహైకాంతశుచిప్రదేశంబున మౌననిష్ఠాగరిష్ఠుండనై శ్రీమద్గురుమంత్రదేవతాతత్త్వాత్మానుసంధానతత్పరుండనై యున్న సమయంబున. ౧౭

సీ. కటిభాగవిలసితగాంగేయచేలంబు పరిధానకాషాయపటము గాఁగ
నిరుపమదీప్తతూణీరబాణాసనములు కమండలుదండములును గాఁగ
లలితవక్షఃస్థలాలంకృతహారంబు మహనీయతులసిదామంబు గాఁగ
వామాంకకలితసీతామానినీమణి విద్యమానాధ్యాత్మవిద్య గాఁగ

గీ. జారుతనులిప్తబంధురచందనంబు, ఘనతరంబైన భూతిలేపనముగాఁగ
నతికరుణ నాకుఁ బ్రత్యక్షమయ్యె రామ,నామకబ్రహ్మగురుఁ డన
రామమూర్తి. ౧౮

వ. ఇత్తెఱంగున నక్షీణకృపాకటాక్షవీక్షణామృతరసంబు లొలుక మదాచరితసాష్టాంగదండప్రణామంబులు చతుర్విధపురుషార్థప్రదచతురక్షరసమన్వితనారాయణస్మరణపూర్వకంబుగాఁ బరిగ్రహించి మందస్మితసుందరవదనారవిందుం డగుచు శరీరత్రయవిలక్షణావస్థాత్ర

యసాక్షి కోశపంచకవ్యతిరిక్త త్వంపదలక్ష్యార్థభూత సచ్చిదానందాద్వితీయస్వరూప ప్రత్యగాత్ముండవైన నీవ తత్పదలక్ష్యార్థభూత సత్యజ్ఞానానందాఖండ స్వరూపపరమాత్ముండనైన నేను తత్పదలక్ష్యార్థ భూత సత్యజ్ఞానానందాఖండస్వరూప పరమాత్ముండనైన నేన త్వంపదలక్ష్యార్థభూతసచ్చిదానందాద్వితీయస్వరూప ప్రత్యగాత్ముండవైన నీవని నిఖిల నిగమాగమాంతసారసంఘటిత బ్రహ్మవిద్యారహస్యం బగు నిమ్మహావాక్యార్థం బనుగ్రహించి కనుసంజ్ఞ నీయభిన్నవిజ్ఞానదృష్టిచే నశ్రాంతంబు మత్స్వరూపం బవలోకించుచు జీవన్ముక్తిసౌఖ్యం బనుభవింపుము మఱియు నశేషోపనిషదర్థానుభవజ్ఞుండును సంతతానులహృదయాంతరాధిష్ఠితవసుదేవాత్మజుండును నిత్యనిర్మలతత్త్వబోధోపరతుండు నగు సత్యవతీసుతుండు రచియించిన పంచమవేదంబనవెలయు మహాభారతంబున నశ్రాంతస్వాంతోప శాంతికరణాఖర్వంబగు శాంతిపర్వంబునందఖండతత్త్వబోధంబును భీష్మబోధితంబును యుధిష్ఠిరబోధ్యంబును శిష్టజనాహ్లాదంబు నైన వసిష్ఠజనకసంవాదంబు నాఁబరఁగు నొక్క పరమేతిహాసంబు గల దది సంక్షేపరూపంబున నొప్పుఁగావున నయ్యాత్మతత్త్వార్థంబు విస్తరించి నానావిధరసబంధురంబైన ప్రబంధంబుగా రచియించి మదంకితంబు సేయుము కృతార్థుండ వయ్యెద వని యనుగ్రహించి యంతర్హితుండయ్యె నంతట మేల్కని నితాంతసంతోషితాంతఃకరణుండనై.

చ. జననుతభారతంబునను శాంతి యనం దగు పర్వమందు న
జ్జనకునకు న్వసిష్ఠమునిచంద్రుఁడు సెప్పె నటంచు ధర్మనం
దనునకు భీష్ముఁ డన్న పరతత్త్వము రాముని కంకితంబుగాఁ
దెనుఁగు నొనర్పఁ గంటిని మదీయపురాకృతపుణ్య మెట్టిదో. ౨౦

శా. శ్రీమద్యోగిమనఃప్రమోదకరమౌ శ్రీరాజయోగంబు శ్రీ
రామబ్రహ్మసమర్పితం బగుచు విభ్రాజిల్లు నెంతేనియున్
శ్రీ మించం దనరారు సన్మణికి భూరిప్రాప్తి వాటిల్లను
ద్దామస్ఫూర్తిని దేజరిల్లఁ గద తథ్యం బిట్టిదై యుండుటన్. ౨౧

క. దివ్యంబై నిఖిలజగద్భవ్యంబై పరమయోగిపారాయణమం
తవ్యంబై యలరెడు మత్కావ్యము దీనికిగురుండు కర్తయగుటచేన్

వ. అని విచారించుచు నానందకందళితహృదయారవిందుండనై

యే నఖండబ్రహ్మైక్యానుసంధానకారణంబులైన సదాచార్యపరంపరావ
తారంబు లభివర్ణించెద. ౨౩

సీ. మాయచేతను మాయ మాయించె నెవ్వాఁడు యుక్తిచే గాఢవిర
క్తిచేత, లసదసద్వివరంబు వెసఁ బాపె నెవ్వాఁడు జయముచే నా
త్మనిశ్చయముచేతఁ, బరిపూర్ణబోధరూపకుఁ డయ్యె నెవ్వాఁడు గతు
లచే బ్రహ్మైకపరతులచేత, సుమహితాత్మారాముసుఖ మొందె న
వ్వాఁడు ముద్రచే వరయోగనిద్రచేతఁ,
గీ. బరమతత్త్వశాస్త్ర పండితుం డెవ్వాఁడు, బుద్ధిచేఁ దపఃప్రసిద్ధిచేత
నతఁడు దాల్చి పరమహంసాశ్రమస్థుఁడై, పరమహంసగురుఁడు ధర
ణిఁ బరఁగె. ౨౪

గీ. అట్టిపరమహంసయతిశిఖామణిశిష్యుఁ, డై శుకుఁడు పరాశరాత్మజు
నకుఁ, బోలె నొప్పుమిగిలె భువి శంకరానందతీర్థగురునరుండు
ధీరు లెన్న. ౨౫

మ. నిగమాంతప్రతిపాదకుండు నిజనిష్ఠాద్రావితుం డద్వయుం
డగుణుం డన్వయుఁ డార్యుఁ డుత్తముఁడు శుద్ధాత్ముండు సిద్ధార్థుఁడై
తగి యొప్పారె జగత్ప్రపూజ్యుఁ డగుచుం దచ్ఛంకరానందతీ
ర్థగురుస్వామి ప్రసిద్ధి నొందిభువనాంతర్వ్యాప్తభావంబునన్. ౨౬

క. ఆశంకరతీర్థాఖ్యయతీశునిప్రియశిష్యుఁడై యహీనతరకృపా
వేశుఁడు రామానందయతీశుఁ డఖండప్రసిద్ధి నిలపై నిలిపెన్.

శా. సామర్థ్యంబు సుశీలముం స్వగురునిష్ఠం గాంచి యే తెంచి వా
గ్భామాపంకజమందిర ల్గడుఁ గృపాభావంబునం గొల్వఁ జి
ద్భూమానందుఁడు నిత్యతృప్తుఁడు జగత్పూజ్యుండు సర్వాత్ముఁడై
రామానందయతీశ్వరుం డలరె గోత్రామండలంబందునన్. ౨౭

క. ఆరామానందునకుఁ ద,పోరమణీయునకు శిష్యబుద్ధి నుపనిష
త్సారబ్రహ్మము ప్రియుఁడై, నారాయణునకునరుండనం దనరారెన్.

సీ. తనసర్వసమభావదార్ఢ్యంబు గని శ్రీశుకుండు నెల్లెడ నదృశ్యుండు
గాఁగఁ, దనభక్తినిశ్చలతత్త్వముగాంచి నారదుం డఖిలలోకైకపర్యటుఁ
డు గాఁగఁ, దనపరతత్త్వబోధము నాత్మఁదలపోసి కపిలుండు పాతా
ళగతుఁడు గాఁగఁ, దనవిరాగత్వంబు దలఁచి సనత్కుమారుండు
బ్రహ్మాంతికస్థుండు గాఁగఁ,

గీ. దనకు శిష్యులైన జనులందఱును ఘోర, భవమహీధ్రములకు దివి
జపతులు, గాఁగ నెగడె ముజ్జగంబులలోపల, నుపనిషత్సమాఖ్య
నొప్పు గురుఁడు. ౩౦

క. శ్రీమదుపనిషద్బ్రహ్మ, స్వామికిఁ బ్రియశిష్యుఁడై ప్రశస్తుం డయ్యెన్
రామబ్రహ్మగురుం డా,రామున కతిభక్తుఁడైన లక్ష్మణునివలెన్. ౩౧

శా. నానాశాస్త్రము లభ్యసించియు గుణాభ్యాసంబు గావించియున్
జ్ఞానస్ఫూర్తి సమస్తమొక్క తెఱఁగుంగాఁ జూచియున్నిత్యమున్
మానామానవిహీనశుద్ధగతి రామబ్రహ్మయోగీశ్వరుం
డానందాంబుధి నోలలాడుచుఁ ద్రిలోకాచార్యుఁ డయ్యెంగడున్.

సీ. అలరు ప్రస్థానత్రయార్థంబు శిష్యుల కింపుగా నెవఁడు బోధించుచుండు
సారతరాఖండవైరాగ్యబోధోపరతుల నెవ్వాఁ డజస్రముఁ దనర్చు
నేమహాత్ముం డభిరాముఁడై మోక్షంబు గరతలామలకంబు గాఁగ
నొప్పు, నేగురుపుంగవుం డాగామిసంచితప్రారబ్ధములు లేక పరిఢవిల్లు

గీ. హరిహరబ్రహ్మవిభుఁ డెవ్వఁ డట్టిరామ, నామకబ్రహ్మసద్గురుస్వామి
నెన్న, వేదవేదాంతములు నోపవే యటంచుఁ, బలుకుచో మము
బోంట్లకు నలవి యగునె. ౩౩

గీ. ఆగురుస్వామికరుణకు నర్హుఁడనయి, యాముజాలకులీనుండ నమల
కీర్తి, సురుచిరాకారవేంకటజోగిసుంగ, మాంబికాతనయుండ శేషా
హ్వయుండ. ౩౪

వ. అయిన నేను మహోత్సాహంబున. ౩౫

## షష్ఠ్యంతములు.

క. శ్రీధరునకు ధైర్యహిమ, క్ష్మాధరునకు నిజతనూలసద్రుచిజితధా
రాధరునకుఁ బ్రముదితగం,గాధరునకు దివ్యకార్ముకశరధరునకున్.

క. భానునకు శశివినిర్మల,హాసునకుం గలితచంద్రహాసునకు మహో
ల్లాసునకు సుజనహృదయా,వాసునకు న్బహుమనోభవవికాసునకున్.

క. బుద్ధ్యాదివ్యతిరిక్తున, కధ్యాత్మజ్ఞానదృక్సమాసక్తునకున్
మిథ్యాతథ్యార్థద్వయ,మధ్యనియుక్తునకుఁ బ్రణవమంత్రోక్తునకున్.

క. ఆద్యునకు నుపనిషత్ప్రతి,పాద్యునకు దురంతఘోరభవరోగమహా
వైద్యునకు నఖిలజగదభి,వాద్యునకు గురూపదిష్టవాగ్వేద్యునకున్.

క. రామబ్రహ్మగురుప్రభు,నామునకు న్ననిశకృతప్రణామునకుఁ బరం
ధామున కభిరామున కురు,ధామున కరిభీమునకు బుధక్షేమునకున్.

వ. సమర్పణంబుగా నాయొనర్పం బూనిన శ్రీమద్వసిష్ఠజనక సం
వాదంబను వేదాంత ప్రబంధంబునకుఁ గథాప్రారంభం బెట్టిదనిన. ౪౧

క. శ్రీరాజితగోత్రము పా,పారణ్యకవీతిహోత్ర మాత్మీయమహా
త్మ్యాగ్రహీసంప్రహృష్టస,రోరుహనేత్ర మగు నక్కురుక్షేత్రమునన్.

సీ. భీష్ము దుర్భరభవజలగ్రీష్ము నడిగి, సకల మగు మోక్షధర్మసంచయ
ము వినుచు, వినయ మొప్పార ధర్మనందనుఁడు గీర్తి, విజితచంద
నుఁ డిట్టు లవ్విభున కనియె. ౪౩

గీ అనఘ దుస్తరసంసారవనధిమగ్న, మగు జనంబు తరింప నెయ్యది
యుపాయ, మెవ్విధంబున మోక్షంబు నివ్వటిల్లు, నవ్విధం బానతి
మ్ము మహానుభావ. ౪౪

సీ. అనవుడు భీష్ముఁ డిట్లను మహాభాగ దుస్తరభవసాగరోత్తారకంబు
సదమలతారకసాంఖ్యామనస్క సంఘటితమా రాజయోగంబునందుఁ
దనరు తురాక్షరతత్త్వంబు మఱియు రహస్యము గ్రన్నియు నవియె
యుంగ, సకలసంశయములు వికలంబులై చనుఁ బరమసచ్చిత్సుఖోప
రతి గల్గు,

గీ. నది వినినవాఁడు ధన్యుఁడై యతిశయిల్లు, జననమరణాదిదుఃఖంబు
జూడఁబోక, వెలుఁగునని చెప్పుటయు భక్తివినతుఁడగుచుఁ, దాత ని
ట్లని ప్రణుతించె ధర్మసుతుఁడు. ౪౫

ఉ. నీవు సమస్తయోగపరినిష్ఠఁ జెలంగినవాఁడవుగా జగ
ద్భావితసచ్చరిత్రుఁడవు పావనమూర్తి వఖండతత్త్వవి
ద్యావిభవప్రసిద్ధుఁడవు తథ్యము నిన్ను గణింప శక్యమే
కేవలభావసంపదలు గేవలము న్స్వవశాధీనము ల్గదా. ౪౬

సీ. మునివరు ల్నిన్ను సన్మునిపుంగవుం డని యోగులెల్లను మహాయోగి
యనియుఁ,దత్త్వవేత్తలు పరతత్త్వవిదుండని వర్ణించుచుండఁ దద్వా
క్యములను, విని భవన్మాహాత్మ్యమునకు నచ్చెరుపాటు నానంద మొం
దుదు ననిశ మేను, చనె నెల్ల దక్షిణాయనదివసంబులు నిసర్గజా
లంబు హెచ్చె జగతి,

గీ. నమరలోకంబుఁ జేరంగ నరుగుదింకఁ, గావుననుమాకుఁ బరతత్త్వ

భావ మెవరు, పలుకువారలు మీకంటె నలఘుతత్త్వపండితుఁ డొ
కండు గలఁడె భూమండలమున. ౪౭

గీ. అనఘ కురువంశమునకుఁ బ్రజ్ఞామృతప్ర, దీపితంబై వెలింగెడిదీప
మీవ, కావె భవదీయ తేజంబుఁ గేవలముగ, నాశ్రయించెద మని
పల్కె యంత మఱియు ౪౮

క. తనవారిఁ గలిపికొని స, ద్వినయంబున నీవు తత్త్వవిధి నాజ్ఞాపిం
చినయక్షరమెట్టిదిక్షర,మున నెయ్యది తెలియఁజెప్పు మయ్య మహాత్మా.

వ. అని విన్నవించిన నన్నదీసూనుం డొక్కింత చింతించి సంతు
ష్టాంతరంగుం డగుచు శిష్టజనానుమోదం బగు వసిష్ఠజనక సంవాదం
బను నొక్క పరమేతిహాసంబు చిద్విలాసంబయి భాసమానం బగు నం
దు నీచేయు ప్రశ్నంబునకు నుత్తరంబు లోకోత్తరంబుగా విలసిల్లు నది
సెప్పెద నాకర్ణింపుము. ౫౦

సీ. గురువసురాజభాసుర మగుచు నమరావతీపట్టణంబుతో దీటు వచ్చి
యోలి శతానందలీలాభిరామమై సత్యలోకంబుతో సాటి వచ్చి
ద్విజరాజనాగేంద్రవిలసితంబై ముకుందునినగరంబుతోఁ దులకువచ్చి
రాజకుమారవిభ్రాజితం బగుచు నీశ్వరునున్కిపట్టుతో సరికి వచ్చి

గీ. యనుపమానంబు శివమునై యతిశయిల్లు, మోక్షలక్ష్మీపురం బన
ముజ్జగంబు, లం బ్రసిద్ధిని గనె మిథిలాపురంబు, భూరివిభవజితాఖిల
భూపురంబు. ౫౧

వ. అది మఱియు సకమలమణిగణాలంకరణ దేదీప్యమానభ
ర్మహర్మ్యాగ్రసంగత వజ్రవైడూర్యపద్మరాగాద్యనర్ఘరత్నఖచిత శా
తకుంభకుంభసమూహబహుసహస్రకిరణబింబవిభ్రమకరంబును పారా
వార గంభీరపరిఖాంతర్జల క్రీడద్రసాతలలోకాగత కాకోదరలోకఫణా
మండల మండితమాణిక్యరుచిప్రచయ విభ్రాజమాననిఖిలదిశా నివ
హంబును, శారదనీరదసముంచిత చిరచంచలాభ్రాంతి కృదుత్తుంగసౌధ
ఖేలన పరాయణరమణీయ రమణీకదంబంబును, నితాంతవసంతవైభవ
కమలమందిరామందిరాయమానశుకపికనికర మృదుమధురస్వన మనో
హరారామస్తోమంబును, చంద్రకాంతశిలానిర్మిత విశాలచంద్ర శా
లాయథోచిత సుఖవిహారవిలసన్మానవతీపురుషదృష్టిసందృష్టసర్వసుపర్వ
గృహంబును సమున్నతప్రాసాదాగ్రఘటితగారుత్మతభాస్వత్తృణాపేక్షావతర

దంక మృగసమాకర్షణప్రసారితసాంద్రచంద్రకరబృందానందిత శిరో
మందిరకందర్పసుఖపరిశ్రాంత కాంతాజనకుంభి కుంభోపమానకుచయుం
ఘాసంభూతఘర్మజలనివారణపారీణగీర్వాణధునీమతల్లికా కల్లోలశీకర
పరంపరాభ్యాగతసదాగతికిశోరవారంబును, బురసరోరుహవాసినీభాసు
రకాంచిమాత్రోజ్వలవిపులపీతఘృణాభీల జాంబూనదప్రాకారోపరిస్థలావ
తారిత నీలాలంబతారకానీక నిరంతరభక్తియుక్తవైమానిక విమాన వి
తానంబునై, వెండియు సత్యంబైన తత్త్వజ్ఞాననిరతులైన యతులును, యమ
నియమాసనప్రాణాయామప్రత్యాహార ధ్యాన ధారణ సమాధ్యష్టాంగ
యోగసంపత్సంపాదిత సదానందభోగులైన యోగులును, ధర్మార్థకా
మమోక్ష చతుర్విధపురుషార్థప్రవీణులైన బ్రాహ్మణులును, కామక్రోధ
మదమాత్సర్యప్రముఖక్రూరశత్రుషట్కసాధకమహేంద్రులైన రాజేంద్రు
లును, సుగుణరత్నాకరులును, సద్బోధయుక్తులైన వణిగ్జనులును, దనుజ
భంజనభజనవ్యసనయమరమణీయులయిన తురీయులును, పరమేశ్వరు
నాశ్రయించు మాయామయంబు బోలె నాత్మేశ్వర సేవాతాత్పర్యఘనం
బైన సతీజనంబులును, ఓంకారాంకురాగంబులు సేయు నమజంబులును,
బ్రహ్మ సత్యంబని చికిలించు వారణంబులును, మహానుభావుల మనో
రథంబులవిధంబున నవితథంబులైన రథంబులును, మూలాధారాది
చక్రంబులను దుర్గంబుల సాధించు నేర్పున నశ్వంబులగు భటులును, రఘు
నందన, ముకుంద, సంకర్షణ, గోవిందేతి శబ్దంబుల నుచ్చరించు పశు
పక్షిమృగజంతుసంతానంబులును గలిగి మిత్రగాంగయంగంబు తెలం
గున ననవరతశివానందతంబై యొప్పు నప్పురంబున ద్వ్యక్షరీమంత్రం
బు రత్నతోరణంబులు, గురుభక్తినుతమాదులు మెట్లును, వైరాగ్యం
బు రంగవల్లియు, మనోదార్ఢ్యంబు మూల స్తంభంబును, ప్రణవనాదంబు
భేరీప్రముఖవాద్యఘోషంబును, నిష్కామకర్మానుష్ఠానంబు బహు
విధాలంకారంబుగా బరమానందంబునగిది నలరారు కొలువుకూటంబున
విజ్ఞానమయసింహాసనాసీనుండై శాస్త్రజ్ఞశరాసనమహాశ్రీ. నశేషవిబుధజ
నకుండగు జనకుండొక్కనాఁడు. ౫౨

సీ. గాఢవైరాగ్యవిజ్ఞానబృంహితమును నఖిలైకభవ్యంబునతిరహస్య
మవిరళతాపత్రయాభీలదహన శమంబుదివ్యంబుసత్యంబునైన

గాక్షరోపాసనాద్యములైనతత్త్వార్థమునఁ గొన్నియగు ప్రశ్నములు
నొనర్చి, కరతలామలకంబుగాఁ దత్ప్రకారంబు దెలియువాఁడై
దీనిఁ దెలియునట్లు,

గీ. చెప్పఁగాలు నవ్వసిష్ఠుండె గాక నొం, డొకఁడు వక్త గలఁడె యు
ర్వి ననుచుఁ, దలఁచి జనకుఁ డేగెఁ దాఁ నపూజ్యమై, వెలయు నస్మ
హాత్ము వేశ్మమునకు. ౫౩

వ. ఇవ్విధంబున నవ్విదేహప్రభుండు మనోరథంబు రథంబును,
వివేకంబు శ్వేతచ్ఛత్రంబును, మనస్థైర్యంబు ధ్వజంబును, బుద్ధిసఖుం
డును, వైరాగ్యంబు నేత్రహస్తుండును, సత్యధర్మదయాశౌచంబులు చ
తురంగబలంబులును, గురుచరణస్మరణంబు తూర్యనినదంబునుగా సముం
దానందంబునం జని బ్రహ్మర్షిసేవ్యమానంబును, సర్వర్తుఫలపుష్పపల్లవ
సల్లలిత పాదపకదంబంబునునై, కవిరాజహంసభాసురం బగుచు గగన
మండలంబునుంబోలెఁ బొలుపారు నవ్వసిష్ఠాశ్రమంబుఁ జొచ్చి ముందట.

సీ. వేదవేదాంగాదివివిధశాస్త్రముల క్రమం బెల్లను దెలియువారు
పరిపూర్ణనిర్గుణబ్రహ్మలక్ష్యసమాధి విశ్రాంతిసంపద వెలయువారు
భక్త్యాకారాక్షరోపాసనాదివశవిధోపాసనస్థితి నొప్పువారు
సకలోపనిషదర్థసారానుభవమునఁ బరవశచిత్తులై పరగువారు

గీ. గలిగి తన్మధ్యమునఁ దారకాసమూహ, మధ్యమునఁ బొల్చు నల
చంద్రసూర్యుఁ బోలెఁ, దనరువానిఁ బ్రశాంతతనయుఁడైన, వానిఁ
గనియె నరుంధతీజాని నచ్చటం. ౫౫

గీ. విపులభక్తిఁ దదంఘ్రిపద్మముల కెరఁగి, వినయ మొప్పఁగ జనకభూ
విభుఁడు ప్రీతి, ననియె నిట్టంగి మునివరయుతంబ, నాదిశివమన్వ
యం బన్వయంబు నగుచు. ౫౬

క. అగణితపునరావృత్తిర, హితసౌఖ్యదమైన తత్త్వ మెయ్యది యది సు
స్థితిఁ జెప్పుమనినఁ గృపనా, శ్రితవత్సలుఁడైన యవ్వసిష్ఠుం డనియెన్.

మత్తకోకిల.

రాజశేఖర నీవు సేయు తలంపు పెద్దయు లెస్సయై
పూజితంబగు లోకమందుఁ బ్రభూతముక్తికరత్వవి

భ్రాజమానము నవ్యయంబును ఖండితప్రియమక్షరం
బై జగన్నుతమైనతత్త్వము నాలకింపుము చెప్పెదన్. ౫౮

క. పరమపరాప్రకృతి యనం,బరుమక్షేత్రజ్ఞు లనగ బొదలియెపుడునా,
నరహిత నగు తత్త్వం బక్షర మనిచెప్పుదురు సూరిజనము లధీశా.

గీ. దానివలనను క్షరియించుతత్త్వ మెల్ల, క్షర మనుచుఁ బల్కుచుం
దురు చతురమతులు, తనకునిరువదినాల్గుతత్త్వములు పంచి, భాగ
మొనరించి చెప్పెదఁ బ్రస్ఫుటముగ. ౬౦

వ. పరాప్రకృతి యనం బరఁగునక్షరంబు శబలాత్మకం బగుటయు, దానివలనఁ బ్రకృతియుఁ బ్రధానం బన నెలయు నవ్యక్తం బుద్భవం బయ్యె, నందువలన మహత్తత్త్వంబు, మహత్తత్త్వంబువలన నహంకారంబు పుట్టె, నయ్యహంకారంబువలన భూతపంచకంబును, దద్విషయంబులైన శబ్దాదులు నింద్రియదశకంబు నంతఃకరణచతుష్టయంబును గలిగె, నియ్యిరువదినాల్గు తత్త్వంబులు క్షరంబు లనం బరగు, నక్షరంబునకు సర్వకాలంబులందు క్షరభావం బించుకంతయు లేదు క్షరం బక్షరవిలాసంబ యనిచెప్పి మఱియు నిట్లనియె ౬౧

సీ. వీక్షింప నీచతుర్వింశతితత్త్వము లురుతరజడభావగుణయుతములు
క్షితినాథ పంచవింశతితమంబగుచు నక్షరమునఁ బరఁగునప్పరమతత్త్వ
విధ మాలకింపు మవిజ్ఞేయ మకలంక మవ్యయం బమలంబు నమృత
మనఁగ, నక్షరం బెం దవశ్యము దీపితం బగు విపులగుణత్రితయపర
మగుచుఁ,

గీ. దనకు బోధము లేకున్నఁ దా నసుప్త, యోనిగతవృత్తి నొందుచు
నొగి గుణత్ర, యానుచరభావముల నంటి యనవరతము, నుదయ
మందుచుఁ జచ్చుచుఁ బొదలు నధిప. ౬౩

క. వినుమాత త్త్వప్రచయము, తను నెంతయుఁగప్పుటయునుదత్త్ర రభావం
బున వెలయువానినన్నియుఁ,గనుఁగొనితాననుచుభ్రమసి కానదుపరమున్.

వ. అని పలికి వెండియు గుణత్రితయనక్షస్థితి నక్షరం బ్రహ్మధర్మ సంగిత్వంబునఁ గల్మషకృత్యంబు గలిగి సురనరపశుమృగఖగతిర్యగాది నానావిధశుక్లలోహిత కృష్ణవర్ణత్వంబున సుఖదుఃఖనరకానుభవంబులం గాంచు వాస్తవంబున విచారించిన నది యవర్ణంబు, నవికృతంబు, నగుణంబు నగుచు నొప్పు ననుచు, నిప్పగిది క్షరాక్షరరూపంబు నంతే

పంబుగాఁ జెప్పిన నప్పార్థివోత్తముండు తదభిజ్ఞుండై మఱియు రాజ
యోగతత్త్వశ్రవణోత్సాహలంపటుం డగుచు నజ్జటిశిఖామణితో ని
ట్లనియె. ౬౫

చ. అనఘ సమస్తయోగతతియందుఁ జతుర్విధయోగములు మహో
ఘనములటందు రందుల నఖండితరాద్భుతరాజయోగమా
ర్గనిరతుఁ డౌట ముఖ్యమని ప్రాజ్ఞులు నెల్లఁగ నెంటి దాని సా
ధనములుఁ దత్సమాధియు యథావిధిఁ జెప్పుము యోగిపుంగవా.

సీ. అనుచు దేహదేశాధీశ్వరుండు హర్షపులకితగాత్రుఁడై పొలుపుమిగుల
సకలవేదపురాణసారతరబ్రహ్మవిద్యారహస్యార్థవిధము నడుగ
సమ్మతంబుగ వసిష్ఠమహామునీంద్రుఁ డానందసంభరితమనస్కుఁ డగుచు
నధిపనీవిపుడు నన్నడిగినప్రశ్న మత్యంతదుర్లభము రహస్య మరయ

గీ. మున్ను గొందఱు పురుషార్థముఖ్యమార్గ, ఘనతరశ్రవణాసక్తి గలిగి
తెలియ, నడుగుదురు గాని యపవర్గమై నెలుంగు, పరమపురుషార్థ
మడుగరు ధన్యచరిత ౬౬

వ. అది గావున. ౬౭

క. పరమాదరమున నీది,వ్యరహస్యశ్రవణ మొందువారలు భూమీ
శ్వరనిక్కము పునరావృ,త్తిరహితులై వెలయుచుందు దివ్యపదమునన్.

పంచచామరము

మహానుభావులెన్నిరంతరంబు మానసప్రవృత్తిని
ర్వహంబున న్సమాధిసౌఖ్యరాజయోగులై ధర
న్మహత్తరప్రభావదీప్యమాను లౌచు నుండు రా
రహస్య మాలకింపవయ్య రాజచంద్ర చెప్పెదన్. ౬౯

చ. అవికృతి బైలులోనిబయ లారయఁ జూచుచుఁ జూపులోనిచూ
పు విమలభావముం గనుచు భూరితరం బగునిద్రలోనిని
ద్ర విగతనిద్ర నొందుచు ముదంబునఁ బూర్ణసమాధి నుండుచి
ద్విశుఁడు రాజయోగి సువివేకి మహాత్ముఁ డతండు భూవరా. ౭౦

క. అనవుడు జనకజనేశ్వరుఁ, డనుభవమార్గంబు పంకజాసనుప్రియనం
దనుని ననేకవిధంబుల, వినుతించుచు నడిగె దాని వినుము వలికెదన్.

క. మునివరబయలనలోబయు, లనఁ జూపనలోనిచూడ్కి యన వెండియు ని
ద్రన లోనినిద్ర నిర్నిద్రన నెవ్వియొ వాని నెఱుఁగనయ్య మహాత్మా.

వ. పరమకృపాకటాక్షవీక్షణంబున నీయనుభవంబు కరతలామలకంబుగా నుపదేశింపుమని విన్నవించుటయు నతనితో వసిష్ఠుం డిట్లనియె.

క. జనకజనాధిప నీవడిగిన యది మదిచేతఁ దలఁపఁ గేవలముగ వా
క్కునఁ బల్కఁ శక్యమగునే, పనివడి సద్గురుకటాక్షపాత్రుఁడు గాకన్.

క. గురునిష్ఠ నెఱయుశిష్యున, కరయఁ బరబ్రహ్మలక్ష్య మతిశీఘ్రముగా
గుఱిగాఁగఁ దోఁపదేనియుఁ, బరిపూర్ణశ్రవణ మేయుపాయం బధిపా.

క. నరవర నన్నడిగినయ, ప్పరమప్రశ్నార్థ మెల్లఁ బల్కెదు వినుము
స్థిరముగు ధనాగరముం, దరియించెద వశ్రమమున దార్ఢ్యము కలిమిన్.

సీ. అనఘ బైలనఁ బరమాకాశమూర్ధంబు సర్వాధారము మహాశాశ్వతంబు
నిర్వికారంబును నిర్వికల్పంబును నిరుపాధికం బతినిర్మలంబు
సర్వగతంబు నిశ్శబ్దంబుఁ బూర్ణచైతన్య సుఖంబు నంబుఁ దన్మయంబు
సత్యంబు నిత్యంబు సన్మయచిన్మయానందమయంబు ననంత మేక

గీ. మనుల మవిశేష మన్వయ మప్రమేయ, మద్వితీయ మవిజ్ఞేయ మజర
మజము, నసగుణ మనిర్గుణంబు స్వయంప్రకాశ, మానమై యొప్పు
జగదధిష్ఠాన మగుచు. ౪౭

వ. మఱియు శుద్ధంబును బుద్ధంబును బూర్ణంబును నిరంజనంబును నిర్విశేషంబును నిరవయవంబును సకలచరాచరాంతర్బాహ్యవృతపూర్ణచైతన్యంబును వసివదాతీతంబును నై యొప్పుచుండు ౪౮

గీ. అట్టిబయలులోన నశ్రాంత మీక్షించి, చూచుచూపు గాన సురుచిర
ముగ, నదియె లోనిచూడ్కి యనఁ దగుచుండు నా,విధము వినుము
భక్తివిమలహృదయ. ౪౯

వ. అది యెట్లనిన. ౫౦

క. నెఱిప్రత్యగాత్మనామము, పరమాత్మాహ్వయము రెండుఁ బరికించియుఁ ద
న్నిరసనముకొఱకు బయలున, వరుసన్లోఁ బయలుఁ జూడవలయు మహాత్మా.

క. నృపయది లోఁబయ లనఁదగు, విపులంబగు లక్ష్యము లయవిక్షేపకషా
యపరిత్యాగముచూ ది, నిపుణాత్మ నిర్లక్ష్య మండ్రు నేర్పరు లుర్విన్.

క. ఆనిర్లక్ష్యమున న్గుఱి, గా నిరతము లక్షితంబుగాఁ జూడఁబడు
న్గాననది లక్ష్య మనఁ దగు, మానితతత్త్వార్థ మిదియె మానవనాథా.

క. అనుచు వసిష్ఠమహాముని, జనచంద్రుం డవ్విదేహజనపతితోఁ బ్రీ
తిని జెప్పినవిని యాతఁడు, మనమునఁ గడుసంతసించి మఱియిట్లనియెన్.

చ. అరయఁగఁ బ్రత్యగాత్మ పరమాత్మ యనంబడు హేతు వెద్ది త
న్నరసన మూని చేయనల నే యని సంతతమానసిష్ఠచేఁ
బరమనభంబనే బయలుఁ బట్టుగఁ జూచిన నేమి గల్గు నా
యిర వెచట న్మెలంగు నది యంతయు నానతియిమ్ము సువ్రతా. ౮౫

గీ. అనినమునినాథుఁ డత్యంతహర్షనిర్భ, రాత్ముఁడై పల్కె నిట్లని యవనినాథ
నీవుచేసిన ప్రశ్నంబు నిరుపమంబు, వినుము సెప్పెదనదియెల్ల విస్తరించి.

క. భూవర న న్నడిగినయా, కేవలతత్త్వంబు శ్రుతి యొకింతయుఁ
బలుకం, గా వెఱచుచుండు వినవె "యతో వాచో" యనఁగనందుఁ
దోఁచుపదంబున్. ౮౭

వ. నరవరా! పరమరహస్యం బగు నీబ్రహ్మానుభవంబు వాక్కుచే వచియింపను మనంబునఁ దలంపను దరంబుగాదు, పూర్ణశ్రవణాంబునం దాసక్తులై సదాచార్యానుగ్రహపాత్రులై గురుకీలకం బెఱుంగనివారల కించుకైన గోచరింపదు, సకలనిగమాగమంబు లభ్యసించి యనేక గ్రంథంబు లవలోకనంబు సేయుచు మహాపురుషానుభవం బంతయు శ్రవణమాత్రంబుగా వచియించుచు నాత్మానాత్మవిచారం బెఱింగిన యనుభవజ్ఞులపోలికం బఱియించుచు నాత్మవేత్తల మని నామప్రకటనంబు గావించుకొను పండితమానులైన మానవుల కీరాజయోగప్రకారం బింతయుఁ దెలియనేరదు, దీని కర్హుం డైన పురుషుండు బహుజనంబులలో నొకానొకండు గలండు గాని తఱచు లే రది గావున. ౮౮

గీ. అనఘ యిది వేదచోదితం బబ్జభవుఁడు, కరుణ మును నాకుఁ జెప్పె
నిక్కము పురాణ, వితతియందున నీయర్థ మతిశయిల్లు, నీకుఁ జెప్పెద
నది యెల్ల నిర్మలాత్మ. ౮౯

క. విను ప్రత్యక్చైతన్యం, బనఁగాబడు "త్వం"బ నాఁగ నలరుపదం బా
ర్యనుత యవిద్యోపాధికుఁ, డనఁదగుజీవుండు దానియర్థము సుమ్మీ.

గీ. పరమచైతన్యమనఁగఁ "తత్"పదమటంచు, నార్యు లనిశంబు గాంచె
ద రమలగతులఁ, గారణోపాధికుండు నిక్కంబు దలఁప, నీశ్వరుండు
తదర్థ మహీనతేజ. ౯౧

క. ప్రత్యక్పరమాత్మైక్యం, బత్యద్భుతతత్త్వమసిమహావాక్యార్థా
న్నత్యముగానఁ దదర్థము, ప్రత్యక్షముగాఁగనింకఁ బలుకుదుననఘా.
క. మాయావిద్యోపాధులు, పాయక నిరసించుకొ నవుఁ బరమాకాశ
స్థేయం బనుబయలున ని, ష్ఠాయుత నిర్లక్ష్య మమరు జనకమహీశా.
క. ప్రవిమలనిర్లక్ష్యం బన, నవిషయ సువిషయ మసంగ నశ్రాంతము స
ర్వవిషయశూన్యత్వము, సర్వవిషయములనంగఁ బడునవస్థలుమూఁడున్.
క. జననాథ యవస్థాత్రయ, మనలయవిక్షేపమందు రాలయవిక్షే
పనియతికారోపాధిక, మనుఘటము ఘటంబె దేహ మనఁబడుచుండున్.

వ. మహాత్మా! దేహం బను ఘటంబున బాహ్యాభ్యంతరావృతం బై నిండి యుండునదియె పరమాకాశం బనంబడు, ఘటాభావదృష్టియె నిర్లక్ష్యం బన నొప్పు, ఘటసంజ్ఞయే లయవిక్షేపం బనం దనరు,నీఘటవ్యాప్తం బయినయాకాశంబునకు ఘటాకాశ దహరాకాశ హృదయాకాశంబు లనునామత్రయంబు సెప్పంబడు,ఘటసంజ్ఞ నెనసినలయవిక్షేపంబుల నంటనినిరాతస్థానంబు నిరాలంబం బని పలుకుదు, రానిరాలంబంబు బయ లనంబడుచుండు, నాబయలందున లక్ష్యంబు నిలుచుటయె హృదయాకాశాంతరంబుం గలిమూపనం బరఁగు, నదియె లోనిబయలనఁ జెలువగు,నిట్టిబ్రహ్మానుభవంబు గలుగుమహాత్ముండు నిర్వికల్పసమాధిపురుషుండు సులీనదశావాప్తియె నిర్వికల్పసమాధియం దాచార్యు లుగ్గడింతు రీసచ్ఛ్రవణంబునఁ బరమంబైన సులీనదశ నీకు లభ్యంబగు నాసులీనదశ తెఱం గెఱింగించెద నాకర్ణింపుము. ౯౭

క. సతతంబును దేహాది, వ్యతిరేకస్ఫురణయందు నతినిర్లక్ష్యం
చిత మగులక్ష్యంబు విరా, గత గలప్రజ్ఞాన మంత్రము ననునయశీలా.
వ. అట్టిప్రజ్ఞానంబు. ౯౮
సీ. నెఱి లయవిక్షేపనిరసనంబై గతాయాతవిరహితభావాఢ్య మగుచు
సంశిష్టభూమికాజనితసత్యానంద రససుఖప్రాప్తిచే ససము మగుచుఁ
జారువిశ్రాంతిదశాస్వానుభూతరసావేశితం బౌచుఁ గేవలముగ
వితతసద్రూపమై వెలయుచిత్ప్రకృతి విద్యావిద్యలకు నాశ్రయాభిభూత
గీ. మగుచుఁ దా నైనప్రజ్ఞానమందుఁ గలుగు, ప్రస్ఫురణకన్న నన్యథా
భావనములు, తాఱ్కొనక సచ్చిదానందతత్త్వమరస, మై సులీనదశకు
హేతువై చెలంగు. ౯౯

గీ. అట్టిసంశిష్టభూమికయందు సర్వ,దాగతా యూతరహితమైతగిసకలము
తివిరితానైనప్రజ్ఞానదృష్టియందు, బరఁగిప్రజ్ఞానయుక్తసంస్ఫురణఁ దనరి.

క. భావాభావములకుఁ దా, నావిధి నాశ్రయమయి కడు నలరారెడుత
ద్భావాభావవినిర్ము,క్తావృతమై యుభయమునకు నంటకయధిపా.

వ. అది యెట్లనినఁ దానైన ప్రజ్ఞానదృష్టి స్వజాతీయ విజాతీయ స్వగత
భేదత్రయవిరహితంబై. ౧౦౨

క. తానన్య దింత లేదం, దానే తానైనదృష్టిఁ దప్పక గుటిగా
జ్ఞానజ్ఞేయజ్ఞాతృ వి,హీనంబై వెలయుచుండు నెపుడు మహాత్మా. ౧౦౩

వ. ఇట్లు నిజానందామృతార్ణవసమగ్నాఖిలోపాధిబహిరంతరనిరం
తరావృతసమరసావిర్భావం బయిన విశ్రాంతి నొప్పుచుఁ దన్మయం
బయినపరమనిష్ఠయే సులీనదశ గావున నీదశాప్రాప్తివిధం బాదిత్యుం
డుదయాస్తమయంబులు తనకు లేక యెవ్విధంబున నఖండప్రకాశకుం
డై తేజరిల్లు నట్లయంగున నెఱుకమఱుపులకుఁ దానైన సర్వాధిష్ఠాన
స్ఫురణ యెఱుకయందు మృగజలాభాసోద్యుక్తభావాభావంబుల స్పృ
శింపక యుభయంబునకు దా ననకాశం బగు, నరుణకిరణకిరణంబుకర
ణిఁ బరఁగు సర్వంబును సర్వాకారంబును నిరాకారంబును నిర్గుణంబును
బూర్ణంబును స్వగతంబును స్వప్రకాశమానంబై యాత్మారామత్వం
బున ననన్యప్రేమరసత్వంబున సహజానందైకరసత్వంబున నెద్ది ప్రాప్తం
బగునది సులీనదశ యగు,నదియె నిర్వికల్పసమాధిదశయై యొప్పుచుండు.

క. పరమపరబ్రహ్మంబను, పరమాకాశంబె బట్టబయలా బయలే
వరుసఁ జిదాకాశోద్య, న్నిరతిశయానందనిత్యనిర్మల మగుచున్.

వ. మఱియు నిర్వికల్పంబును నిరాకారంబును నిర్గుణంబును నిరు
పమానంబును నిరుపద్రవంబును నిరంధ్రంబును నిరవయవంబును నిర్వి
కారంబును నిస్సంగంబును నిష్కర్మంబును నిశ్శేషంబునునై వెలిం
గెడుబట్టబయలు పరమాకాశం బనం బరఁగు. ౧౦౬

సీ. ఇట్టిమహాకాశమే తలఁపుమఱపులందునఁ దా లేక యత్తలంపు
మొదలైనరెంటికి మూలమైమఱపును దలఁపుదనలోన నలక్షులీన
తంబొందనీనను తానను భేదంబు తనకులేకయుఁ దనుఁ దానెయగుచుఁ
దానన్య దింతయుఁ దలపోయఁగా లేక సౌఖ్యచుఁ దనలోనఁ జోద్య
ముగను,

గీ. మఱచి సర్వంబు మఱవని యెఱుక యెల్ల, మర్త్యమెఱిఁగియుఁ దాన
సమస్త మగుచు, నెల్లయును దాను గాక యుం పెనఁగుచుండు, నది
యధిష్ఠాన మరయ రాజాగ్రగణ్య. ౧౦౭

గీ. ఎఱుకమఱపులు రెంటికి నెఱుక గల్గి, యెఱుకతో లీనముగఁ జేసి తె
ఱపి లేక, యెఱుకలో నెఱుక యెఱుంగు నెఱుకమఱపులకు విలక్ష
ణుఁడగువాఁడె రాజయోగి. ౧౦౮

గీ అతఁడె సంగఫలత్యాగి యతఁడె సర్వ, సముఁ డతఁడె బ్రహ్మవిదుఁ
డు నిస్సంశయుండు, ననుభవజ్ఞుఁ డతండె మహానుభావుఁ, డతఁడె
సచ్ఛ్రేష్ఠుఁ డతినిష్ఠుఁ డద్వయుండు. ౧౦౯

వ. రాజేంద్రా యట్టిమహాత్ముండు రాజయోగి యనంబరఁగు నీ వత్యంతపుణ్యాధికారివి గావున నతిరహస్యంబగు నీబ్రహ్మానుభవంబు శ్రవణరూపంబుగాఁ బలుకంబడియె సదాచార్యానుగ్రహపాత్రులు గానియపవిత్రుల కీపూర్ణశ్రవణం బిచ్చుట యర్హంబుగా దది యెట్లనిన.

క. ధృతియును సాహసమును నుపరతి వైరాగ్యంబుబోధ రమ్యంబుగను,
స్థితి గలమహనీయున కీ, గతి యనుభావంబు సెప్పఁగావలయు నృపా.

క. అనవుడు విదేహనాథుం, డనుపమమతి సంతసించి యమ్మునివర్యు
న్గొనియాడి పాదపద్మార్చనరతుఁడై యిట్లుపలికె సవినయుఁ డగుచున్.

సీ. సంయమినాథ యీశ్రవణానుభవమున సకలతాపంబులు వికలము
లయ్యె, నతియుక్తిచే ననాయాసంబుగా ఘోరభవవార్ధి దాఁటి నిర్భ
వుఁడ నైతిఁ, గరుణాకటాక్షవీక్షణముచే నన్నుఁ బ్రోచితిరి యవి
ద్యార్తిఁ జెందనీక, ప్రాకటభంగపూర్ణ శ్రవణశ్రోత లేఫలం బొందు
దు రాఫలంబు, •

గీ. కరుణతోడఁ దెల్పఁగావలె ననుటయు, జలజగర్భసుతుఁడు పలికె ని
ట్లు, తనకు వశముగాఁగ మనసు నిల్పుటె ఫలం, బండ్రు దీని వినుట
కార్యజనులు. ౧౧౨

క. అనఘా స్వవశ మనఁగ నే, మని యడిగెదవేని నదియు నాకర్ణింపం,
జనుఁ దానయైనపరమే, శునికభిముఖ మగుటె దానిసొబగు నృపాలా.

గీ. గురుకటాక్షంబు లేనట్టిపురుషులకు మ, నంబు స్వవశంబు గానేర్చు

నా యటంచు, యోగి పల్కిన విని రాజయోగనిరతి, శయమహానం
దమున నిజాశయము మిగుల. ౧౧౩

క. మునివర చూపన నెట్టిది, సునిశితముగ దానిలోనిచూపనఁగానే, యు
నునది విస్పష్టముగాఁ, గను నాకుం జెప్పవయ్య కారుణ్యమునన్.

చ. అని వినుతించురాజవరు నమ్మునిచంద్రుఁడు గాంచి పల్కె నో, జన
వరనీవు నన్నడుగుచందము స్వానుభవంబునందుఁ బెక్కనుభవ మం
టి మానన మనయంబు వహించుట ముఖ్యమైనవా, క్కన శ్రవణం
బు సేయ మదిఁ గోరితి నట్లగుట న్ప్రియంబునన్. ౧౧౪

గీ. వినుము చూపన సకలంబు విశదముగను, దగ విలక్షణముగఁ జూడఁ
దనరు నట్టి, పరము నమృతంబునై తోఁచు ప్రత్యగాత్మ, చూపనఁగ
నొప్పుమిగులు వసుంధరేశ. ౧౧౫

వ. ఇంక సకలంబు తెలియం గలుగించెద వినుము. లయవిక్షేపం
బనఁ దనుత్రయంబన నస త్తన దృశ్యం బన శబలం బన సాకారం బనఁ
బ్రపంచం బనం గ్రియ యన వృత్తియన నక్షరం బన కర్మం బన నాత్మ
యన దేహం బన భేదం బన విజాతీయం బన ఘటం బన విషయం బనం
గార్యం బన నాభాసం బన క్షేత్రం బన వికారం బనం బలుకంబడునట్టి
సకలంబునకంటె విలక్షణం బయిన చూపెయ్యది యదియ ప్రత్యగాత్మ
యనం బరఁగుఁ బదియనామంబు లాకర్ణింపుము. ౧౧౬

సీ. జ్ఞానంబు స్ఫూర్తియుఁ బ్రకాశంబు పురుషుండు జ్ఞప్తియుఁ దెలివి
యు సర్వసాక్షి, శుద్ధజీవుండును సూత్రాత్మకుఁడును జ్ఞానచక్షుండు
ద్రష్టయును నిత్య, పయుఁడు క్షేత్రజ్ఞుండు సర్వకారణము ప్రత్యక్చే
తనంబు నాత్మయు శరీరి, యును నెఱుకయు వెలుంగును విలక్షణము
ను నిర్లక్ష్య మనఁగ నీనిఖిలనామ.

గీ. ములు సకలదృశ్య మెద్దానఁ బొసఁగనంగఁ, బనుఁ బదార్థ మైనయ
ప్పరమదృష్టి, కగును బేళ్ళు సదాచార్యు నాశ్రయించి, యతనికరుణ
కుఁ దగుపాత్ర మైనఁగాని. ౧౧౭

వ. సమస్తం బగులయవిక్షేపంబు వీక్షించునట్టి చూపులం బదా
వృతంబు గానీక యంతరంబునకు దృష్టి సేర్పు మెఱుమ నప్పరమాత్మను
నన్నుఁగా సందర్శించునదియె లోనిచూపనం బరఁగు మఱియును. ౧౧౮

లయవిభాతి. అలఘులయవిక్షేపములు సమసిపోవంగఁ దలఁకొని యుపాధి దగిలి కనెడుచూపు, జ్జ్వల మైనసామర్థ్య మలవడఁగ సాధించి మలిసి పరమాకాశలలిత మగుబ్బలం, దుల నిలిచి వీక్షింపఁగల యదియె లోచూపు వెలయు నిరుపాధికత్వకలిత మయి యింక, న్నల రెడునిరాలంబవిలసితమహాదృష్టిఁ బలుకుదు మిదంబు చేఁ జెలఁగి వినవయ్యా. ౧౨౦

క. ఆదట దేహేంద్రియములు, ధ్యాదిస్మృతి రేకదృష్టి యదియు యసంగో, త్పాదిత మగుచూ పనఁ బడు, భూదయితత గతాగతత్వములు లేమితగన్.

వ. ప్రజ్ఞానంద సుఖరసనిమగ్నం బగుసదృష్టి సంశ్లిష్టభూమిక యగు నదియె తన్మయత్వసిద్ధియు, సమనస్కప్రాప్తియు, సున్మనియు, సవికల్పసమాధియు, ననంబరఁగు, నిట్టిసంశ్లిష్టభూమికం బొందినమహానుభావునకు నాత్మ నాత్మచే నెఱుంగవలయు ననుట నివర్తించుచున్న యది, యిది త్రిపుటిరహితంబు, హృదయగ్రంథివిచ్ఛేదనంబును, త్రిపుటినిరసనంబును నగు, సంశ్లిష్టభూమికం బ్రాపించినపురుషుండు, సర్వంబును సర్వాత్మదృష్టిం గనుంగొను ననిన, నృపకులోత్తముండు ప్రముదితచిత్తుండయి మునిసత్తమునితో నిట్లనియె. ౧౨౨

గీ. అనఘ తన్నన నేమి తా ననఁగ నేమి, నాకు విశదంబుగా గుఱినాటఁ
జెప్పు, మనుచు వేఁడినఁ గరుణాబ్ధి యైనవాని, చంద్రుఁ డిట్లని పల్కె
నిస్సంశయముగ. ౧౨౩

క. తా నన్నది తను నన్నది, మానితముగ నే వచింతు మహితాఖండ,
జ్ఞానము చేకుఱుబుధన, న్మానము సిద్ధించు దానిమనమున నిలుపన్.

సీ. అరసి చూడఁగఁ బ్రత్యగాత్మ యతాఁ బరమాత్మఁ గన్గొనుభంగి
మాన్య వినుము, ఔపాధికం బయినట్టి మహాభేద మత్యంతయుక్తిఁ
బరిత్యజించి, యనుపములతో్యార్థ మై యొప్పుఁ దదుభయచిత్త్వ మె
క్కటియె యై చెలువు మిగులు, తెఱఁగుపరోక్షభాసురముగఁ గా
వింప వలయు నన్నఁ బ్రహృష్టభావుఁ డగుచు,

గీ. నరవరుఁడు యోగివరుతోడ మరల నిట్లు, పలికెఁ దాఁ దన్నుఁ జూడ
నేర్పుఱుపఁబడ్డ, సాధనం బేమి యది నాకు సముచితోక్తు, లలరఁ జె
ప్పవె యనుడు నిట్లనియె నతఁడు. ౧౨౪

సీ. సమత ననాదికాలమునుండి నిర్గుణుండైన పరాత్మయె తా నగుట
యు, స్మృతి దప్పుటయు నెందు నతిబహిర్విషయసంగతమైనచూపు

నిక్కముగఁ దన్నుఁ, గానంగలే దది గావునఁ బూర్వజన్మార్జితపుణ్య
మహత్త్వమునను, బరమగురుస్వామికరుణాకటాక్షవీక్షణ సుధావృ
ష్టికి సముచితంపు,

గీ. పాత్రమై యొప్పువాఁడు పవిత్రుఁ డగుచుఁ, దనయథార్థస్వరూపంబు
గనినుఖించు, విలసదాచార్యకృపకు నెవ్విధముచేత, నర్హుఁ డగు
నరుఁ డంతేని యదియు వినుము. ౧౨౬

క. నృప యెవ్వం డైనను జన్మశరంపరలందు సాధ్యమతిశాంతునిపి,
దపరిత్యాగుండై యతి, నిపుణుం డై ఫలమునందు నిరపేక్షకుఁడై.

క. భూనాయక నిజగురుని, ష్ఠానయునిష్కామవిహిత సత్కర్మానుష్ఠాన
పరుండై భగవ, ద్ధ్యానసుశీలతఁ దనర్చుతత్పురుషుఁ డొగిన్. ౧౨౭

క. చరమశరీరియుఁ గావున, ధర నాపురుషుండు జన్మతతిసహితుండై,
చరమశరీరంబందున, విరివిగ సంసారమందు విసువుచు నుండున్.

క. ఆపగిది దానిచేఁ బ్రథి, వీపతి విపులముగ నుభయవేదనపశ్చాత్తాపం
బుదయంబై కడు, వ్యాపించు ననంతరంబ వరమతి యగుచున్.

చ సుమతి ననన్యభావమున సద్గురునాథునిదివ్యపాదప
ద్మములను జేరఁబోయి ప్రమదం బుదయింపఁ దదీయదర్శనం
బమరఁగఁ జేసి యూర్ధ్వపుండ్రము లెట్లు దరింపఁ జేసెదో
విపులచరిత్ర యంచుఁ గడువేఁడుచుఁదా శరణొందుఁ జేర్చితో౯.

వ. ఇట్లు శరణాగతుండై దేహేంద్రియమనఃప్రాణమానధనంబు
లు సద్గురునకు నేర్పున సమర్పించి. ౧౩౧

క. అర్థార్థి యగుచుఁదాఁబర, మార్థము సాధించుకొఱకునై తద్విజ్ఞా,
నార్థంబని శ్రుతినల్కుయ, శార్థము పొందంగవలయు ననవనీనాథా.

వ. అది యెట్లనిన. ౧౩౩

మ. గురుఁ డేదేశమునం జరించెడి ననంగుం డొంచు నాదేశము
న్బరమానందనియుక్తభావనియతి న్వ్యాపించి దీపించుచున్
గురునిష్ఠారతుఁ డై నశిష్యుఁడు మహాగుహ్యాం బనా నొప్పున
క్షరరూపానుభవంబు సర్వ మెఱుఁగంగా నోపు నుర్వీశ్వరా. ౧౩౪

క. అతఁ డేగునపుడు గడుయు, క్తతఁ బోవఁగవలయు దేవతాగురువరభూ
పతులఁ గనుంగొను నెడ రి, క్తతగాఁ జనరాదటండ్రు తత్త్వజ్ఞులిలన్.

క. నియతిఁ శ్రోత్రియుఁ డని ని,శ్చయ మగుటయు "శ్రోత్రియస్య చా కామహత, స్య" యటంచుఁ బల్కు శ్రుతి శ్రో,త్రియతం గలగురు నిఁ గాంచు ధీరుం డధిపా. ౧౩౭

సీ. గురుని మానవునిఁగాఁ బరికింపఁగా రాదు పలుమాఱు నెదిరించి పలుకరాదు, గురుఁడు సెప్పినమాటఁ గూడ దంచనరాదు గురుభక్తి కెక్కువఁ గోరరాదు, గురునాజ్ఞ లేక యొందరు దెంచఁగా రాదు గురుగుణంబులు లెక్కఁగొనఁగరాదు, గురువరుం డేతేరఁ గూర్చుండఁగా రాదు గురునిష్ఠ దక్కువపలుకరాదు,

గీ. గురుఁడు బోధింపఁగఁ గుశంకఁ గొలుపరాదు, గురుఁడు బ్రహ్మయు విష్ణువు గురుఁడు హరుఁడు, గురుఁడు తలిదండ్రి దైవంబు గురునుతికిని, గురుఁడు సకలంబు భక్తియుక్తునకు నధిప. ౧౩౮

వ. ఇట్లాత్మారాముండును, నిరపేక్షుండును, సమదర్శనుండును, బరమవిజ్ఞానసంపన్నుం డైనగురువరుండు, నిరస్తకామాదిషట్కుండును, నవద్వారపురాగారసంస్థాన ప్రస్థితుండు గావునఁ జిద్వహ్ని కుపయుక్తంబు లగు దేహేంద్రియమనఃప్రాణంబు లనియెడుసమిత్తులు, నిరభిమానం బనియెడుకరంబునం బట్టి చిదగ్నివలన గురునకు సమర్పింపవలయును.

గీ. అంత సద్గురువరుఁడు దేహాభిమాన, సంగ మంతయుఁ దాను నిస్సంశయముగ, సంక్షయంబుగఁ గావింపఁ జాలి వెలయు, నట్టినిర్లక్ష్యము నను గ్రహంబు సేయు. ౧౩౯

గీ. దినదినాభ్యాసమున దేహాధివ్యాప్తిక, సంగనిరసనమై చిత్తశాంతియై ని,రావరణమై నిరవయవ మైనపేర్మిఁ,బొల్పు పరిపూర్ణ మగుదశఁ బొందు నతఁడు. ౧౪౦

వ. ఇట్టియనుభవంబు గలమహాపురుషుండు సర్వవిషయాభావ దర్శనుండును యథార్థతత్త్వదర్శనుండును నపరోక్షసాక్షాత్కార సంపన్నుండును బ్రహ్మనిష్ఠుండు రాజయోగి యనంబరఁగు నని చెప్పిన విని వెండియు నతం డిట్లనియె. ౧౪౧

సీ. సంయమీశ్వర సమస్తంబుఁ గన్గొనుచూపు మలిపి తా నగుపరమంబు నెపుడుఁ, దప్పనిగుఱిఁదన్నుఁ దాఁ జూడవలె నని యాజ్ఞనొసంగితిరయ్య యపుడు, తాఁ బరమాత్మ నత్యంబు గదా సర్వమును

లయవిక్షేపపూర్వకంబు, నైనయవస్థాత్రయం బనఁ దనరారు ఘట
ము నిక్కువ మిట్టిఘటము నెందు,

గీ. కొఱకుఁ జూచును దా నైనపరమపురుషుఁ, డీయుపాధిని గాంచుట
కేమి హేతు, వది యొకింత యెఱుంగ నీయనుభవంబు, విదితముగ
నాకుఁ గృపఁ జెప్పవే సుహృత్మ. ౧౪౨

వ. అని విన్నవించిన నమ్మునీశ్వరుం డిట్లనియె. ౧౪౩

క. నను నీ వడిగినయది దెల్పను శక్యము గాదు స్వానుభవవేద్యము వా,
క్కునఁ బల్కరాని దైనను నే వివరింతు భక్తివినతుఁడ వగుటన్.

క. నీవు బుధమణివి గావున, భూవర సపమూల్యము లగుముఖ్యప్రశ్న,
ల్గావించి యడుగుచుండెద, వీవివరము నేర రెవ్వ రెందు వెదకినన్.

గీ. అనఘ యీయనుభవము ప్రత్యక్షముగను, శ్రవణమొనరించుమా
త్రాన సకలసంశ, యములఁ బోనాడి తన్మయత్వమును బొందఁ, గల
వు సిద్ధాంత మద్యు యీపలుకులు. ౧౪౬

వ. అది యెట్లంటేని. ౧౪౭

క. అనిశముఁ దా నగుపరమే, శునిఁ దన్నుఁగ నెపుడు చూచుచూ పది
స్మృతి ద, ప్పినమాత్రమె మఱపనఁబడు, విను మెఱుక దొలంగి
చనుట విస్మృతి గాదే. ౧౪౮

క. ఇది యజ్ఞానం బనఁబడు, నిది నీయనుభవమునందు హెచ్చుగఁ గను
మా, పదిలముగ దీనికీలు వి, శదమగు నిక్కంబు గాఁగ జనకనృపాలా.

వ. అట్టిమఱపే యవస్థాత్రయం బనంబడుఁ దన్నుఁ దా నీక్షించు వీక్షణంబునకు విస్మృతి గలుగఁ గారణం బెద్ది యాత్మ యఖండజ్ఞానపరిపూర్ణసచ్చిదానందస్వభావుండు గదా యని యడిగెదేని వినుము.

సీ. కిరణంబునందుఁ దక్కిరణప్రకాశంబుఁ బరికింప మృగజలాభాసబుద్ధి
యగుటకు నవకాశ మైనచందంబున నలరెడు ప్రజ్ఞానమందు దాని
స్ఫురణయె విస్మృతిపుట్టువునకు నవకాశంబు దీనికిఁ గారణంబు
నిఖిలవేదముల కనిర్వాచ్య నుదిగానవరుసఁ బూర్ణానుభవంబు శ్రవణ

గీ. మాత్రమున గోచరింపదు మాయపుట్టి, నిల్లు గాఁగల సంసార మె
ల్లఁ బాయు, కొఱకు సద్గురునాథునికరుణఁ గాక, యొండొకయుపా
య మున్నదే యురువివేక. ౧౫౧

వ విస్మృతి యగుటకుఁ గారణం బాత్మానుభవంబునఁ గరతలా
మలకంబుగా నవలోకితంబగు నని మఱియును దత్ప్రకారంబు వివరిం
చువాఁడై మునికులాగ్రగణ్యుండు నృపకులాగ్రగణ్యునితోఁ జెప్పినతె
అంగు నీకుఁ జెప్పెదు వినుమని యప్పార్థివోత్తమునకు నప్పరమతత్త్వ
విశారదుం డిట్లనియె నట్లు వసిష్ఠుఁడు. ౧౫౨

గీ. నరవరాధీశ తన్నుఁ దా నరయుటకును, నెఱుక గారణమై యొప్పు నె
న్నిగతుల, మఱి విచారింపఁ దన్నుఁ దా మఱచుటకును, మఱపు గా
రణమై యుండు తెలివి లేక. ౧౫౩

వ. ఇట్టి యెఱుకమఱపులు, సదసత్తులు, విద్యావిద్యలు, భావాభా
వంబులు, క్షరాక్షరంబులు, పట్టువిడుపులు, సాకారనిరాకారంబులు,
ప్రకృతిపురుషులు, నిత్యానిత్యంబులు, సుఖదుఃఖంబులు నని పలుకం
బడు నా రెంటికిఁ జిత్ప్రకృతి యనునాకాశంబై యుల్లసిల్లు. ౧౫౪

క. నరవర్య యధిష్ఠాన, స్ఫురణము చిత్ప్రకృతి యనఁగ సురుచిరమగు
భా సురతరచిత్ప్రకృతి పరాపర మనఁబడు జ్ఞానశక్తిభావం బగుటన్.

సీ. సద్వయభావంబు సత్త్వగుణాత్వంబు గలదియై మాయ భాస్కరునియం
దుఁ, గిరణ మొప్పంగి భాసుర మగు నప్పంగి నతులితాధిష్ఠానమందు
దాని, స్ఫురణ చిత్ప్రకృతియై సొబగొందు జ్ఞానమజ్ఞాన మీ రెంటికిఁ
గారణంబు, గానది గణుతింపఁగాఁబడె మృగజలాభాస మనఁ దగు
నాభాసమందు,

గీ. వెలయుఁ బ్రజ్ఞానదీపంబు వెలుఁగుచుండ, నఖిలమునకును దా సాక్షి
యగుచు ఘటము, మొదలగు పదార్థములను దత్ప్రభూతవిషయ, బ
హువిధవికారముల చేతఁ బట్టువడక. ౧౫౬

వ. అనఘాశాకారంబై యచేతనంబులైన నిఖిలేంద్రియంబులకుఁ బ్ర
కాశకరం బయి యలరు నని యా మునిచంద్రుండు నృపచంద్రుం డిట్లనియె.

క. మునివర తాఁ నగుచరమే, మునిజ్ఞానం బనఁగఁ దనరుచూపున వీక్షిం
చునదియె బోధోత్పత్తికి, ఘనసాధన మనుభవంబుగాఁ బలుకుడీఁకన్.

ఉపేంద్రవజ్రము. దురంతసంసారజదుష్టకర్మ, స్ఫురన్మహావహ్ని
ల సొక్కినాకు స్థిరంబు మీ చెప్పినయట్టిమాట, స్థిరంబై లో నిల్పఁగఁ
దాపసేంద్రా. ౧౫౭

సీ. జ్ఞాననేత్రం బని యానతి యిచ్చితి రెఱుఁగ నదెట్టిదో సారిదిచర్మ,
మయచక్షువులును శ్రోత్రయుగంబు గల దాత్మ గనుటయు వినుట
యు వీనివలన, సంభవింపదు నిర్విషయుఁ డగుపరమాత్మ నీక్షింప
దుర్లభ మిది దలంప, నిలయందుఁ గొన్నిముద్రలచేత బహుయో
గములచేత మఱి లక్ష్యములను గొంద,
గీ. ఆత్మఁగాంచెద మనుచుందు రత్తెఱంగు, నరసి చూచిన గహనదు
ర్గాంతరస్థ, కౌముదియుఁబోలెఁ దోఁచు నిరాకరణ మెపుడు, పాత్ర
మగుటయు నాకుఁ బవిత్ర చరిత. ౧౬౦
వ. అని యడుగుటయు నతం డతని కిట్లనియె. ౧౬౧
శా. ఉగ్యల్లిఖ్య పురాణసద్వ్రతమహాయోగాధ్వరామ్నాయసం
చోద్యానేకవిధ క్రియ ల్గ్రిమముగా సొంపొందుచు న్మోక్షసం
పద్యుక్తంబుగఁ జేయఁజాలు నను సంభావింపఁగా నింతె పో
సద్యోముక్తికిఁ గారణంబు లగునే జ్ఞానంబుచందంబునన్. ౧౬౨
గీ. అధిక బహుజన్మకృతములు నగుఁగాని, కాన్యతంబులు వివిధప్రయ
త్నయుతము, లైనఁ గాని క్రియ లపవర్గఘటన, నిపుణములు
గా నటందురు నిపుణమతులు. ౧౬౩
క. తామసరాజసవృత్తి, స్తోమము గీటడఁచి మనము సురుచిరసత్త్వ,
శ్రీమహనీయము సేసిన,నామెయి నభయప్రదాననాప్తిం దగుచున్.
క. పశ్చాత్తాపముఁ జెంది ను, దశ్చరిసంసారదుఃఖదూషితమతియై,
నిశ్చయమగునద మొందవి,పశ్చిద్గుణమూర్తిఁ గొలుచు భక్తియుతుండై.
వ. మఱియు మహాత్మా ఘోరసంసారపారావారతారణ కారణం
బులు మీచరణంబులే యని మత్సన్నిధిసన్నిధిఁ జేరినవేదవచనంబుల
భవత్సన్నిధానప్రాప్తుండనై మీకుం గైంకర్యంబు సేయంగోరితి నని
విన్నవించుశిష్యునియెడఁ గృపాళుండై నతమారుష్యంబులకు నలక్ష్యం
బగు మూలమగు నిర్లక్ష్యంబు గటాక్షించుని తెఱంగున్. ౧౬౬
సీ. ఆచార్యకటాక్షమున నదృష్టదినాభ్యాసంబువలన యోగానువృత్తి,
నిష్కామకర్మ సత్త్వసంసారత్యాగంబు సేసి నిరాసరణము,
నగునస్తువీక్షించునట్లుగాభ్యాస నిష్క్రియమభవ మొందిన ఘనున కెపుడు
సకలయోగములు లక్ష్యములు గైకొను నిమిత్తంబు లే దొండొక
తలఁపు లేక,

గీ. మాతృకాసమేతమంత్రజపంబు గా,వింప నది యెసంగు వివిధసాధ
నంబు లన్నియును మనంబుచేఁ గల్పింపఁ, బడుటఁ జేసి బుధులు పర
మమతులు. ౧౬౭

వ. సంకల్పక్షయంబ మోక్షసాధనం బని తదంగీకారతత్పరు లగు
దురు బహుజన్మసంచితంబులును నఖిలగణ్యంబులు నగు పుణ్యంబుల
వలనం గాని మానవుం డక్షరోపాసనపరాయణుండు గాఁడు తదీయం
బయినయుపాసివలనఁ బ్రశస్తంబు లైన భక్తివైరాగ్యజ్ఞానమోక్షం
బులుసాక్షాత్కరించు విరించి ప్రముఖనానావిధచరాచరపిపీలికాదిజంతు
సంతానాంతర్బాహ్య పరిపూర్ణం బై యక్షరతత్త్వం బక్షీణప్రకాశం
బునఁ దేజరిల్లుచు నుండుట నిశ్చయంబుగా నెఱింగినవేత్త యుత్తమగతి
ప్రాప్తుం డగు ననన్యభక్తిపరుం డగునరుండు నేతాదృశుం డగు. ౧౬౮

మ. అనిన న్రాజవిభుండు వల్కె మునివర్యా సర్వయోగప్రసా
ధనము ల్మోక్షపదంబు గూర్పఁగ సమర్థత్వంబు గైకొన్న చ
క్కన నంతంతకుఁ గాని తద్గతికి సాక్షాత్సాధకత్వంబుచేఁ
దనరం జాలున యంచుఁ బూర్వము సముక్త్యద్భాషలం జెప్పరే.

క. క్షితి నెవ్వం డేతప మా,త్రతముగఁ గావించు వాఁడు దానన మో
క్షస్థితిఁగాంచి యుజ్జ్వలుం డగు, శ్రుతులును స్మృతు లట్ల పల్కె
నునుహితరీతిన్. ౧౭౦

వ. అట్లగుట నాడెందంబున సందియం బయ్యెడుఁ దత్కారణం
బెద్ది యనినఁ దొలిసుద్దులు స్మృతులు పలుకు తెఱంగునకును మీరు
సెప్పినదానికిని బరస్పరవిరోధంబు ప్రసిద్ధంబయి యున్న దనిన విని నర
పాలున కవ్విశ్వవన్నుతుం డిట్లనియె. ౧౭౧

క. నమ్మిక లేకం దద్గతి, యిమ్ముగఁ జేకూర దెట్లు హితనుతి గడునా,
ధ్యమ్ముగ శ్రుతులకు నవిరో, ధమ్ముగ నూహించి చెప్పద న్వేను
ము నృపా. ౧౭౨

గీ. సకలమంత్రయోగ సాధనములు ప్రత్య, యమునఁ గొనఁగవలయు
నట్లు గాక, సంశయంబు దన్నుఁ జాల బాధించు నెం,దెందు నమ్మ
కంబు నొందకున్న. ౧౭౩

వ. అట్టిదురాశయుండు సంశయాపన్నమానసుం డగుట నెందు ను విశ్వాసంబు లేమి శ్రద్ధారహితుండై పరంపరాసంప్రాప్యమాణమోక్షంబునకు నర్హుండు గాఁ డది కారణంబుగా నేయేమంత్రంబున నేయే యోగంబున విశ్వాసభాసమానుం డగుచుఁ బ్రయత్నంబు సేయుపుణ్యాత్మునకుఁ దత్క్షణంబ మోక్షప్రాప్తి సిద్ధించు. ౧౭౪

సీ. మహిమీఁద వివిధజన్మప్రతానంబులఁ గడపటఁ జరమవిగ్రహము
నందుఁ, గాక సదాచార్యకరుణ కర్హుఁడు గాఁడు గావునఁ బ్రాణు
లేఘనతపంబు, నాచరించుచునుండు రట్టిదానన మోక్షసంప్రాప్తి
గల దని సకలవేద, ములు వల్కు స్మృతిసంఘములు వల్కు బుధ
గణమ్ములు వల్కుఁ బ్రస్ఫుటముగఁ దలంపఁ,

గీ. భవదుదారవివేకసంపత్తిఁ గాంచి, బోధసేయఁగనలసె భూనాథ నీకు
నేను జెప్పెడిదానికి నిగమనిగది, తాత్పర్యమునకు విరోధమింతైన లేదు.

మ. సువివేకోదయభాసురాంగుఁడ వటంచు న్బ్రీతి నీపూర్ణసం
శ్రవణం బీవిధిఁ బల్కినాఁడ నని విస్పష్టంబుగాఁ జెప్పిన
య్యవనీనాథుఁ డసంశయుం డగుచు బ్రహ్మానందముం బొంది యు
త్సవలీల న్మునిఁ గాంచి పల్కెఁ బరమజ్ఞానం బనూనంబుగన్. ౧౭౬

గీ. సంయమీశ్వర యాత్మవిషయుఁ డటంచుఁ, బరఁగ శ్రుతి సెప్పు నది
నాకుఁ బ్రస్ఫుటముగ, నాన తిస్మని యడిగిన సమ్మునీంద్రుఁ, డధిక
వాత్సల్యయుక్తి నిట్లనుచుఁ బలికె ౧౭౭

గీ. విషయదృష్టి మెలఁగి విలసిల్లి యాత్మను, జూడఁబోన దృష్టిచొర
దొకింత, నవిషయ మగుదృష్టి నలవరించుచుఁ జూడ, నొప్పు నాత్మ
యవిషయుం డనంగ. ౧౭౮

వ. పూర్వంబు గీర్వాణజ్యేష్ఠుండు నూఱువత్సరంబు లుపాధిదృష్టి చేఁ బరిశోధించినఁ బుండరీకాక్షుండు సాక్షాత్కరింపకుండుటయు ననంతరంబ తద్దృష్టి నంతరంగంబునకు మరల్చి యసల్పహృదయకర్ణికాంతరాళంబునకు దిగిచిన నయ్యవిషయవిలోకంబునకు లోకేశ్వరుండు విషయుఁ డయ్యె నశేషంబులగు ప్రాఁబలుకులపలుకులు విషయంబులు గావున భగవంతుండు తదగోచరుం డగుటయు. ౧౭౯

గీ. ఇట్లు పల్కు పలికి యెంతయు విసిగి వేసారి మానవవృత్తిసహిత మైన
ప్రాఁచదువుల కవుడు గోచరం బయ్యె సత్యం బశబ్ద మనఁగ నది
యె సుమ్ము. ౧౮౦

సీ. నిరుపాధికం బన నెగడినచూపగు నవిషయవృష్టి యయ్యాత్మ గాఁ
గ, భావించి తదుపాప్తిపరుఁడు వినంబడు నదియుఁ గన్గొనఁబడు నది
యుఁ దలఁపఁ, బడునది యెల్లయుఁ బరమాత్మ దా శ్రోత గాకయె
వినుచుండుఁ గడఁగి ద్రష్ట, గాకయె వీక్షించుఁ గాంక్షి గాకయె కాం
క్షి యగు వక్త గాకయె యాశ్రయించు,

గీ. వక్తృభావంబు మఱియు విద్వాంసు లండ్రు, విన్న వినకున్నవాఁ
డని కన్నఁ గనని,వాఁడె యనిచేయఁ జేయనివాఁడె యనుచు,వరునఁ
దలఁచినఁ దలఁపనివాఁడె యనుచు. ౧౮౧

వ. ఈయర్థం బనుభవవేద్యం బదిగావున. ౧౮౨

క. సుష్టుగ నద్వైతంబు ల,దృష్టో ద్రష్టా యటంచు దృఢముగఁ బలుకుౘ
వ్యష్టిసమష్టుల కందని, దృష్టాంతం బిది సుమీ సుధీజనతిలకా. ౧౮౩

గీ. ప్రత్యగాత్మ యుపాధిసంభావకత్వ, సూఢిఁ గాంచిన యన్నాళ్ళుఁ
సూఢిగాఁ బ,రాత్మఁ జూడఁగ వేఱు తా నైన తెలియఁగు, నమ్మి గా
వించి యెసఁగు జ్ఞానమ్ముచేత. ౧౮౪

క. ఘనతం దా నగుపరమాత్మను జూచినయట్టిచూపు నవిలి యుపాధి
గ్గనఁడు తదుపాధిం జూడఁగఁ, బనుపడుచూ పొప్ప దండ్రు పరుఁ
జూచుటకుౘ. ౧౮౫

గీ. నృప యుపాధివిభేదంబు నెఱిఁ బరిత్య, జింపఁగాఁగలచూపు వీక్షిం
పఁగలదు, విమలప్రజ్ఞానసంస్ఫురణము భయమునఁ, గదిసి యవకాశ
మయ్యెఁ బ్రజ్ఞానమందు. ౧౮౬

సీ. అది యర్థమాత్మక యననొప్పు నేనుతచేతస్కుఁడు లయవిక్షేపనిరస
నావలోకనదక్షుఁ డగు నట్టివానికిఁ గరతలామలకంబుగా సనుస్త
నిగమార్థములు దోఁచు నిత్యం బనిత్యంబు వెలయుఁ గైవల్యంబు
గలుగు మఱియుఁ, బ్రాకటోపాధినిరాసకుం డగువాఁ డనన్యుఁడై
పొలుపారు నయ్యుపాధి,

గీ. యన్య మనిపించుఁ గావున నది దొలంగఁ, జేయుపురుషుండు పూ
ర్వోక్తసిద్ధి గలిగి, నిత్యుఁ డగుఁ బూర్ణతావాప్తి నివ్వటిల్లు, మాన
వామరసంపూజ్యమానుఁ డగుచు. ౧౮౭

భుజంగప్రయాతము.

అతం డవ్యయానందుఁ డాత్మస్వరూపుం
డతం డద్వితీయాత్ముఁ డాద్యంతశూన్యుం
డతం డప్రమేయుం డహంకారదూరుం
డతం డార్యపూజ్యుం డనాధారుఁ డెన్నన్ ౧౮౮

సీ. అశ్రాంత మేకమేవాద్వితీయం బ్రహ్మ యని పల్కుశ్రుత్యర్థమున మె
లంగి, తనరి సర్వం ఖల్విదం బ్రహ్మ యనుమహావాక్యార్థ విహితల
క్ష్యైక్య మొంది, యలరు బ్రహ్మైవాహమస్మ్యహం బ్రహ్మాస్మి యన
డువాక్యార్థచింతనఁ జెలంగి, యధికుఁడై బ్రహ్మవిదాప్నోతిపరమను
నాగమాంతోక్తుల నాదరించి,

గీ. యిట్టిపరమరహస్యమై గట్టినెలవుఁ, గూర్పఁగాఁ దగుతత్త్వంబు
నేర్పు మీఱ, ననుభవార్థంబు గలిగినయట్టివాఁడె,పరమపురుషుండు
విమలుండు పండితుండు. ౧౮౯

వ. అమ్మహాపురుషుండు పరిలబ్ధగురుప్రసాదుండై ప్రాణో ధను
శ్శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే యని పల్కుప్రాఁబల్కు తెఱం
గంగీకరించి ప్రాణంబ నెడుబాణాసనంబునఁ జిదాభాసుం డను బాణం
బనుసంధించి బ్రహ్మం బను లక్ష్యంబు నాట వ్రేటుఁ గొనునమ్మాట
పాటించి వివరించెద వినుము నానావిధంబైన దృశ్యంబు సందర్శించు
దృష్టి మరల్చుటయె శరంబు దొడుగుటయు నాత్మజ్ఞానంబు విస్మృతి
లేక యొప్పారుటయె గుఱిఁ గొనుటయు యాతాయాతవిరహితంబయి
నపరిపూర్ణదృష్టి గలుగుటయె వ్రేయుటయు నగు నేతద్రహస్యం బాత్మా
నుభవైకవేద్యంబు భక్తివైరాగ్యజ్ఞానంబులు ధనంబులుగాఁ గలమహా
తపస్వికిఁ గాని యీయనుభవంబు సంభవింప దనుభవజ్ఞుండై నధన్యుం
డనన్యభజనపరాయణుం డనఁ బ్రసిద్ధుం డగు లయవిక్షేపనిరసనపూర్వ
కంబుగా నాచరింపఁబడినయది యనన్యభజనం బగుఁ దదీయనామం
బులు భక్తియు ననితరంబైనస్మరణంబును ధ్యానంబును శరణంబును
యోగంబు నన వెలయుచుండు. ౧౯౦

క. అమలజ్ఞానము వైరాగ్యము యోగాత్యంతనిష్ఠ గదు లయవిక్షే
పములు నిరస్తములై చను,సమయంబున సంభవించు జనకనృపాలా.

వ. దీనికిఁ గారణం బాచార్యకరుణాకటాక్షవీక్షణంబ యగు నిరుపాధిక
దృష్టి నానర్చ్యుకర్మంబు బ్రహ్మకర్మంబని బ్రహ్మవేత్త లందురు. ౧౯౩

గీ. కర్మదృష్టి లేదు గావునసదికర్మ, మనఁగఁబడదు క్రియల నట్టివాఁడు
సేసి చేయకున్న సెలవువాఁడగు నలి, లాంతగస్థకనులమట్ల తలఁప.

సీ. సకలకర్మప్రయోజనకారణంబు సంకల్పమే యగు నదిగాన దాని
నడఁగించి దేహత్రయంబును నిరసించి సర్వసమానదర్శనముఁ జెందఁ
బొలుపారఁ గర్మము ల్పొడఁజూపకయడంగు దానన దేహాభిమాన
మెల్ల, సంగంబుతోఁగూడ భంగదశం బొందు నట్టివాఁ డైనవాఁ
డఖిలమందు,

గీ. నిది విధి నిషిద్ధ మిది యని యెంచకుండుఁ, దాదృశం బగుజ్ఞాన ము
త్పన్న మయినఁ, దగ నుపాధిద్వయంబు భేదంబు నమయు, మంచు
నూ డుద్భవింప నమ్మంచుతోఁ లె. ౧౯౪

వ. సర్వజ్ఞత్వకించిద్జ్ఞత్వాదిధర్మంబులు నిష్కాలంబులు సేసిన లయ
విక్షేపనిరసనంబుగాఁ గనుంగొనుచిదాకాశదృష్టి సుస్థిరంబై యొప్పు
నీయనుభవంబున నిదియె పూర్ణనిష్ఠయగు. ౧౯౫

గీ. మనము తనకు వశం బయి తనరెనేనిఁ, బూర్ణసంశ్రవణాసక్తి పొద
లుటకు ఫలంబు స్వవశేతిశబ్ద మీలాగు పొల్పు, మఱియు విను
మని నృపుతోడ మౌని వలికె. ౧౯౬

గీ. అనఘ తా నైనయప్పరమాత్మయందు, సాభిముఖ్యంబుగా మనం
బలరి యుంట, భూరిసద్గురుకారుణ్యమునను గాక, వెలయనేర్పున
వేఱొక్క వెరవువలన. ౧౯౭

చ. అని మునిసత్తముండు నిగమాంతరహస్యయుతప్రబోధము
న్ననుపడఁ జేయ నన్నృపుఁ డపారతరప్రముదాంతరంగుఁడై
వినయముతోడ మ్రొక్కి నరవి న్వినుతించి మఱొక్కదాని నిం
పెనయ నెఱుంగఁ గోరి ధరణీశ్వర యాతఁడు వల్కె మౌనితోఁ.

గీ. అనఘ నిద్రన లేనినిద్రనఁగ నెట్లు, వెలయు నిర్నిద్ర యనఁగ నవ్వి
ధ మెఱుంగఁ, బలుకవే యని మునివరుఁ బార్థివేంద్రుఁ, డడిగె నను
టయు ధర్మజుం డనియె నిట్లు. ౧౯౮

క. జనకుం డడిగినదానికి, మునిచంద్రుం డగువసిష్ఠముని యోచందం
బున నుత్తరం బొసంగెను, వినిపింపవె తాత తత్త్వవిద్యాదాతా.

మ. హరనాగేంద్ర పతత్త్రిరాజగళనీహారాబ్జవాగ్రేవతీ
వరడిండీరఘటీరపారదకుభృద్దైవ్యశ్రీధరాట్తారకా
శరదభ్రామరపాదపాంబరనదీశంపాలతాపుష్పహం
సరుచిస్తోమవిరాజమానసుయశస్సంపూర్ణలోకత్రయా. ౨౦౧

క. సర్వజ్ఞ సర్వతోముఖ, సర్వాధిష్ఠాన భక్తజనహృత్సదనా,
సర్వాంతర్బహిరుజ్జ్వల, సర్వేశ్వర సర్వసాక్షి సర్వాధారా. ౨౦౨

క. వ్యక్తావ్యక్తగుణేతర, నక్తంచరమథనశీల నరనుతలీలా
ముక్తిప్రదానలోలా, యుక్తయశోజాల రాఘవోర్వీపాలా. ౨౦౩

మాలినీవృత్తము.

సలలితగుణజాలా సచ్చిదానందలీలా
బలరిపురిపుజేతా సంశితానందదాతా
జలదసదృశదేహా సాధుచిత్తైకగేహా
సలిలనిధిగభీరా జానకీచిత్తచోరా. ౨౦౪

గద్య. ఇది శ్రీమదపరోక్షీకృతబ్రహ్మజ్ఞాన రామబ్రహ్మగురు చరణారవింద సేవాభినందిత హృదయ సదమలవిబుధజనజలనిధిమృగాంక వేంకటశోగితనూజనైజకవితావిలాస విరచితానేక వేదాంతప్రబంధ ప్రధానప్రముదిత సీతాకాంత యాముజాల శేషాచలాచలాలేఖరోహిణీకాంతప్రణీతంబయిన శ్రీవసిష్ఠజనకసంవాదంబనంబరగు పరతత్త్వ సముద్రంబను వేదాంతప్రబంధమునందుఁ బ్రథమాశ్వాసము,

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

# వసిష్ఠజనకసంవాదము.

## ద్వితీయాశ్వాసము.

క. శ్రీరమణీమణిహృన్నళిన, సారసరుచిధామ దనుజసంఘవిరామా
సూరిజనవార్ధిసోమా, తారకమంత్రాత్మనామ దశరథరామా. ౧

వ. చిత్తగింపు మత్తెఱంగున నడుగుటయు యమనందనునకు నమర
నదీనందనుం డిట్లనియె నిట్లు శతానందనందనుం డమందప్రియం
బున జనకనృపసంక్రందనుం గాంచి. ౨

గీ. నిద్రలేనినిద్ర నిర్నిద్ర యనువాని, కనుభవంబు దెలియ నడిగితీవు
పుణ్యచరితలబ్ధపూర్ణయశుండవు, గమ్ము దానికీలుఁ గాంచి పేర్మి. ౩

మ. ధరణీశోత్తమ వానిమార్గము ప్రమోదం బొప్పఁగాఁ జెప్పెద
న్గరమాసక్తిని సత్ఫలానుభవ మాకర్ణింప దుఃఖార్తిసం
హారభావంబున మించి శీఘ్రము ననాయాసంబుగా ఘోరదు
స్తరసంసార పయోధి దాఁటి యమునస్వస్థుండ వౌ దెన్నిటన్. ౪

క. పరికింప నిద్ర యన సుస్థిరముగ నిజరూపమందు స్మృతి దప్పుటయే
నరవర యజ్ఞానం బనఁ, బరఁగు స్మృతి దానివెల్లుఁ దెలుపుదు వినుమా.

సీ. క్షితినాథ నిద్ర విస్మృతి లోపంబు లయంబు మఱపు సుషుప్తియుఁ
బరవశంబు, నసవధానముఁ జిత్తమస్వస్థము నవిద్య బంధంబుఁ
జీఁకటి ప్రకృతి తమసు, నావరణంబు నత్యంత మాయయు నపస్మా
రంబు మృత్యువుఁ గారణంబు, నవివేకముఁ బ్రధాన మన నొప్పు
నది విను జాగ్రదాద్యుత్పన్న సర్వవృత్తు,

గీ. లుపరమించుసమయ మొప్పారు నిద్ర న, మఱియు సకలవిషయపరి
గణోప, రసువిధాన మత్తెఱంగున సముదాహృ, తత్త్వ మొందు
నయమహత్త్వకలిత. ౬

వ. మఱియును. ౭

క. సలలితజాగ్రత్స్వప్నం, బులవప్తైన దుఃఖరూపముం గావున దుః
ఖలయావసరమె నిద్రని, పలుకంబడు బుధులచేతఁ బార్థివముఖ్యా.

సీ. జననాథ వినవయ్య సర్వప్రపంచంబు సొరిది నమ్మఱి యనుసుప్తి

యందుఁ, జొప్పుడు నడఁగు సుషుప్తికాలే సకలే విలీనే యని కేవ
లముగ, వేదంబు సెప్పు నవ్విధము సత్యము గాఁగ మహదహంకా
రాది మహితకల్ప,నాన్వితమై యొప్పు నందు వ్యక్తాకృతి సందీపితం
బగు జాగరణకు,

గీ. స్వప్నమునకుఁ బ్రబోధంబు సంభవింప, నరయ నిఖలప్రపంచంబు
మఱపుచేత, సంక్షయము గాక యెఱుకచే క్షయముఁ జెంద, నది
మరల నెన్నిభంగుల నుదిత మగునె. ౯

గీ. ఆసుషుప్తిసమయమునందు సమస్త జీవులకు నేకరీతి నలఘుసౌఖ్య,
రూపకంబు గాఁగఁ బ్రాపింప మఱపనఁ, దనరు నజ్ఞభావ మనఘచరిత.

వ. ఎట్లనిన జాగ్రత్స్వప్నంబులయందు సకలేంద్రియంబులు విష
యవ్యాపారదుఃఖశ్రాంతంబులై తన్నివృత్తికొఱకు మనస్సహితంబులై
సుషుప్తియందు డిందు నదియ నిద్రయనంబడు నెండియు హృషీకంబు
లజ్ఞానంబున విలయప్రాప్తంబులు గావు దేహాదివిలక్షణం బైన యెఱుక
చేతఁ జేతఃప్రముఖంబులు లీనంబు లగుటయు బ్రహ్మానందానుభవం
బు గలుగు మఱియును. ౧౧

సీ. తలఁప జాగ్రత్స్వప్నములయందు నింద్రియవ్యవహార మనియెడు
నధికదుఃఖ, మనుభవింపంబడు నదిగాన తాదృశజీవసుఖాలయశ్రీ
యుతంబు, గా సుప్తి యనెడునావాసంబు గల్పిత మయ్యె నీశ్వరు
నిచేఁ దదవ్యవస్థ, లధికదుఃఖమయంబు లటుగాక యుండినఁ బ్రళ
య మెట్లొందుఁ బ్రపంచ మింద్రి,

గీ. యంబు లాసుషుప్తియం దభిముఖములు, గాఁగఁ బురుషుఁ డలసి
గాఢతరసు, షుప్తిఁ జెంది యెంతసుఖనిద్రఁ జేసితి, ననునొ లేదొ
లేచినప్పు డధిప. ౧౨

వ. దుఃఖరూపంబు లయినజాగ్రత్స్వప్నంబులకు విలయస్థానంబైన
సుషుప్తియే నిద్రయగు. ౧౩

గీ. అధిప విను ప్రాజ్ఞులకుఁ దన్మయత్వభవ్య, మందిరము యోగనిద్రన
మానివరుల, చేతఁ జెప్పఁగనయ్యె నచ్చెలువు వారి, కెఱుకయం
దున లీనమౌ నెల్లజగము. ౧౪

క. వినుమిదియె తన్మయత్వం,బనఁదగునిర్వాణ మనఁగ నమనస్కంబు
న్ననియోగ నిద్రయనఁగాఁ, దనరుఁ బరమపదమనంగ దానికిఁ బేళ్లై.

వ. అని చెప్పిన విని జనకుం డిట్లనియె. ౧౫

గీ. ఈప్రపంచమునకు నెంతేనియు సుషుప్తి, యందు లయమ్ముగల్గు నది
యె కాఁగ, నెఱుకచేత నుఱియు నఱపుచేత జగంబు, లడఁగుటయు
యథార్థ మట్లు గాన. ౧౬

వ. సమస్తజంతుసంతానంబునకు దినప్రళయరూపం బయినసు
షుప్తియందుఁ బ్రపంచోపసంహారంబు గల దనియుం దథావిధంబైన
సుషుప్తిసుఖంబె బ్రహ్మానందసుఖంబని తలంచెద ననుటయు నమ్ముని
శ్రేష్ఠుం డిట్లనియె. ౧౭

క. జనవర పూర్ణశ్రవణము, వినలేదె యనాదికాలవృద్ధంబు మహా
ఘనతరమును బ్రాచీనం, బనఁదనరుం గర్మ మట్టిదై యుండుటచేన్.

క. విందుగఁ బూర్ణశ్రవణం, బందున గుఱి యానసీక యాసుప్తియుఁ దా
నంద సుఖం బది బ్రహ్మా, నందసుఖం బనఁగవచ్చునా యెబ్భంగిన్.

సీ. తజ్జాగ్రదాద్యవస్థామయం బైన యీయఖిలజగము వ్యక్త మనఁగ
నొప్పు, నదియెల్ల నవ్యక్త మనఁబడెడు సుషుప్తియందుల డిందుట
నత్తెఱంగుఁ, బరికింపఁగా దినప్రళయంబు వ్యక్తాత్ములగుట నయ్యర్థ
మయ్యుజనుహేంద్ర, ముఖులకుఁ గలుగు నెప్పుడు నుడుగక వ్యక్త
ము నాశనంబును బుట్టుటయును,

గీ. నరయ నవ్యక్తమందున నగుచునుండు, నట్లు గాన దినప్రళయంబు
నం బ్రపంచమున కుపసంహృతి ప్రాప్తమగునె, యనిన విస్మితుఁ
డగుచు నిట్లనియె నృపుఁడు. ౨౦

సీ. విను దినప్రళయంబునని ప్రపంచోపసంహారము గాకున్న దేహాంత
మందుఁ గలుగుట నిజముగాఁ దలఁచెద ననుటయుఁ జెప్పె నిట్లని
మునిశేఖరుండు, దొంగిరి తత్స్వాంతమందున నశేషప్రపంచోపసంహృ
తిభంగి యొలయ దెట్లు, సినిగినయంబరంబును దొలంగించి మను
ష్యుండు ప్రియమున నూత్నవస్త్రం,

గీ. బులనడ ధరించినట్లు లనాదికర్మ, వాసనలఁ జిక్కువడి పెక్కువనట
లొందుఁ, బ్రాణి పూర్వశరీరంబుఁ బాఱవైచి, యొండొకశరీరమునం
దున నుండుఁ జేన్న. ౨౧

క. ఈయింటిలో నిప్పుగుప్పుం, డాయింటికి నేఁగురీతి నాత్మ వివిధక
ర్మాయత్తవృత్తినిబద్ధుం,డై యలరు న్రాకపోక లభిమతములుగాన్. ౨౨

తరల. పరఁగ స్థూలశరీర మెంతయు భంగ మొందినఁగాని య
వ్వరుస మించి యనాదికర్మజవాసనామయయుక్తభో
గరతి నొందెడిలింగదేహము గాదు భంగము గావునన్
నరవరేశ్వర నీకు నే మది నాటఁ జెప్పెదఁ గూరిమిన్. ౨౩

క. ఆరయ దేహాంతంబున, నేరీతిఁ బ్రపంచమునకు నెంతయు నుపసం
హారంబు సంభవింపఁగ, నేరదు వెండియును వినుము నృపకులతిలకా.

సీ. ప్రాణవితానప్రయాణావసరమునఁ బ్రాణి సేసినకర్మరాశి యెల్ల
యాతనాంగముఁ జేరు నది దాల్చి పూర్వాచరితకర్మబద్ధశరీరి యూ
ర్ధ్వ, లోకంబులకు నధోలోకంబులకుఁ బోయి యచట సుఖము
దుఃఖ మనుభవించి, తరువాత ననింగతత్త్వాదికోక్తక్రమమార్గానుసారం
బున నవనిమీఁదఁ,

గీ. గూలి యోషధిరూపమై యోలిమించి, యంతమీఁదఁ జతుర్విధ
మైనభోజ్య, మగుచు భుజియింపఁబడు యథార్థముగ శుక్ల, శోణి
తాకారమై యోనిఁ జొచ్చు పదపడియు. ౨౪

వ. అవయవకలితంబై తనర్చు నిత్తెఱంగున. ౨౫

క. నారీనరసంయోగము,చే రహిఁ గనుపించు నుదియ చెలు వగుస్థూలా
కారం బనంగ యోని, ద్వారంబున వెడలునంత ప్రాణిమహీశా. ౨౬

శా. సంసారార్ణవమగ్నుఁడై నసరుఁ డీచందంబునం బుట్టుచున్
హింస ల్సేయుచుఁ గర్మపాశగతుఁడై హేలాగతి న్జచ్చుచున్
హంసత్వోన్నతిఁ బొందనేరక గతాయాతాత్ముఁడౌ నాత్మనా
శంసంభూత మటంచుఁ బల్కు శ్రుతి వాచాసూక్తి తథ్యంబుగాన్.

సీ. సూక్ష్మశరీర మీస్థూలశరీరంబు విడిచియొప్పు నె భూమివిభుఁడ యటి
యు, వినుము దేహాంతంబునను బ్రపంచంబు లయము గాదనుట
నిశ్చయము దప్పి, కారంబ యైన నోఁగాక బ్రహ్మాదినప్రళయమునం
దునఁ బ్రపంచలయము గలుగు, ననియును దలఁచుట యనుచిత మె
ట్లన్న నరులకుఁబోలెఁ దామరసగర్భ,

గీ. దినలయంబు తదీయసుప్తియన నొప్పు, నప్పగిదినిద్రితుండయియజుఁ
డు మరల, లేచి కల్పించునో లేదొ లీల మెఱసి, బహువిధచరాచరా
తతప్రాణిచయము. ౨౭

గీ. కడఁగి ప్రాణులు సుప్తిమేల్కానినవెనుకఁ, జిత్రరీతినిమించి విక్షేపశక్తి,

పిండకాండంబులమరఁ గల్పించునట్లు, నదియు బ్రహ్మకు సహజమే య
గు నృపాల. ౩౦

గీ. అట్టివాఁడును స్వస్వరూపాజ్ఞభావ,మొంచఁ డిది తారతమ్యమై యొ
ప్పునునుజ, సారసోద్భవులకు వ్యవహారభేద,మింత యైనను గనుపట్ట
దినమహేంద్ర. ౩౧

వ. కావున. ౩౨

గీ. వనజగర్భునిసుప్తికి మనుజసుప్తికిని నభేదంబు దలపోయ మనుజనాథ
యువ్విరించిదినప్రళయంబునను బ్రపంచ మడఁగక యుండుఁ గర్మాం
చితముగ. ౩౩

సీ. అంబుజాసనుశరీరాంతకాలమునఁ దత్కల్ప మనంబడుఁ గాన నప్పు
డఖిలప్రపంచసంహారంబు గల్గునే యని తలంచితివేని వినుము జనక
యాయతప్రీతి 'ధాతా యథాపూర్వమకల్పయ' దితి వేదజల్పనంబు
సత్యంబుగా స్వయంజాతకల్పమునందు జీవులసంసారచిత్రగతులు

గీ. మఱ్ఱివిత్తుపోల్కి సుఖపనాఁదనరు న,జ్ఞానమందు సంవిలీనము లగు
నంతమీఁద మఱొకఁడగు వెలిపుల్గుగు,ఱ్ఱంపురాతు పుట్టురాజచంద్ర.

క. జీవులసంచితకర్మప్రా,వీణ్యమువలన సృష్టి ప్రబలు న్నరలం
గావున తదీయదేహాం,తావసరమ్మున జగమ్ము లడఁగక యుండున్.

వ. బ్రహ్మదినప్రళయంబు పిండాండంబునకు మహాప్రళయం
బనంబడుఁ బూర్వోక్తంబులయిన చతుర్విధప్రళయంబులకు నజ్ఞానంబు
నం దుదయాస్తమయంబులు గలుగు నట్టిమఱపు నిరస్తంబుగాక ప్రపం
చోపసంహారంబు సంభవింప దది యట్లుండె. నైదవప్రళయం బాత్యంతి
కప్రళయం బగుటం జేసి దానియందునం దథావిధం బయిన ప్రళయచ
తుష్కంబునకుఁ బ్రళయంబు దోఁచు నయ్యాత్యంతికప్రళయంబు మ
హాకారణశరీరం బని పెద్దలు సెప్పుదు రదియె మోక్షసాధనంబై యొప్పు
మఱియు నిత్తెఱంగు నిరీక్షణానుసంధానం బని పలుకంబడు. ౩౬

గీ. అనఘ తన్నిరీక్షణానుసంధానంబు, పరమగురునికరుణ ప్రాప్తమైన
స్థూలముఖ్యతను చతుష్టయంబు క్షరాక్ష, రపరముగు బరాక్షరత్వ
మొందు. ౩౭

క. ప్రళయంబు లైదునుమహా,ప్రళయంబున డిందునదియె పరికింపఁగఁ →

వలనొందు మపుడు జగములు, విలయంబగుఁ ద్రిపుటిరహిత విధమె
యది నృపా. ౩౮

ఉ. స్వానుభవైకవేద్య మది యార్యకృపావిభవోపలభ్య మ
జ్ఞానమె నిద్రనాఁ బరఁగు సత్కృతులై యిల మించువారిచే
దానియభావసంపదయె తన్మయభావము లేనినిద్రనా
మానవనాథ యత్తెఱఁగు మానితమౌ బుధసమ్మతమ్ముగాన్. ౩౯

క. జననాథ తన్మయత్వం, బన నేమని యడుగుదేని నది సహజానం
దనిరతసుఖరససంప్రా, ప్తిని జిత్తము పారవశ్యదీపిత మగుటన్. ౪౦

క. ఇది తన్మయత్వసిద్ధియుఁ, బదిలం బీసౌఖ్యమందుఁ బ్రాణికి సంసా
రదురితదుఃఖజమగునా, పద నిరసన మైనఁగలుగు భవ్యచరిత్రా. ౪౧

శా. అధ్వశ్రాంతిపరీత దేహుఁడు నిదాఘార్తుండు నౌవాఁ డాగెన్
నదమ్యంభఃపరిపానమజ్జనరసాన్న ప్రాశనాదిక్రియా
విధ్వస్తశ్రముఁడై సుఖాస్తరణసంవేశంబున న్మంజుగా
నిధ్యానామృతతృప్తిఁ జెందుచు మహానిద్రాప్తుఁడై యుండుటన్.

వ. పూర్వోక్తంబులగు నాయాసంబులు మఱచి తన్మయుండై సుఖించుభంగిఁ దాపత్రయభయంకర సంసారఘోరదావశ్వానరజ్వాలల చేతఁ బరితపించుచు మరల మరల యాతాయాతపరిశ్రమంబున దుఃఖితుం డగుజీవుండు సహజంబగు నానందరసంబుఁ బ్రాప్తించిన దీపించు నదియె తన్మయత్వసిద్ధి యనంబడు నిదియు సంశిష్టభూమిక యని మునిపుంగవులు ప్రసంగింతురు. తన్మయుం డైనపురుషుండు చిత్స్వభావయుక్తుం డయి వెలయు. ౪౩

క. జ్ఞేయుఁడు సర్వజ్ఞుండును, మాయోపాధికుఁ డనన్యమార్గుఁడు భక్తి
శ్రీయుత సగుణోపాసన, సేయుచుఁ గొలువంగఁదగిన జేజేయతఁడే.

క. సవికల్పసమాధియుత, ప్రవిమలపురుషుం డతండు ప్రజ్ఞాతసమా
ధి వసుమతీశ్వర పెద్దలు, సవికల్పమెయండ్రు తత్త్వచతురత మెఱయన్.

వ. సగుణసాయుజ్యముక్తి యన్వయనిష్ఠ యనం బరఁగుఁ జిత్ప్రకృతిలీనం బగుటయె సులీనావస్థ గావున నది నిర్వికల్పసమాధి యగు మఱియు సులీనభూమికయు, సహజామనస్కంబు, నున్మనియు, మనోలీనదశయు, జీవన్ముక్తియు, విదేహకైవల్యంబును, నిర్గుణసాయుజ్యముక్తియు, ననం బరఁగుచుండు. ౪౬

క. సమత నీ వనుభవభావమున నెలసిల్లుపురుష వర్యుండు పున
ర్గమనాగమనము నొందఁడు, కమలజ హరిహరులకన్న ఘనుఁడు దలంపన్. ౪౭

సీ. సంక్షిప్తభూమిక సవికల్పరూపసమాధి యటండ్రు సన్మౌనివరులు
నన్వయంబనఁగను వ్యతిరేకమనఁగను నిర్వికల్పంబన నెగడు నదియు
శబ్దం బనంగ నిశ్శబ్ద మనఁగ(జిత్ప్రత్యక్షృ)త్యధిష్ఠానంబు లెన్నఁగ నగుఁ
జిత్ప్రవ మనఁబడు సత్పదంబు సవికల్పం బనఁ దనరు శబ్దంబు నిర్వి
గీ. కల్ప మనఁగ నశబ్దంబుగరిమఁ గాంచు, శబ్దమె యశబ్ద మదియుఁ
దచ్ఛబ్ద మరయ, నిర్వికల్పమె సవికల్ప నిష్ఠయదియె, నిర్వికల్పంబు
మఱియు నిర్గర్వ వినుము. ౪౮

వ. నిర్గుణంబును, సగుణంబును, సగుణంబు నిర్గుణంబును నగు. ౪౯

క. భూరితరచిత్సుఖసిరా, కారమె సాకారమంచు గణుతింతురు సా
కారంబె నిరాకారంబై రాజ యఖండ మద్వయం బన నలరున్.

క. జననాథ యఖండైక్యం,బనఁదగునిది స్వానుభవమునందుఁ దనర్పన్
గగరాదు భేదమింతయు, ఘనతరసవికల్పనిర్వికల్పంబులకున్. ౫౧

గీ. భూసకుండీప దృష్టాంతపూర్వకముగ, నేను బోధింతు శ్రద్ధచే నీవు
వినుము, సకలసంశయములు దాన విరలములగు, సమరసైకాను
భవసిద్ధి సంభవించు. ౫౨

చ. ఘనతరసుప్తి నొందునరుఁ గాంచి మహోక్తనరుండు తాఁ బ్రతి
ధ్వని వినఁజేసి లేపిన నతండు ప్రబుద్ధతఁ గాంచు నాతనిన్
గనుఁగొని లేపకున్నను నఖండసుషుప్తియె చెంది యుండు నె
మ్మనమున నిర్వికల్పకసమాధివిధం బిది యంచు నెంచుమీ. ౫౩

క. భూనాయక నిరతంబు ను,లీనదశాపురుషతనువు లెక్కింపఁ బరా
ధీనంబై యుండునతఁడు, మానితభావమునసర్వమయుఁడై యొప్పున్.

చ. అనుపమసుప్తియుక్తుఁ డగునాతఁడు తత్సుఖవృత్తిఁ దృప్తిఁ బొం
ది నయము మీఱఁ దానె కడుఁ దెల్వి జనించిన లేచుఁ గాదె చ
క్కన నిది యాత్మఁదల్పు సవిల్పసమాధివిధంబు గాఁగ నీ
యనుభవవైభవంబున మహాత్ము లఖండగతిం జరింపరే. ౫౪

గీ. తథ్యముగ నిద్ర లేమియె తన్మయత్వ, సిద్ధియును యోగనిద్రని చెప్ప
నొప్పు, దానిమార్గం బెఱింగింతుఁ దవిలి వినుము, చిత్తమునకుఁ బ్ర
శాంతతత్త్వసిద్ధి గలుగు. ౫౫

వ. మఱియు నిర్ణిద్రతెఱం గెఱింగించెద వినుము. సుషుప్తియ
డంగుట తన్మయత్వసిద్ధి గావున నది చిత్ప్రకృతినిష్ఠ యనం బరగుఁ, ద
దీయలీనభావంబు సులీనదశ యగు నయ్యవస్థ నిర్ణిద్రయన నుదాహృ
తం బగు, నిది స్వానుభవంబున నిశ్చయంబై తోఁచునని పూర్ణశ్రవణం
బు సెప్పిన నప్పరంతపుండు, నిరతిశయానంద సుఖంబున వికసించి
యిట్లనియె. ౫౭

గీ. సురవరస్తుత నిద్ర వచ్చుటకు నేమి, కతము మేల్కనుటకు నెద్ది కార
ణంబు, దానిచందం బొకింతయు నే నెఱుంగఁ, దెలియఁ జెప్పుము
లోనిసందియము దొలఁగ. ౫౮

చ. అని నృపపుంగవుండు పరమార్థముఁ గోరి కుతూహలాత్ముఁడై
వినుతియొనర్చి మ్రొక్కినఁ బవిత్రచరిత్రుఁ డటంచుఁ దత్త్వమా
ర్గనిరతుఁ జేయఁగాఁ దలఁచి రాజుఁ గవుంగిటఁ జేర్చి నెత్తిమూ
ర్కొని మునిసింహుఁ డిట్లనె నిగూఢవచస్సుభగత్వ మొప్పఁగాన్.

సీ. ఆత్మస్వరూపమునం దారూఢి లేక విస్మరణంబుఁ జెందు టజ్ఞాన మం
దు, రది మఱి ఘనఁబడు నందువలన నిద్ర వచ్చు నెండియుఁ జెప్ప
వాఁడ వినుము, బహువిధదుఃఖప్రపంచోపసంహారకాలంబు నిద్రకుఁ
గారణంబు, పరిపూర్ణభావసంపన్నానుభవమునఁ గను మిది గోప్యం
బుగా గణించి,

గీ. నిద్ర గలుగుటకును నిద్ర హేతువ యగు, దాని లేమి తెలివిఁ దనరఁ
జేయు, నిది మునీంద్రకోటు లెన్ని నతత్త్వంబు, ప్రణుతసుగుణజాల
భవ్యశీల. ౬౦

వ. సుషుప్తిస్ఫురణయె విక్షేపం బది మేల్కను తెఱంగు గల్గి
యుండు నెండియుఁ దలంపును, సంకల్పంబును, నూహయు, నపోహం
బును, స్ఫురణయు, స్థూలంబును, సూక్ష్మంబును, గారణంబును, బ్రహ్మాం
డంబును, పిండాండంబు, ననం గొమరుమిగులు తెలివికి నిద్ర హేతువగు.
నది యెఱుకివలన జనించు, నీయభిప్రాయంబున నింతయు సంశయంబు
లేదు మఱియును. ౬౧

మ. కరమై సర్వవిలక్షణం బయిన ప్రజ్ఞానంబునన్ దానిసం
స్ఫురణంబయ్యె సుషుప్తికారణము సంశుద్ధాత్ముఁడై తన్నుఁ దా
నెఱుగంజాలక యుండుటే మఱపు భూమీశా యధిష్ఠానభా

నురదృష్టిఁ సమయింపవచ్చు నటుపుం జూ పొప్పిదం బైనచోఁ.

సీ. పరికింప మృగజలాభాసంబు దోఁచుట కరుణాకరము హేతు వగుటఁ
జేసి, తద్వ్యతిరేకయుక్తంబు గాకది దానియడఁగుటకును మూల
మదియె తెలియఁ, జనుసట్లుచిద్విలాసం బగువిశ్వంబు ప్రళయంబుఁ
జెందుఁ దత్ప్రతిభ గనిన, నయ్యనుభవము ప్రత్యక్షమై యొప్పు న
శ్రాంతసమాధినిష్ఠాయుతునకు,

గీ. నిరతమును సమాధినిష్ఠ లేక మెలంగు,నతనికి విను సమయమందుఁ
దెలిసి, నట్లు యుండుఁగాక యాత్మచేతఁ బ్రతీయ, మానభావమున
ననూన మగు నె ౬౩

వ. మఱియుఁ జెప్పెద వినుమని యిట్లనియె. ౬౪

సీ. ధరణీశ నిద్రకు నెఱుక హేతువయగుఁ బరికింప నాత్మానుభవమునం
దు, నది విశదం బగు నట్టిబ్రహ్మానందకలితుండె సాంఖ్యయోగప్రవ
ణుఁడు, తత్ఫలానుభవ ముద్యల్లిలఁ బొందు నిందున సందియము
లేదు జననరేణ్య, సాంఖ్య మనఁగ నద్ది నద్యోగ మన నద్ది యని
పల్కు తేనియు నది వచింతు,

గీ. సంప్రహార్షంబునను విను సాంఖ్యవిధము, దేహి దేహాత్మకసకలేంద్రి
యములకును, ద త్తదుక్తవిభక్తితత్ఫలవిశేష, సిద్ధికిఁ బ్రసిద్ధ మైన
సుస్థితిఁ జెలంగి. ౬౫

క. భువి సారాసారవిచా, రవివేకజ్ఞానదృష్టిరంజిత మగున
య్యవిరళతత్త్వము కేవల, సవిసయువిజ్ఞాననిష్ఠ సాంఖ్యంబు సుమీ.

వ. మఱియు నిష్కామకర్మానుష్ఠానంబునఁ బరిశుద్ధమానసుండై
యశేషధర్మంబులు భగవదర్పణంబు సేయుచు నంతర్బాహ్యంబుల సమ
బుద్ధిగలిగి జన్మపరంపరాసంపాదకం బైనగుణద్వయంబును గ్రమంబున
నశింపంజేసి యింద్రియవ్యాపారవిషయంబుల నిట్టటుఁ బాఱనీక పదిల
పఱచి కేవలప్రజ్ఞానంబునఁ బ్రజ్ఞానదృష్టి సుస్థిరంబు సేసిన నదియె సాం
ఖ్యరూపకం బయిన జ్ఞానయోగం బనంబడు నింక యోగప్రకారం
బెఱింగించెద. ౬౭

సీ. పార్థివోత్తము సంగఫలపరిత్యాగబుద్ధిని వేదచోదితఘనతరైక
కర్మాచరణము యోగం బగు సంగంబు స్థూలశరీరంబు సూక్ష్మత

నువు, ఫలమగు రెంటికి నలసు కారణము విశేషంబు సంకల్పరూప
మదియు, సంగఫలద్వయ జన్మదేశంబు నెమ్మనము తత్త్యాగంబ
యొనరు సంగ,

గీ. ఫలపరిత్యాగ మన దానివలనఁ జేయు, సత్క్రియాచరణము యోగ
మనఁ దనర్చు, వినుము జ్ఞానేంద్రియములసాధనము లందు, రుత్త
మోత్తము లగువారు యోగమునకు. ౬౮

గీ. అనఘ విను మింకఁ జెప్పెద నధికముగను, సాంఖ్యయోగప్రకారంబ
సంఖ్యఫలము, నీవు విశ్వాసమునఁ బూర్ణనిష్ఠగల్గి, యనవరతముఁ
బ్రవర్తిల్లు మార్యు లెన్న. ౬౯

క. బాగుగ సాంఖ్యము లేకను, యోగము ప్రాప్తంబుగాద యుర్వీశ్వరయ
త్యాగంబు లేకసాంఖ్యం, బేగతిసంభవము గా దదెట్లనియన్న ౭౦.

వ. బాహ్యాభ్యంతరగుణకర్మపరిత్యాగంబు పరమార్థపదం బైన
సన్న్యాసం బగు దానిసిద్ధి జ్ఞాననిష్ఠ యనఁ బరఁగు నదియె సాంఖ్యంబు
యోగోత్పత్తికిఁ గర్మన్యాసంబును గర్మన్యాసంబునకు యోగంబును గా
రణం బగు నంతర్బాహ్యత్యాగరూపం బైనశరీరద్వయనిరసనంబు సంభ
వించిన మోక్షలక్ష్మీకటాక్షసాక్షాత్కృతాక్షీణాపరమపదసామ్రాజ్యధు
రంధరత్వంబు గైకొనుటకు సందియంబు లేదని ఆత్మవేత్తలు పలుకుదురు.

గీ. అరయ వేదాంతవిజ్ఞాన యనెడుశ్రుతిప్రదంబు సర్వంబు పల్కుచుం
దంబు వెలయు, సాంఖ్యయోగములకు భేదసరణి లేదు, లే దనుచుఁ
జెప్పుచుందురు వేదవిదులు. ౭౨

వ. అనిన జనకుం డిట్లనియె. ౭౩

గీ. ఆరురుక్షుఁ డనఁగ నారూఢుఁ డనఁ నెట్టి, వారు వారి తెఱఁగు భూరిక
రుణఁ, దెలియఁ జెప్పు మనుడు ధీరజనాగ్రణి, యగువసిష్ఠుఁ డతని
కనియె నిట్లు. ౭౪

వ. స్థూలసూక్ష్మశరీరంబులకుఁ గారణం బయినవిక్షేపంబు లేక
దీపించునారూఢదశఁ బొందుటకుఁ దలంపు గలిగి నిరంతరయోగాచర
ణపరాయణుండును విధ్యుక్తకర్మకలాపప్రవీణుండును, తత్ఫలాసక్తివిర
హితుండును, నానావిధసాధనాభ్యాసపరుండును నగువాఁ డారురుక్షుం
డనందగు నింక నారూఢుని తెఱం గెఱింగించెద వినుము. ౭౫

క. మానసము లీన మైనన్, దానివిలాసంబు లెల్లఁ దప్పు నపైనన్
దానే తన్నుఁ గనుంగొను, నానిజము గట్టివాఁడె యారూఢుఁ
డనన్. ౭౮

క. తానె యగుపరమతత్త్వము, తానై కనుఁగొనెడిచూపుఁ దప్పుట బ
హుళా,నూనాద్యుపాధిదృష్టిం,గానన్నుదురట్టిచూపు గారణ మైనన్.

వ. ఆత్మకనస్థాత్రయసాంగత్యంబు సంభవించె, దానంజేసి య
తండు నిత్యముక్తుం డయ్యును బ్రకృతిబద్ధుం డనంబరఁగె ౭౯

క. వ్యతిరేకదృష్టి సాంఖ్య, స్థితి యన నొప్పారు విగతదేహత్రయసం
గతభావయుక్తదృష్టిని,వ్యతిరేకం బైనచూడ్కి యందురు విబుధుల్.

క. వితతతనుత్రయనిరసన, గతిసంచారంబు లేనికష్టాత్ములకున్
వ్యతిరేకదృష్టి గల్గునె, సతతతపఃప్రముఖవివిధచర్యలచేతన్. ౮౦

వ. శరీరత్రయనిరసనంబును, లయవిక్షేపాభావరూపకం బైనచూపు, సంగపరిత్యాగపూర్వకం బైనయోగంబును, సర్వకర్మఫలపరిత్యాగపూర్వకం బయినసాంఖ్యంబును నగుం గావున లయవిక్షేపంబులఁ బాపున వసరంబున నఖండవైరాగ్యయోగజ్ఞానంబులు సంభవించు. ౮౧

శా. సారం బున్నది వోలెఁ జెన్నగుప్రపంచం బింతమాత్రంబె ని
స్సారం బెన్నఁగ బ్రహ్మ సత్య మనువిశ్వాసంబు వాటించుచున్
ధీరత్వంబు జితేంద్రియత్వము సుబుద్ధిత్వంబు నార్జించుచే
వైరాగ్యం బన నొప్పు సర్వసమభావస్ఫూర్తి సొంపొందినన్. ౮౨

శా. ధీరాత్మా యసదాదిభౌతికవిజాతీయోరుదేహోద్వయాం
తారవ్యాపితసంగము న్విడి యసంగజ్ఞప్తిచేఁ దన్నుఁ దా
రారజ్జద్యుతిఁ జూచుచూ పెనఁగి విభ్రాజిల్లఁగాఁ జేయుచున్
సారోదారవివేకపూర్వ మగుచున్ జ్ఞానంబు సెప్పంబడున్. ౮౩

వ. ఇది సాంఖ్యదృష్టి యనంబడు నెండియుఁ బూర్ణనిష్ఠయు వ్యతిరేకంబనం దనరు నింద్రియనిగ్రహంబున నన్యం బైనదేహేంద్రియాది సంగంబును జూడ నొల్లని యసంగదృష్టి నిజప్రేమరసంబు గోచరింప నాత్యంతికప్రేమ నుదయింపంజేయు నిది యనన్యభక్తి యనం బరఁగు.

గీ. ఆత్మయందు లీన మైనమనంబె యా,త్మాకృతిగను జూచు నఖిల
మనిశ, మవనినాథ యదియు యపృథక్సమాధి యో,గం బనంగఁ ద
గు జగంబునందు. ౧౫

వ. కావున. ౧౬

గీ. జ్ఞానవైరాగ్యభక్తియోగంబులకును, దలఁపఁగా నేకభావంబు గలిగి
యుండు, శ్రీసదాచార్యసత్కృపఁ జెందకున్న, నట్టిపద మబ్బ నేర్చు
నే యెట్టులైన. ౧౭

గీ. లలి ననన్యభక్తివిలసితుండగునట్టి, పురుషవర్యునకును భూరివేద,
సారము లగుజ్ఞానవైరాగ్యయోగముల్, తమకుఁదా మెపుట్టితనరునధిప.

వ. దేహాదులయం దనురాగంబు దోఁపనీని దె యనన్యప్రేమ యగు
నది యఖండం బైన నైక్యం బని పలుకుదురు. మఱియు వినుము, జ్ఞాన
వైరాగ్యభక్తియోగంబులు పరస్పరభేదంబులని గురూపదిష్టుండు గాని
పురుషుండు దలంచుఁగాని పరమగురుకటాక్షవీక్షణంబునకుఁ బాత్రం
బయిన పవిత్రచరిత్రునకు నత్తెఱంగు గలుగదు. జ్ఞానంబు లేక యోగ
వైరాగ్యంబులవలనను, యోగంబు లేక జ్ఞానవైరాగ్యంబులవలనను,
వైరాగ్యంబు లేక తదితరద్వయంబులవలనను, బరంబు సిద్ధింప దీయర్థం
బుపనిషత్ప్రసిద్ధం బని చెప్పిన నప్పూర్వార్థయుం బిట్లనియె. ౧౮

తరల. గురుజనోత్తము లొకనుందునఁ గొంద ఱుత్తమపూరుషుల్
వరుస నాత్మపరైక్యదృష్టివిలాసలాలసులై కడు
న్నిరతముం జెలువారుచుందురు నిత్యహర్షముతోడ న
త్తఱి నహంబ్రహ్మాస్మి యనుశ్రుతి తథ్యమై వెలయుంగదా.

క. ఒకకొందఱు రేచకపూ,రకకుంభకగతుల ననుచి లయహఠఘనయో
గకలితనత్తను లగుచుం, సకలవివిధసంగదూరచతురత్వమునన్.

క. ధరఁ గొందఱు వైరాగ్య,స్ఫురణన్ బహుదారమిత్రపుత్రాదులు ను
స్థిరమతిదిగనాడి యనం,తరమునఁ గడు సన్న్యసించెదరు గ్రమ మొప్పన్.

క. గురువర యాయిరువురకున్, గర మొప్పెడు మోక్షలక్ష్మి కలదో లేదో
కరుణాస్వభావమున నా, కెఱిఁగింపుఁ డటన్న నాతఁ డిట్లని పలికెన్.

సీ. అవనీశ నీవు నన్నడిగినయిరువుర కాజన్మమున మోక్ష మబ్బ దది
యు, నెట్లన్నఁ జెప్పెద నెలమి శృణ్వంతోపి బహవో యనెడుశ్రుతి
పలుక వినవె, యటు గావున నఖండ మైతగుజీవాత్మపరమాత్మ కవి
చారభావనంబు, దవిలిన నేమి సత్త్వవిలక్షణం బైనసాంఖ్యదృష్టిని
నజస్రంబు నాశ్ర,

గీ. యించువారు గా రుదంచితవైరాగ్య, యోగవిలసనంబు లొప్పకుం
డు, టను నచిరము గాఁగ ఘనతరకైవల్య, సంపదలను బొందఁ జా
లకుండ్రు. ౬౮

క. ఘనహఠయోగపరాయణ,జనులకు మోక్షంబు లేదు సత్యంబుగన,
మ్మనుజుల తెఱంగు మఱియును,వినిపించెద సాదరముగ వినుమనరేంద్రా.

సీ. నానావిధశ్రమానూను లగుచు సకలేంద్రియంబుల నిగ్రహించు
వారు, నభ్యంజనస్నాన మాదిగాఁగలయవి ప్రీతిసేయక దలఁ జెం
చువారు,గజిబిజలేనిచొక్కపు నెలవులయందుమానవ్రతాన్వితులైన
వారు,కృష్ణాజినాంబరకేవలకుశకల్పితాసనములయందు నలరువారు,

గీ. నమరయానము పితృయాణమనఁగసూర్య, నాడి నాఁ జంద్రనాడి
యనాఁగఁ బరఁగి, పింగళయు నిడ యనురెండుపేళ్లుగలుగు, సరణు
లెప్పుడు సవ్యాపసవ్యములుగ. ౬౯

వ. పూరకకుంభకరేచకంబులచేతం బ్రాణాయామంబు సేయువారును దేహబుద్ధీంద్రియాదికం బయినదృశ్యంబు నాత్మదృష్టి నీక్షించువారును, లవణాదికంబులగు రసంబులు చవి చూడక పంచదార, పాలు, తేనియ, బెల్లంబు, మొదలయిన మధురపదార్థంబులు, లఘుమాత్రంబుగా భుజియించుచు నొడళ్లు గృశియింపం జేయువారును, బ్రాణంబులు బిగఁబట్టి యిట్టట్టు మెదలనీనివారును, హఠయోగు లనం బరఁగుదురు. వారికి నణిమాద్యష్టైశ్వర్యంబులు సిద్ధించిన సిద్ధించుంగాని, పరమపదంబు రయంబుగాఁ గలుగ దట్టిపురుషులకుఁ బూర్వోక్తప్రకారంబయిన సమీరధారణంబున మనోలయంబు గాకుండు నది యెట్లనిన.

మ. తవర ల్పండితు లైనవారలు విమూఢాః కర్తు మిత్యాదియై
భువిలో నొప్పుస్మృతి సూచింప వినమే భూనాథ సద్యఃఫున

ర్భవరాహిత్యసముజ్జ్వలత్పదముఁ గూర్పం జాల దష్టాటచే
త విరాగత్వము లేదు జ్ఞానమును మిథ్యారూపమై యుండుటఁ. ౯౮

గీ. బయల నెయ్యది వినువంగఁబడునొ దాని,తలఁచితలఁచి కృశింతురు
తలఁపుమఱపు, నడఁగకయె యుండు నెప్పు డట్టిన సాక్షి, సిద్ధిఁ బొం
దుదు రెచటఁ బ్రసిద్ధు లగుచు. ౯౯

వ. ఇంక సన్న్యసించినవారి తెఱంగు వినుము. శరీరసంరక్షణా ర్థంబు భిక్షాన్నంబుఁ బుట్టించుకొనుట, కట్టిట్టు దిట్టతనంబునఁ దిరుగు చు నయ్యన్నంబు నారగించి పరితృప్తు లగుచు బ్రతుకుటయె ఫలంబు, జ్ఞానయోగంబులు లేక శుష్కవైరాగ్యంబుగల నడమంత్రపుసన్న్యాసు లకుఁ బరతత్త్వానుభవప్రాప్తి దొరఁకొనునే, దొరకలువనెచ్చెలి, మనో వాక్కుల కగోచరం బైనయీయర్థంబు, పరమార్థపరాయణుండవు, నన న్యప్రియభక్తుండవు గావున నీకెఱింగింపనలసె మఱియు వినుము. జ్ఞాన వైరాగ్యంబులు గలకొందఱికి యోగంబును, యోగవైరాగ్యంబులు గలకొందఱికి జ్ఞానంబును, జ్ఞానయోగంబులుగల కొందఱికి వైరా గ్యంబును లేకుండు. ౧౦౦

సీ. అట్టివారికి మోక్ష మబ్బదు యోగాదికత్రయంబందు నొక్కటియు
లేమిఁ, బూర్ణతత్త్వదశావిభూతి నొందఁగఁ జాల రాచార్యకృప
వచ్చినపుడ జ్ఞాన, వైరాగ్యయోగమ్ము లేరు నయత్నంబుగా నూటి
కొకఁడైనఁ గలఁడె యట్టి, పురుషుఁ డీయర్థంబు బోధించు వేదశా
స్త్రేతిహాసపురాణజాతములును,

గీ. జ్ఞానియైనవాఁడు గర్మంబులందు బ్రహ్మంబు దానియందు నదియె
చూచు, మఱియుఁ బరమతత్త్వమార్గంబుఁ జూపట్టఁ, జెప్పుదు విను
మని వసిష్ఠుఁ డనియె. ౧౦౧

సీ. భువి లయవిక్షేపపూర్వకం బగుశరీరత్రితయంబు గర్మ మనఁదనరు,
నయ్యకర్మంబు దేహత్రయమునకును బరుఁ డయి యలరారు ప్రత్య
గాత్మ, కర్మంబుచేత నకర్మంబు దానిచే నదియును జూడరా దం
డ్రు బుధులు, నందున శాస్త్రజన్యం బైనజ్ఞానంబు గడు ప్రమా
ణంబుగాఁ గలిగియుండుఁ,

గీ. గాని ప్రత్యక్షమార్గంబు గాదు స్వామి, భవసుఖాకరమును గాదు
పార్థివేంద్ర, యాత్మపరసువిచారాఢ్యుఁ డగుచు నేన, సర్వసాక్షి
నటంచు నిశ్చయము పేర్మి. ౧౦౨

వ. వెలుంగునతండు గర్మంబుఁ గనుంగొనునె మఱియును. ౧౦౩

గీ దృశ్యగాపముగుచుదీపించుచునుపాధి, యనెడుకర్మజాలమతిశయంబు
గా నిరీక్ష సేయఁ గలిగినచూప యు,పాధిదృష్టి యనఁగ బరఁగునధిప.

సీ. అసఘ శరీరత్రయ మనుకర్మమునందు వ్యతిరేకనిష్ఠ సహార్నిశంబు
నలరు నకర్మంబువలను చూడమిఁ జేసి మహితకర్మాకర్మవిహితసంవి
భాగదర్శనసిద్ధి ప్రాప్తంబు గాదు మహాత్ములు గర్మంబునందు నెపుదు
సదకర్మ మనెడుప్రజ్ఞానంబు నియతితో దేహత్రయనిరాసదీప్తమార్గ

గీ. గతిఁ దనర్చుచు వ్యతిరేకఘనతరైక, దర్శనంబున నొప్పరుఁ దథ్య
ముగను, నరప వ్యతిరేకదృష్టి యనంగ నిదియె, సకలవేదపురాణాది
సమ్మతముగ. ౧౦౫

క. కర్మము శారీరం బగు, ధర్మం బింద్రియసమూహతరళత్వంబుం
గర్మము తద్వ్యవసాయము,కర్మంబు తనుత్రయంబు గర్మంబునృపా.

వ. తనుత్రయనిరసనపూర్వకంబుగాఁ జూచునదియ కర్మదృష్టి గావు
నఁ గర్మాకర్మంబులకు లక్షణాంగీకారంబునఁ బరస్పరవిరోధంబులు లేక
యొకటియం దొకటి నిరీక్షింపఁబడు నది యెట్లనిన. ౧౦౭

క. అరు దగురీతి శరీరో, త్కరకర్మమునం దకర్మఘనదృష్టిని త,
న్నిరసనపూర్వకముగఁగను, పురుషుఁడె యగు నయ్యకర్మభూపవరేణ్యా.

మత్తకోకిల.

ఆసుపుణ్యుఁడు గర్మరూపక మైనసర్వజగంబుఁ బ్ర
జ్ఞాసమన్వితుఁడై కడుం దనకంటె వేఱుగఁ జూడక
న్యాసురంబుగ నెల్లయు స్వనుభావనంబునఁ జూడ దే
వాసురాదికు లెల్లఁ బల్కుదు రవ్వయాహ్వయనిష్ఠగా. ౧౦౯

వ. సూర్యకిరణంబునందు మృగతృష్ణయు,మృగతృష్ణయందు సూర్య
కిరణంబును, విలోకితం బగు చందంబునఁ గర్మాకర్మంబులు పరస్పరసం
భావితంబు లయ్యె, నత్తెఱంగు ననుభవపూర్వకంబుగా నెఱింగినఁ గ
ర్మేతరవిభాగదర్శనసిద్ధి సంభవించు నది వ్యతిరేకాన్వయం బని పెద్దలు
పలుకుదురు. ౧౧౦

సీ. సదసత్తు లనఁబడు జగతిఁ గర్మాకర్మములు హానిఁ దవులక యులరి త

దుభ, యంబునకుం దానె యనఁగాళ మగుచుఁ జిత్ప్రకృతి యొప్పు
చునుండు భానుఁ డతని, భానువువలెఁ జిత్తు ప్రకృతి యగుం దాదృ
శానుభవప్రాప్త మానవుండు,జను నపృథక్సమాధినియతుఁ డన వాఁ
డు వివిధకర్మములు గావింపకున్నఁ,

గీ. తేసినాతఁడె యగు సుప్రసిద్ధముగను, బ్రకటముగ నింక సప్తభూమి
కల తెఱఁగు, నెఱుఁగఁజెప్పెద వినుము మహీశతిలక, తద్దశావైభవ
ప్రాప్తిఁదనరఁగలవు. ౧౧౧

గీ మొదటివైనమూఁడు భూమికల్బహిరంగ, సాధనము లనం బ్రశస్త
ము లగు, ధరణినాథ వినుము తక్కిన నాల్గంత, రంగసాధనము ల
నంగ వలయు. ౧౧౨

సీ. జన్మపరంపరాసంపాదికర్మసంస్కారవగుం డైనజనుఁడు ఘోర
తాపత్రయాదిదుస్తరదుఃఖపూర్వకసంసృతివశమున జన్మమరణ
వృద్ధిక్షయాదిషడ్విధవికారంబులు గలుగుటఁ గలఁగిన తలఁపు గలిగి
ఇహలోకసౌఖ్యంబు లెన్నఁగాదబ్బర లమ్మిఁదినుఖములునట్టివ యగు

గీ. నఖిలవిషయజాత మవిష్యహాదుఃఖంబు, గాఁగ నిట్లు మనసు గంద
నిచ్చి, యెద్ది బంధ మనఁగ నెద్ది మోక్షం బన, నెద్ది దమము నాఁ
గ నెవఁడ నేను. ౧౧౩

క. ఎందుండి యిందువచ్చితి, నెందేఁగెదనింక మఱల నెట్లు మెలఁగెద,
న్నెందున జన్మించితి నీ,పొందులకుంగారణంబు పొడవెయ్యదియో.

సీ. మోహ మనా నెద్ది దేహ మనా నెద్ది గుణము లనా నవ్వి గణన
సేయ, మఱలఁ బుట్టువు లేనిపరమపదానంద మేచందమున నాకు
నెనకమెసఁగుఁ, బుణ్యాత్ము లగువారు పొల్తు రేపదమున నాపదంబు
న కెట్లు లరుగు దేను, ననవరతంబు నెమ్మనమున నుడుగక పుట్టు
సంతాపంబు గిట్టు టెట్లు,

గీ. సకలకామములకు సంభవస్థాన మై, యుండుఁ గాని యాత్మ కొండొ
కైన, స్థైర్య మూన దెట్టిసరణియు నిది నన్నుఁ, బ్రోవవయ్య గురుఁ
డ పుణ్యాకరుఁడ. ౧౧౪

గీ. జన్మమరణాదిరహితశాశ్వతసుఖంబు, ననుభవింపంగ నెన్నఁడే నర్హు
డ నగు,వాఁడ నని తల్లడిల్లుచుఁ బరమువేద,శాస్త్రసంశ్రవణాసక్తిస
హితుఁ డగుచు. ౧౧౫

చ. పగలును రేయి యెప్పుడును బాయక పెద్దల నాశ్రయించి స
న్నిగమపురాణశాస్త్రచయనిశ్చితతత్త్వ పరిగ్రహంబునన్
జగతి నుతింపఁ బెంపుఁ గని సద్విహితక్రియ లీశ్వరార్పణం
బుగ నొనరించుచు న్విమలబుద్ధియు సర్వనిషిద్ధదూరుఁడై. ౧౧౭

వ. శ్వాసనిమిషంబు లనేకకల్పంబులుగాఁ జింతించుచు సుజనమనోహరుం డయినపురుషునకుఁ బరమపురుషునియనుగ్రహంబున గాఢంబైన వైరాగ్యంబు తనకుఁ దాన తోఁచునంత ముముక్షుం డగు నది ప్రథమభూమికాభ్యాసపరుం డైనవాని తెఱం గింక ద్వితీయభూమికాపురుషలక్షణం బెఱింగించెద వినుము. ౧౧౮

సీ. గాఢవైరాగ్యంబు ఘనతరాంతర్వాసిసాంగత్యనిరతియు న్శాస్త్ర
సుశ్రు,శస్త్రార్థసంతతశ్రవణంబు మననిదిధ్యాసనంబులు బుద్ధ్యమలిన,
భావంబు నాచార్యపాదసేవనమును నాత్మవిచారమహాభిలాష,మును
సముత్పన్నసాధనచతుష్టయము సద్విచారాత్యంత చాతురియును,

గీ. గలిగిన ద్వితీయభూమిక యలరుపురుష, వర్యుగా నుతియింతురు
వాని బుధులు, మఱియును దృతీయభూమికామార్గ మెఱుఁగఁ,బలు
కుదు నరేంద్ర వినుము నిశ్చలుఁడ వగుచు. ౧౧౯

క. నైరాగ్యంబునుద త్త్వవి,చారంబును గురువరేణ్యసత్కరుణయు నెం
తే రమణీయంబులుగా,దూరితవిషయత్వయు క్తిఁతోఁ దనరుఁగదన్,

వ. మఱియుం చనయందు వివిధకల్పనంబులులేక నిర్వికల్పసమాధినిష్ఠుండునుంబోలె వెలుంగుమాత్రంబె కాని,నిలుకడగలవాఁడు గాకుండు నది యెట్లనిన. ౧౨౧

గీ. కొంతసేపు మనసు గుదియించి యుండియు, మగుడ వృత్తు లుదయ
మగుటఁ జేసి, దేహబుద్ధిచేతఁ దివిరి జగద్వ్యవ,హారమునకు వచ్చు
నప్పుడపుడు. ౧౨౨

వ. ఇట్టినరుండు తృతీయభూమికావిలాసపరుం డని చెప్పంబడియె. నిమ్మూఁడు భూమికలు బహిరంగసాధనంబు లగు నింక నంతరంగసాధనంబుల కాదియైననాల్గవభూమికం బ్రాపించు పురుషుని తెఱంగెఱింగింతు వినుము. ౧౨౩

సీ. వైరాగ్యమును సద్విచారంబు గురుకృప యార్జించి మిక్కిలి యా
త్మనిష్ఠ,నానాఁటి కభ్యాసమానితుం డయి పెంపు సలుపుచు విషయ

వాంఛల నడంచి, యఖిలాత్మకుండు శుద్ధాంతరంగుండునై తనరి
సమస్తవాసనలఁగాల్చి, స్వప్నసమంబుగా సకలప్రపంచంబుఁ దలఁ
చుచుఁ దన కన్య మైనయట్టి,

గీ. వానియందు రమింపక తానఖండ,భావమున నొప్పునేని యప్పరమ
కీర్తి, నాలుగవభూమికం గలలీల మించు, వానిగాఁ బల్కుదురు
బుధవర్యు లధిప. ౧౨౪

వ. ఇంకఁ బంచమభూమికాపురుషలక్షణంబు వినుము. ౧౨౫

చ. గురుకృప యాత్మనిష్ఠయును గోర్కులు సేయమి సద్విచారభా
సురతయుఁ గల్గి యన్యమయి మాడ్కికి గోచర మౌన దెల్ల న
క్కఱ గొనరాదు నీనికయి కాంక్షలు సేయుట జన్మమృత్యువుల్
గర మవిలంఘ్యరూపములుగా ననుఁ జెందుచునుండె నక్కటా.

క. జ్ఞానాగ్నిచేతఁ గర్మవి,తానంబు దహించి దృశ్యతతి మిగ్రింగి సదా
నూనాభ్యాసపరత్వము,చే నెగడిన నిత్యపదముఁ జెంది సుఖింతున్.

వ. అని యత్తెఱంగున. ౧౨౮

సీ. నిర్వికల్పసమాధినిష్ఠుఁడై రాత్రి యుంబగలును సుప్తునిపగిది యోగ
నిద్రానుభవమున నెఱిఁ బ్రకాశించుచుఁ దొంటివాసనలఁ దోఁత్తోఁడఁ
దోఁచ, నీక మనంబునఁ బ్రాకటముగ నన్య మగుజగద్విలసన మా
త్మయందుఁ, గలుగమిఁజేసి నిక్కముగా స్వరూపదర్శనసిద్ధిఁ బొంది
నిస్సంశయముగ,

గీ. రెప్పపాటుమాత్ర మెప్పుడును సమాధిఁ, జలన మొందనీఁడు సర్వ
గతులఁ, గలితషష్ఠభూమికావిలాసుం డగు, ఘనునిత్తెఱఁగు మఱి
యు వినుము జనక. ౧౨౯

క. గురుకరుణాయు వైరాగ్యము, నిగతంబును సద్విచారనియమాదికము
ల్పరిపూర్ణములై తనరినఁ, దఱుఁగున్ దేహంబు జగము తా నను
భ్రాంతుల్. ౧౩౦

వ. ఇత్తెఱంగున నెల్లభ్రాంతు లుడిగిన నిర్హేతుకంబుగాఁ బ్రేమ
లక్షణ యగుభక్తి నవలంబించి ముక్తుం డయి నిద్రించువాడుఁబోలెఁ
బ్రపంచంబు మఱచి నిత్యతృప్తుండును, ద్వైతాద్వైతభావశూన్యుండు
నునై నిరంతరం బేకరీతిగాఁ బ్రకాశించు నింక సప్తమభూమికాభ్యాస
పరాయణుం డగువాని నభివర్ణింతు నాకర్ణింపుము. ౧౩౧

గీ. ఆత్మసంధాననిరతుఁడై యాత్మభిన్న, మైన యెల్లయు మఱచియు నమ్మఱపును, బాపి నిత్యసుఖుండు వ్యాపారరహితుఁ,డై ప్రదీపించు నొక్కఁడె యైయె నృపాల. ౧౩౨

ఆ. మంచివాఁడు వెఱ్ఱిమూసిసి యెడ్డెవాఁ,డంద్రు మూర్ఖచిత్తు లైన వారంద్రు, వానిఁజూచి పిండ్రు బంధువు లావేంద్రు శా,త్రవు లటంచు నెపుడుఁ దలఁపఁ డతఁడు. ౧౩౩

క. మానం బవమానంబును, దానును దృశ్యంబులేక తనరుఁ బరస్వ, ధీనతనుండై సుదిరా, పానపరుఁడువోలెఁ జూడఁబడు భూమీశా.

వ. మఱియు యోగనిద్రావైభవంబు గలవాఁడయ్యు నిద్రవోవువాఁడునుంబోలె నొప్పుచు సహజామనస్కరాజయోగసమాధిసంప్రాప్తమహానందం బనుభవించుచు నీశ్వరభక్తిపరాయణుండును సర్వసముండును నిత్యముక్తుండునునై పిశాచంబుచందంబున బాలునిపోల్కి మత్తునితెఱంగునం దోఁచు ననిచెప్పి యప్పార్థివునకు నప్పరమమునీంద్రుం డిట్లనియె ౧౩౫

గీ. ఘటమువోయినఁ దద్ఘటాకాశ మెట్లు, లస్మహాకాశమందున నడఁగునట్లు, చెలఁగు వి దేహకైవల్య సిద్ధి గలిగి, యమ్మహాపురుషుండు సుహానుభావ. ౧౩౬

వ. అని సప్తభూమికాపురుషలక్షణం బెఱింగించె నిట్లు రాజయోగప్రకారం బెల్లను విని మహోల్లాసంబున నృపతిల్లజుం డుల్లోకమహిమసాంద్రుం డగు నమ్మునీంద్రునితో నిట్లనియె. మహాత్మా పరబ్రహ్మం బను వస్తువు నిశ్శబ్దంబు గదా మఱియును. ౧౩౭

సీ. పూర్ణాదితనన్యంబు పూర్ణంబు నిర్వికల్పం బఖండము నిరుపద్రవంబు, స్వప్రకాశంబును సగుణనిర్గుణభావ, రహిత మూర్ధ్వంబు నిరంజనంబు, సర్వగతం బధిష్ఠాన మహాధార, మపిసదాశ్రితంబు నద్వయంబు, నిర్విశేషంబును నిరుపమానంబు స,ర్వాతీత మభవంబు నవ్యయంబు,

ఆ. హేతుదృష్టాంతవర్జిత మై తనర్చు, పరమపరమాత్మయందుఁ బ్రసంచనిచయ, మునయ మగుటకు హేతు వె య్యది యెఱుంగఁ,జెప్పవే యనుటయు నవ్వసిష్ఠుఁ డనియె. ౧౩౮

గీ. ఈరహస్యంబు ము న్నెవ్వ రివ్విధమున, నడుగలే దిల నీవ ముఖ్యాధి

కారి, యగుటఁ బ్రశ్నంబుచేసి నన్నడిగితి వింక, దానిమార్గంబు సెప్పె
దఁ దవిలి వినుము. ౧౩౯

వ. పరబ్రహ్మం బను హేతువునందుఁ బ్రపంచం బను హేతువు గ
లుగ దదిగావున హేతు వనియెడు ప్రపంచంబు లేకుండునదియు గోచరిం
చుచుండుటం జేసి యెబ్భంగి నుదయంబయ్యె నని యడిగెదేని యారహ
స్యంబు భగవదంతరంగు లెఱుంగుదు రిది శ్రవణంబు సేయుమాత్రం
బునఁ బ్రపంచాతీతుండ వగుదు వని యిట్లనిరి. ౧౪౦

సీ. వేదజాలమునకు విషయభూతంబైన, పరమరహస్యంబు పరఁగు నా
త్మ, నెంచి యీసర్వప్రపంచ మధ్యారోప, ణంబుగా యోజింప
నదియుఁ గాదు, పరిణామము గాదు భ్రమయును గాదు వికారం
బునుం గాదు గా దదెట్టి, వస్తువునందు నవస్తు వారోపించు, టదియు
నధ్యారోప మనఁగఁబడును,

ఆ. ధరణినాథ యట్టి తెఱఁగు సెప్పెద నది,యుంబు వలదు దాని యం
దు నదియు, నెట్లు దోఁచుచున్న సిదియు సత్యముగాదు,వినుము శ్రద్ధ
గలిగి వినుమవ్యయ ౧౪౧

గీ. రజ్జువందున సర్పసర్పంబు తోఁచె, నుందు రజతంబు స్థాణువునందుఁ
బురుషుఁ, డంబరంబున నీలపీతాదు లట్లు, వస్తువందు నవస్తు ప్రశస్తి
గలిగె. ౧౪౨

వ. ఇవ్విధంబున. ౧౪౩

క. జననాథ పరబ్రహ్మం, బనువస్తువునం దవస్తు వనాది యైము వోఁ
చినదని చెప్పఁగరా దెట్లనిన నాస్వానుభవమునకు నందదు గదిలేన్.

క. వస్తు వనం బరికింపఁ బ్రశస్తముగా స్వప్రకాశమహితాద్వయుఁడు లో
క స్తవనీయచరిత్ర యవస్తువనం దిమిరమగు ను మదున దలిర్పన్ ౧౪౫

వ. ప్రకాశంబు గలిగినచోటఁ జీఁకటి గలుగ నేరదు గావున స్వానుభవం
బునకు సంభవంబు గాదు మఱియును. ౧౪౬

సీ. రజ్జువునందు సర్పభ్రాంతి గలయట్లు, వస్తువునందు నవస్తువిలస
నంబు గలుగదు సర్పంబని యెందాఁకఁ, దలఁచు నందాఁక నాత్రా
డు పాము, వలెనుండు నంతటఁ జెలువగా దది త్రాడె, యగు దాని
కారణం బయ్యె బోధ, మద్వైతంబగున నవి ద్యాకాలమందునఁ జెడు
పోల్కి నియ్యాత్మ సంప్రతీయ,

ఆ. మానుఁ జగుటవలనఁ బూని యధ్యారోప, ణంబు నొప్పవలసె నర
వరేణ్య, మఱచినప్పు డాత్మ నుఱుపు గానేర్చునే, యెఱుఁగునమయ
మందు నెఱుక యగునె. ౧౪౭

క. నే ననునవసరమున సభి,మానము గలఁవాడె యాత్మ మానవవర నేఁ
గానను సమయంబున దాఁ,గాని తెఱఁగు గల్గువాఁడె కావున నరయన్.

క. నే ననెడు తెలివిగున నేఁ, గా ననునది యును దదుభయకార్యంబు
లకుం, దా నంటనికారణమై, మానితమగుఁ జిత్ప్రకృతియ మాను
పచర్యా ౧౪౮

క. కావున నధ్యారోపణ, మేవిధమునఁ జెప్పఁబడిన దింతయు వినుత
త్వావిష్కృతు లైనపండితు, లావేదము లట్లచెప్పు నంటేని నృపా.

చ. ఘనమతి యైనశిష్యునకు గట్టిగఁ దేటపడంగఁ జెప్పి తా
ననుభవమందుఁ జూపఁదగు నంతియకాక ప్రబంధరూపభా
షణములు సల్పఁగాఁ దరమె సజ్జనమాన్యుఁడు గానిహాని కీ
యనుభవరూపసంశ్రవణ మాత్మకుఁ బట్టునె ప్రీతిపూర్వమై. ౧౫౧

క. బాలుండో గిరముంగొనఁ,జాలునె యటుగానఁ దత్త్వశాస్త్రంబులు వే
వేలు రచియించె విద్వ, జ్జాలం బజ్ఞులనుగాంప చతురత మెఱయన్.

క. జనకా పూర్వశ్రవణము, వినిపించితి నీకు వేద విహితము విద్వ
జ్జనకథిత మగు తెఱంగున, ననుపమపుణ్యాధికారివై యొప్పుటచేన్.

క. కావున నధ్యారోపము,గా విను మది పలుకు వలను గాదు భ్రమముగా
భావించెద నని చూచిన,నావిధమునకు న్విరోధ మనలోక్య మగున్.

గీ. బ్రహ్మమందున భ్రమమునకుఁ గారణము లేదు, స్థానమును లే దఖండవి
జ్ఞానరూప, మైనపరవస్తు వందుని యఖిలజగముఁ, బుట్టునే యది గా
వున భూతలేశ. ౧౫౫

ఉ. దీనివికారముంచు గణుతించెదనంచుఁ దలంచిన న్నహీ
జాని వికారశూన్యమును సత్యము శుద్ధము నైనయాత్మ యం
దీనిఖిలంబు దృష్టమగు నే పరిణామముగాఁగ నెంచినన్
దానికి సుప్రసిద్ధము గదా యవిరోధము లేమి యెట్లనన్. ౧౫౬

అ. మన్ను కుండ లైన మాడ్కి బంగారంబు, భూషణంబు లైన పోల్కి
నూలు, పటము లైనరీతి బ్రహ్మంబు జగములు, గాఁగఁ గారణంబు
కానఁబడదు. ౧౫౭

క. స్వాప్నములు వేఱ్వేఱనను స్వప్నమ్మొకటియె యైనభంగి మహితా
ధిష్ఠానమ్మున నద్వైతైక్యమునకు,నమ్మేయిఁ బరిణామమంచు ననియె
నిగమముల్. ౧౫౮

సీ. వసుధాతలేంద్ర "సువర్ణమేకంబహు, భూషణాని" యటంచుఁ బో
ల్చువేద, పద మట్టిదైనను పాధిదృష్టిని బహు, కర్మవైచిత్ర్యసం
పన్న మగుట, విశ్వంబు వేర్వేఱు విధములఁ గలిగినఁ,గలుగని మాన్మ
త్మయొక్కండె యనుచు, సర్వసమానదర్శనముఁ జూపఁగఁ దలెనని
చెప్పఁగాక వేదాళి వివిధ.

గీ. రీతులని చెప్పనే మూఢదృష్టిచేతఁ, గర్మవైచిత్ర్యముఁ బలుగతు
ల నాత్మ, వెలసె నని తోఁచుజ్ఞానంబు గలిగెనేని, యేక మగుటను
బరిణామ మింతెకాదు. ౧౫౯

ఆ ఎల్లవేదములు ననేకవిధంబుఁ, బలికినప్పటికిఁ బ్రపంచనిర్ణ
యంబు దెలియ రీరహస్యంబు బ్రహ్మనిష్ఠునకు నెఱుఁగ నచ్చు
నురుచిరముగ. ౧౬౦

ఆ. బ్రహ్మనిష్ఠుఁడైన పండితాగ్రణి వేదములకతీత మగుచు నలరుప
దముఁ, గాంచి వెలయువాఁడు గావునను బ్రపంచ,నుర్మమెల్ల నతఁడు
మది నెఱుంగు. ౧౬౧

సీ. ఆత్మయందుఁ బ్రపంచ మగుటకు హేతువు నాదెవ వినుము తానైన
బ్రహ్మ, మందునఁ దన్నుఁ దా నవలోకనము సేయు నది దప్పుటయె
మఱ పనఁగఁ దనరు, నజ్ఞాన మిదియె త్రాపనఁబడువిపరీత కల్పనపా
మని కలుగుభ్రాంతి, యజ్ఞభావము లేక యత్తెఱఁగైనఁ బ్రపంచంబు
దోఁపదు పార్థివేంద్ర,

ఆ. యట్లుగాన రజ్జు వయ్యెడ దృష్టాంతంబు, బ్రహ్మమునకు నీప్రపంచ
మునకుఁ, దెలియ సర్పమయ్యె దృష్టాంత మిది గోచ,రించు గురుని
కరుణ నంచితముగ. ౧౬౨

క. మును లజ్ఞానాంకురమని, వినుతింతురు దేని నట్టి విక్షేపమువ
ల్లను బిండబ్రహ్మాండము, లనయము జనియించు ననుదు నతఁ డిట్ల
నియెన్. ౧౬౩

గీ. తాన పరమేశ్వరుండు గదా మునీంద్ర, స్మృతినిఁ దప్పినవా రెవ్వ
రతులకరుణ చేతఁ జెప్పవె యనిన వసిష్ఠవాని, చంద్రుఁ డిట్లనె ధా
త్రీశచంద్రుతోడ. ౧౬౪

క. ఈరీతిఁ బ్రశ్నములను వి,చారింపక చేయఁదగునె జనవర విపరీ
తాగ్రహి గాదె యిది నీ,నేరుపు మెఱయంగ వినుము నే వచియింతున్.

క. మాయామయ గుణసంసృతి, మాయించు ప్రయత్నమందు మతి
గల్గు జగ, ద్ధేయునకు గురునికృప నిర, పాయయశా తనకుఁ దాన
ప్రాప్తము గాదే. ౧౬౬

సీ. అట్టియాచార్యకృ పాతిశయంబున నతిగోప్యమైనయ య్యర్థమెఱుఁగ
నగు స్వానుభవమందు నఖిలవిలక్షణం బయినప్రజ్ఞానంబు నందుదాని
స్ఫురణ కారణమగుఁ బూర్వోక్తములునైన దృష్టాంతములను విస్ప
ష్టమె యగు, నది చిదాదిత్యచిదంశప్రకారంబు గాన నుభయమం
దుఁ గనుము దీనిఁ,

ఆ. దన్నుఁ దాను జూచు చెన్నుదప్పుట కన, న్యంబు ప్రీతిపూర్వ మైన
శ్రద్ధ, లేనిదోషమే య హీనహేతువ యగు, నిశ్చయమ్ము నుమ్ము
నృపలలామ. ౧౬౭

వ. నిరీక్షణానుసంధానంబు నిరాలంబమార్గంబు గావున సూక్ష్మం
బైన యన్నేలవు నిరవయవంబయినచూడ్కి యగుట మఱపుం గనిపె
ట్టుట దుర్లభం బుత్తముండు దేహాదిసర్వప్రపంచస్ఫురణా నిరసించి వృ
త్తిక్షయపూర్వకంబుగా సూక్ష్మస్థానంబుఁ గాంచు. ౧౬౮

గీ. అత్తెఱంగునఁ జూడంగ ననవలంబ,నంబు గాకున్న చూపు మనంబు
దొలఁగు, నదియ స్మృతిదప్పుటయు మఱి యనఁ బ్రపంచ, మనఁగ
నజ్ఞానము తనుత్రయం బనంగ. ౧౬౯

క. మఱియు నవస్థాత్రయ మనఁ, బరఁగున్నిష్కారణమగు బ్రహ్మంబున
నె, త్తెఱఁగునఁ గారణజగదు, త్కరమయ్యెఁ దాని కదియె కారణ
మనఘా. ౧౭౦

వ. అధిష్ఠానంబునం దదీయస్ఫురణంబు గాలత్రయంబునం గలుగక
మృగతృష్ణయుంబోలెఁ బ్రతీయమానంబగుఁ బ్రపంచంబు మూఢదృ
ష్టిచేత నాచరింపంబడు గురునికరుణాతిశయంబునఁ బ్రజ్ఞానదృష్టిచేతఁ
బ్రపంచంబు నష్టంబయిన. ౧౭౧

క. ఎక్కడఁ జూడఁగఁ బోయిన, నక్కడ సంసృష్ట మగుఁజిదాకాశంబే
నిక్కము నిరుపాధిక మగు, చొక్కపుచూడ్కిని జగంబు చూడం
బడునే. ౧౭౨

వ. అని మునిచంద్రుం డిట్లనియె ౧౭౩

ఉ. స్వానుభవైకవేద్య మిది యోగనుదుర్లభ మట్టిదైనపూ
ర్ణానుభవంబు గల్గినమహాత్ముఁ డొకానొకఁ డుండునయ్య పె
క్కైనజనంబులోపల మహానుతియై పొగడొందువానికిన్
దీని నెఱుంగవచ్చుఁ గడుఁ దెల్లముగా శ్రుతు లిట్లు చెప్పెడున్. ౧౭౪

వ. నీవు పూర్ణాధికారి వగుటంజేసి నీకొఱ కెల్లయు నుపన్యసించితి నీయర్థంబు ననుభవంబు గలమహాత్ములు మానక్రియాలంపటు లగుచు నిరుత్తరులగుదు రనుభవజ్ఞులు గానిమానవులు సంశయాపన్నమానసులగుచుఁ గుశంకాయుక్తులకుఁ జొత్తు రిత్తెఱం గుపనిషద్బోధితంబు సిద్ధాంతంబని వెండియు మునిచంద్రుండు రాజచంద్రునితో నిట్లనియె.

క. జీవుల కుపభోగార్థము, గా వెలయు ననాత్మసృష్టిఁ గావించెను లీ
లావిభవంబున నీశ్వరుఁ, డావిధ మెఱిఁగింతు వినుమ యవనీనాథా.

ఆ. అరయ నీశ్వరాఖ్యఁబరఁగించుమాయక, భిన్నమై వెలుంగు బీజము
నను, శబ్దగుణక మగుచు సర్వసంపూర్ణమౌ, గగన ముద్భవించెఁ గ
లుషదూర. ౧౭౫

వ. తదాకాశావచ్ఛిన్నచైతన్యంబువలన స్పర్శగుణకానిలంబు ననిలావచ్ఛిన్నచైతన్యంబువలన రూపగుణకానలంబును దదనలావచ్ఛిన్నచైతన్యంబువలన రసగుణకసలిలంబును దదవచ్ఛిన్నచైతన్యంబువలన గంధగుణకపృథివియు ననియెడు సూక్ష్మభూతంబులం బంచీకృతంబులై యుద్భవంబయ్యె. ౧౭౬

సీ. పార్థివోత్తమ భూతపంచకప్రత్యేకములగు సత్త్వాంశలవలన దిక్స
మీరార్కవరుణాశ్వినీరూపకాధిదైవతములు గలిగి భాస్వరములైన
శ్రోత్రంబు త్వక్కు చక్షువు జిహ్వ ఘ్రాణంబు లనియెడు జ్ఞానేంద్రి
యంబులైదు, మఱియుఁ దత్సత్త్వసమష్టిచే విధుబృహస్పతి శివక్షే
త్రజ్ఞ సంయుతముగఁ,

గీ. గలితమానసబుద్ధ్యహంకారచిత్త,ము లనఁ దనరారు విషయసమ్మి
ళితములయి, సలలితాంతఃకరణచతుష్టయముగల్గె, మఱియుఁ జెప్పె
ద విను వాని మహిమలెల్ల. ౧౭౭

వ. ప్రత్యేకంబయిన గగనాదిభూతపంచకరాజసాంశంబువలన వహ్నీంద్రోపేంద్రమృత్యుప్రజాపతి రూపదేవతాసమన్వితంబయిన వాక్పా

ణిపాదపాయూపస్థ లనియెడుకర్మేంద్రియపంచకంబును దద్రజస్సము
ష్టివలనఁ బ్రాణాదిపంచకంబు జనియించె. ౧౮౦

సీ. నరనాథ పంచతన్మాత్రల తామసాంశంబుచే మిగిలిన జడము లాద
వెఁ, బంచీకృతంబులై భాగమేళనమున స్థూలంబు లయ్యెఁ బ్రస్ఫు
టముగాఁగ, దానిమార్గంబు బోధంబు సేసెద విను మొక్కొకభూ
తంబు నొనర రెండు, భాగముల్గాఁగ విభజనఁ గావించియుఁ దొలు
భాగమునందు మిగిలిననాల్గు,

గీ. భూతముల నాల్గుభాగము లాతతముగు, జీవసృష్టిసహాయంబు చేత
నీశ్వరుండు గూర్పంగ నంత నిగూఢముగను, స్థూలభూతంబులై
యొప్పు సొబగు మెఱసి. ౧౮౧

వ. మఱియుఁ బంచీకృతప్రకారం బెఱింగింతు వినుము. శబ్దగుణకం బైన గగనార్ధభాగంబున స్పర్శరూపరసగంధగుణకం బగు నభస్వత్తేజోజలపృథివ్యంశంబులును స్పర్శగుణకంబయిన సమీరార్ధభాగంబున శబ్దరూపరసగంధగుణకం బగువ్యోమతేజోభువనధరాంశంబులును రూపగుణకంబయిన తేజోర్ధభాగంబున నాకాశవాయువనక్ష్మాంశంబులును రసగుణకంబయిన జీవనార్ధభాగంబున నభశ్శ్వసనధనంజయ సలిలాంశంబులును గంధగుణకంబైన వసుంధరార్ధభాగంబున ననంతఁ ప్రభంజన హుతాశన నీరాంశంబు లివ్విధంబున నేకైకభాగంబులు గూర్చినయన్యోన్యభాగమేళనంబున స్థూలభూతంబులై యుదయించె నీపంచీకృతపంచమహాభూతంబులచే నతల వితల సుతల రసాతల మహాతల తలాతల పాతాళంబు లనియెడు నధోలోకంబులును భూలోక భువర్లోక సువర్లోక మహర్లోక జనోలోక తపోలోక సత్యలోకంబు లనియెడు నూర్ధ్వలోకంబులుం గలిగి బ్రహ్మాండం బన న్వైలసె దానియందు బ్రహ్మాండంబు సృష్టి యగు తెఱంగెఱింగించెద నాకర్ణింపుము. ౧౮౨

సీ. గగనస్థలమునందు గంధర్వనగరాదికము భంగి వాహినీకాంతజల
ము, లందు బుద్బుదతరం గాదులమాడ్కిఁ దై జనునియందున స్వ
ప్న జగముపోల్కి, మిథ్యాస్వరూపమై మెవలు టింతియె కాని తథ్యం
బటంచును దలఁప వలవ, దింద్రజాలంబుగా నెపుడు ముముక్షులు
భావించి బ్రహ్మరూపంబుఁ దెలిసి,

గీ. యనృతమైనప్రపంచంబు నంటకయ ని,రంతరముఁ దేజరిల్లుదు రనిన

సిష్ఠ, ముని నృపాలునితోఁ జెప్పె ననుచు ధర్మ, సుతునితోఁ బల్కె
నన్నదీసూనుఁ డెలమి. ౧౮౩

ఉ. పుష్కరపత్రనేత్ర బహు పుష్కరరత్నసమాన తేజ స
త్పుష్కరజప్యమానశతపుష్కరబాణవిలాస పూర్ణిమా
పుష్కరవైరివక్త్ర కృత పుష్కరసంభవవృద్ధినాశ శ్రీ
పుష్కరమందిరారమణ పుష్కరమిత్రకులప్రదీపకా. ౧౮౪

క. కంధరనీలరుచీ దశ, కంధరఖరధూషణాదికంధగదళనా
కంధరశోభిమణీ శితి, కంధరనుతదివ్యలీల కాంచనచేలా. ౧౮౫

మాలినీవృత్తము.

కలుషవనకుఠారా జ్ఞానిచేతోవిహారా
జలరుహదళనేత్రా జాతరూపాభనేత్రా
బలరిపునుతశీలా భక్తసంతోషలీలా
సలలితబహుకీర్తీ సచ్చిదానందమూర్తీ. ౧౮౬

గద్యము. ఇది శ్రీమదపరోక్షీకృతరామబ్రహ్మగురుచరణారవిందసేవాభినందితహృదయ సదసుల విబుధజనజలనిధిమృగాంక వేంకటజోగితనూజనైజకవితావిలాస విరచితానేకవేదాంతప్రబంధ ప్రధాన ప్రముదిత సీతాకాంత యామునజాల శేషాచలాచలాలేఖరోహిణీకాంత ప్రణీతంబయిన వసిష్ఠజనకసంవాదంబనాఁబరఁగు పరతత్త్వసముద్రంబను వేదాంతప్రబంధంబునందు,

ద్వి తీ యా శ్వా స ము,

ము గి సె ను.

శ్రీ ర స్తు.

# వ సి ష్ఠ జ న క సం వా ద ము.

## తృ తీ యా శ్వా స ము.

క. శ్రీమదఖండవిలాస, స్తోమ విపశ్చిత్సముద్రసోమ కువలయ
శ్యామ మహామునిమానస, ధామ త్రిలోకాభిరామ దశరథరామా.
వ. చిత్తగింపు మత్తరంగిణీకుమారుండు పాండవాగ్రణితో నిట్లనియె
నట్లు వసిష్ఠుండు సెప్పిన నప్పార్థివోత్తముండు మహానందంబున మ
ఱియు నొకానొక ప్రశ్నంబు సేయం దలంచి. ౨
మ. చిరకాలశ్రవణాదిక క్రమములన్ సేవించియుం బెద్ద లీ
శ్వరసాక్షాత్కృతి లేక ఘోరభయకృత్సంసారసంబంధ దు
ర్భరభోగోత్కటపాశబద్ధు లగుట ల్భావింప జ్ఞానంబు భా
స్వరబుద్ధిశ్రవణాదికత్రయముచే సాధ్యంబనం జెల్లునే. ౩
చ. అనుటయు వాసనాప్రళయ ముందక జ్ఞానము పుట్టనేర్చునే
యని నిగమాగమంబులును నత్తెఱఁగు న్నీవు మేను జెప్పెదన్
జనవర యెంతకాలము విచారము సేసిన నాత్మఁగూర్చి న
మ్మనమునఁ బూర్వజన్మకృతమానితకర్మపరంపరార్తుఁడై. ౪
వ. దేహాదివాసనారూపకంబు లయినకామక్రోధలోభనిందావమానగ
ర్వాదికంబు లగు నైహికవాసనలును గర్తృత్వాభినివేశపూర్వ
కంబులయిన పరలోకవాసనలును గలవాఁడగునంతపర్యంతం బెంత
శ్రమసేసిన నాత్మయందుఁ బ్రజ్ఞానస్థైర్యంబు పొడుకొనదు. బుద్ధి
మాంద్యంబును కుతర్కంబును లోనుగాఁ గలయవి గలుగుటవలన
సర్వోత్కృష్టజ్ఞానసాధనంబులు గావు జన్మాంతరవిద్యాప్రాపకంబు లగునని
వైధాత్రుండు ధాత్రీశ్వరునితో నిట్లనియె. ౫
గీ. బుద్ధికుశలతతో నొప్పు పురుషవరుఁడు, గామమును లోభమును మొ
దల్గాఁగఁ గలుగు, వానికిం బ్రతికారంబు లైనతెఱఁగు, లారసి కృ
తార్థుఁ డగు విమలాంతరాత్మ. ౬
క. యుక్తులచేతను బహుశా, స్త్రోక్తులచే నేర్పుచేత నుజ్జ్వలవిద్యా
శక్తబుధసమాగమసం,రక్తులచేఁ బూర్వదోషరాజి నడంచున్. ౭

వ. ఇట్లు దోషనిర్మూలనంబు సేసిన నిర్మలాత్ముని శ్రవణాదు లవిద్యా
మూలచ్ఛేదకంబులయి ప్రత్యగభిన్న బ్రహ్మసాక్షాత్కారంబు సం
భవింపంజేయు మఱియుఁ దద్దోషనివారణకారణం బయిననేర్పు
నేర్పాటుగా నభివర్ణింతు నాకర్ణింపుము. ౮

ఆ. భూరిభోక్తృభోజ్య భోగరూపజగంబు, నరయఁ దాను మిథ్య యగు
చునుండు, నపుడు భోగవిషయమైనకామముచేత, నేల పరితపించె
దీవు మనస. ౯

క. నిరుపమహర్ష సమన్విత, పరిపూర్ణాత్మస్వరూపభావనచేతన్
బరఁగి సుఖింపవె మనసా, తిరముగ దుఃఖములు నిన్ను డీకొనకుండున్.

వ. అని యిట్లు మనంబు నుపలాలించి వివేకదృష్టిచేత విషయంబులను
దద్భోగదర్శనంబుచేత సంకల్పమూలంబులయిన కామంబులను
నిర్మూలంబులు సేయునతండు సంసారపారావారంబుదరిఁ జేరి
సుఖించు వెండియు. ౧౧

మహాస్రగ్ధర.

వినుతస్థూలాంగమందున్ వివిధబహుతరా విర్భవద్వ్యాధిజాలం
బును సూక్ష్మాంగంబునందున్ భువననుతమహా మోహలోభాదులుంగా
రణమందున్ జాడ్యముఖ్య ప్రచురగుణములున్ బ్రస్ఫురద్బాహ్య
మందున్, ఘనసర్పవ్యాఘ్రశత్రుగ్రనలిచయము దుఃఖప్రసంసా
ధనంబుల్. ౧౨

ఉ. అట్టిశరీరదుఃఖదములై యవి యుండఁగ నిప్పు క్రోధముం
బట్టి కృశించెదేల పరిపాపము లేటికిఁ జేసెదే నినుం
గొట్టెద మంచు వచ్చె నటె క్రొంకక దుఃఖకరంబులైనయా
కట్టడిసాధనంబులు దగా పడనేటికి నీవు చిత్తమా. ౧౩

క. పరహింసాగుణకోపము, పరిత్యజింపఁగదె నీవు పరు లెవరు భయం
కరులై నీచెప్పినక్రియ, పరుదేర రటంచుఁ దల్ప వదె యోమనసా.

క. అతులస్ఫటికస్తంభ, ప్రతిబింబితము లయినతమ పాపలఁ గని యు
ద్ధతి మొఱఁగునట్టికుక్కల, గతిఁ గని పకపకనగరె జగజ్జను లెల్లన్.

వ. అశేషాంతఃకరణంబులం బ్రతిబింబితుండనై పరిపూర్ణుండ నగునేను
మత్ప్రతిబింబంబు లయిన జీవులతోడఁ బోరాటంబు గావింపం
బోయిన. ౧౬

క. నను చీచీ యని తిట్టరె, ఘనతరవిద్యావిలాసకమనీయులు స
జ్జనులని కడుసిగ్గునఁ బడి, మనసా క్రోధంబు విడువుమా సతతంబున్.

క. శత్రుజనంబులయందు, స్మిత్రాదులయందు నొక్కమెయి గల్గియు స
ర్వత్ర పరమున్నదని సుచరిత్రకునై మనవె మనస పృథివి నుతింపన్.

వ. అని మనంబును గట్టిగా దిట్టపఱచుకొని తట్టుకొనిన కినుకయుం గట్టి
డితనంబున నెట్టివైచి కోర్కెలు మట్టుపఱచి పరులు గొట్టినఁ దిట్టిన
నభిమానంబు నుట్టుకొనక యట్టిట్టనక ప్రారబ్ధంబు గట్టెననుచు నెల్ల
వారి ప్రియంబునకుం బట్టగువాఁడు పుట్టువులేని నెలవుఁ బట్టు
మఱియును. ౧౯

ఆ. ఎంతపాటువడిన సంతస మింతయు, లేదు సంతతంబు ఖేదమె యగు
నని తలంచి లేశమైనఁ బ్రాప్తంబెయ్యెనేని దానివలన నెలమిమిగుల.

వ. దేహనిర్వహణపరాయణుండై స్వాత్మలాభంబున సంతోషించుచు
లోభంబు నడంచు నతండె పరమానందభరితుం డగు వెండియు.

గీ. ఎల్లభూతములందు ననేకభావ,నంబు గలిగి సమస్తజగంబు మిథ్య
యనుచు మదిఁ దలపోసి నిందావమాన, శోకములు లేక యుండుట
సొబగు సుమతి. ౨౨

క. తను నెవ్వఁడైన నిందిం,చిన మౌర్ఖ్యముచేత నిందసేయు నతనియం
దును నిందితుఁ డగుతవయం, దును నొక్కఁడె యగుటనాత్మ నుత
శౌర్యనిధీ. ౨౩

ఉ. వానికి లేనిశోక మనివారణఁ బొందితపింప నేటికో
తాను పరు ల్శరీరమహితస్థితి నింత యొనర్చిరేని వి
ద్యానయధుర్య కారణము వ్యక్తముగా నిది యాటఁజేసి య
మ్మే నవమానవాగ్విషయమే తలపోయఁగ నెన్నిభంగులన్. ౨౪

వ. కావున స్థూలశరీరంబునకు నిందావమానంబులు మాననీయులైన
బుధులచేత విధింపఁబడియె నట్లనినను శోకంబున కవకాశంబు లేదు
తత్ప్రకారంబు వినుము. ౨౫

ఆ. భూరిరోగములకుఁ బుట్టిల్లు దుర్గంధ,ములకు నెలవు దుఃఖములకుఁ
బట్టు,మఱియుఁ బచ్చితోలు మాటు గావించిన, మాయతిత్తిస్థూల
కాయ మనుచు. ౨౬

వ. ముముక్షులు మైనమనము నిందింతుము గావున నీస్థూలాంగంబున కన్యులు నిందావమానంబులు సేసిన నది తమకు సహాకారంబులుగాఁ గైకొనవలదె మఱియును. ౨౮

సీ. వేదసన్నుతదివ్య పాదపంకజు నుమాజాని నిందించువైష్ణవుల వినమె, నిఖిలచరాచర నిర్ణేత యగువిష్ణుఁగలఁగి దూషించుశైవులను వినమె, వారిని వీరిని వారించి జగడంబు లాడునద్వైతుల జాడ వినమె, యెల్లవేలుపులకు నేలికయై మించు శక్రు నగ్గాడురాక్షసుల వినమె,

ఆ. మఱియు మునులు గొంత మంది మునులచేత, ధిక్కరింపఁబడ్డ తెఱఁగు వినమె, యంతకన్న నెక్కుడగువాఁడ నేనే న, టంచుఁ దలఁచి సుఖియె యగు బుధుండు. ౨౯

క. తా నెంతవిద్యగలవాఁ, డైనను దా నెంతధనికుఁ డైనను దనకంటె నెఱిఁబొగడం దగియెడు, వానివలన భంగపాటు వచ్చుం దనకున్.

వ. అని చింతించి విద్యాధనాదిమూలంబు లయిన గర్వమదంబుల నడంపవలదె మఱియును. ౩౦

తోటకవృత్తము.

సురరాడ్ఛ్రీపురాద్వసురాగ్నిశమం, దిరయుక్తననిం బదిమాసములున్, జెఱ యుండదె యంచు శివాసదృశన్, ధరణీసుతఁ బల్కెద రొండుగతిన్. ౩౧

మత్తకోకిల.

భూమిభారనివారణార్థముఁ బుట్టి ధార్మికుఁడైన శ్రీ
రామచంద్రమహీవిభుం డని రాజధర్మము మాని సు
త్రామపుత్రకుఁ డైనవాలి నదగ్రుఁడై వధియింపఁడే
యేమిధర్మ మిదంచు భూజను లెగ్గులాడుదు రవ్విభున్. ౩౨

వ. అని యనేక ప్రకారంబుల. ౩౩

తరల.

మనుజు లీగతి వారినిం దను మానసంబుల మెచ్చ రా
ఘనులషోడశశాంశమైనను గల్గువాఁడన నేను భూ
జనులు మెచ్చఁగ సంచరింపఁగ శక్యమా నను నిందఁజే
సిన్న నుతించిన నేమి నా కని చిత్తమందుఁ గలంగకన్. ౩౪

క. మానంబవమానంబు స,మానంబుగఁ జూచి విగతమత్సరభావా
నూనుండనై కృతార్థుఁడ, నే నెట్లగుదునని ధారుణిఁ బహుగతులన్.

## పద్మనాభవృత్తము. ఇదే దండకము.

శ్రీమించఁగా సంచరింతుం ద్రిలోకాభినంద్యైకచారిత్రసంపత్తిచే నంచుఁ దాదృక్ప్రభారంజన న్నించియున్ లోకసంబంధమున్ బంధురం బైనతద్వాసనాజాలమున్ గేలిమైఁ గూలఁగాఁ జేయు నెవ్వాఁడు తండ్లలోకంబులం బూజ్యుఁడై ప్రాజ్యవిజ్ఞానసామ్రాజ్యముం బొంది దీపించు నో యుర్వరానాథ పూర్వంబునందున్ భరద్వాజుఁ డన్మౌని పెక్కేండ్లు వేదాద్యనేకోద్యమద్విద్య లభ్యాసముం జేసి తత్పారముం గానకన్మానసం జింతచే నెంతయున్ స్వాంత మాక్రాంతమై యుండఁగా నండనాఖండలుం డప్పు డప్పాలునిం గూర్చి యక్షీణకారుణ్యపీయూషసుధాధార లొప్పార సద్విద్య బోధించె నింకొక్క విప్రుండు శీఘ్రంబుగా ఋగ్యజుస్సామనామంబులుం గల్గు వేదంబులు న్సర్వశాస్త్రంబులు న్నాటకాదిప్రబంధంబులు న్మంత్రతంత్రంబులున్ శ్రౌతకర్మానుకూలప్రసంగంబులు న్నేర్చి తత్పుస్తకానీకభారంబు మస్తంబునం దాల్చి రాఁగా మహావేత్త యొక్కండు వీక్షించి యశ్రాంతముం బాటిగా మాటల న్నొప్పినదే గార్దభం బిట్టులంచున్ హసింపన్ దదీయోగ్రహాసంబునన్ జాతలజ్జాన్వితుండై శిరోన్యస్తమైనట్టి తత్పుస్తకవ్రాతవారంబు వారాశిలో వైచి బోధంబు సాధించి సంసారపాథోధిగోష్పాదముంబోలె దాఁటెన్నిదాఘుండ నా నొప్పు గోత్రానిలింపుండు గాత్రాభిమానం బనూనంబుగా గ్రద్దనన్ బ్రొద్దునన్ లేచి చన్నీళ్ళనీళ్ళాడి కొన్నాళ్ళు పంచాగ్నిమధ్యంబునం గొంతకాలంబు గండప్రమాణోదకాంతఃప్రదేశంబునం గొన్ని మాసంబు లత్యంతవర్షాభిపాతంబులందు న్దపంబు ల్వెస న్జేయుచు న్జిక్కి స్రుక్కంగ నక్కష్టముం జూచి బల్పొక్కువుం బ్రేమచే నొక్కతత్త్వప్రవీణుండు తత్త్వోపదేశమ్ము న్ముమ్మాఱు గావించి వానిం గృతార్థత్వసంపన్నుఁగాఁ జెన్నుగా నిల్పె నీరీతి నవ్వేదశాస్త్రావళు ల్చెప్పఁగాఁ జొప్పడ న్శబ్దజాలంబులోఁ జిక్కువడ్డన్ గృతార్థుండు గానోపునే జ్ఞాన మార్జింపఁగా నెద్ది యా నద్దియే విద్య యీవిద్య లెల్లన్ జగన్మోహవిద్యల్గదా యంచు నూహించి నిశ్చంచలత్వంబుచే శాస్త్రసంవాసనామూల విచ్ఛేదకుండై నస్వచ్ఛస్థితిం బొల్చి నిశ్శోకుఁడై శాశ్వతానంద మొందున్నృపా.

క. వెండియుఁ జెప్పెదు రాజా, ఖండల వినవయ్య ప్రేమ కలితుఁడవై శు
ద్ధుం డనిరుద్ధుండు ప్రబుద్ధుం డాత్ముఁడు తథ్యముగ నదుఃఖసుఖుండున్.

క. మలమూత్రగర్తగుటయుఁ, దలఁపఁగ నపవిత్రమయ్యెఁ దనువిది
మాంసా, దులచేతఁ బొదుగఁబడినది, యలఘుక్రిమికీటకముల శా
శ్రయము సుమీ. ౩౮

ఆ. త్వక్కు మంటిముద్ద యుక్కుచీమిడి పుట్ట, కన్నుదోయి పుసులఁగన్న
తల్లి, గుబిలితావు కర్ణకోటరయుగళంబు, తెమడబావి మూతి తెలి
య నిట్లు. ౩౯

ఆ. ఈశరీరమందు నెన్నిబొక్కలు గల, వన్ని యిట్టివయగు ననవరతము
మంగళములప్రోవు మలినంబు శక్యమే, దీనిఁ గడిగి శుద్ధి గానొనర్ప.

సీ. సురసరిన్ముఖ్యభా సురమహానదులలోఁ బొంగుచు నెపుడు మునుంగు
చున్న, దినదినంబును శంఖ తీర్థాదికోత్కృష్ట జలమును తలమీఁ
దఁ జల్లుకొన్నఁ, గాలత్రయంబునఁ గడునిష్ఠఁ దెల్లని బూది యంగ
మునిండఁ బూసికొన్న, మహనీయరుద్రాక్ష మాలికల్తులసికా దామ
ము లగళమందుఁ దాల్చికొన్న,

ఆ. మఱియు నెట్టిపుణ్యకరమైన సలిలంబు,చేతఁ బ్రోక్షణంబుఁ జేసికొనిన
బావనంబు గాదు పరిశుద్ధమును గాదు,సత్య మీశరీర సరణి యిదియ.

గీ. అదియునుంగాక గంగాది సవనులైక, తీర్థసేవాతిశయమున దేహి
యైన, శుద్ధి గలవాఁ డగు నని యని బుద్ధిఁ దలఁప, వినుము సెప్పెద
న తెఱంగును నృపాల. ౪౨

గీ. కర్తృకార్యక్రియారూపకప్రపంచ,మంతయు నకర్తనైన నాయం
దు మిథ్య, యగుట నిందునకుం గర్త యభ్రమమము, శుద్ధియును
లేదు గావున బుద్ధి నరయ. ౪౩

వ. ఈవ్యాపారంబులు దుఃఖకరంబు లగు ననుచు నిత్తెఱంగున నిత్తను
వునందు విచారశాస్త్రపాండిత్యంబునఁ బ్రచండవాసనాపాశంబుల
ఖండించిన నరుండెధీరుండు వెండియు. ౪౪

గీ. దగ్గు నుక్కెస రొప్పు వాతంబు లుబ్బు, పైత్యమును శ్లేష్మమును
జ్వర బాధ మొదలు, గాఁగఁగలిగినబహురోగ గణము లీల, రీరమం
దునఁ దగిలి నిండారునపుడు. ౪౫

గీ మందు మాకులు దినమె యా చందమునను, జిత్తసౌఖ్యంబు గలు
గున తిత్తిపాటు, గాదె యని యౌషధాదిసే వాదిరూప,లౌక్యతను
వాసనలు విమూలములు సేసి. ౪౬

వ. ఒప్పారునతండె పరమసుఖసంపన్నుండు వెండియు. ౪౭

క. ఈలోకముచందమ్మున, నాలోకమ్ములు నమంగళాస్పదము లనూ
యాతాల్యరోషకోటి, ల్యాలస్యద్వేషయుతము లని పల్కఁబడున్.

గీ. అట్టిలోకంబులకు నేఁగ నాసఁజేసి, చిత్తమునఁ బరితాపంబుఁ జెం
దనీక, పరమగతిమీఁదికోర్కిఁ జేఁ బరఁగరాదె,యనుచు వేదము శా
స్త్రంబు లనఁగ వినియు. ౪౯

ఆ. అట్టిలోకసౌఖ్య మనుభవింపఁగఁ గోరి, యార్తి నొందనేల యని వి
చార, పరత చెలువుమిగిలి పరలోకవాసనా, క్షయము సేయునతఁడు
సంతసించు. ౫౦

సీ. ఎప్పు డేత్తెఱఁగున నేవాసన జనించె నపుడ తత్ప్రతికార మైనదాని
నలనను గుదురుగా నలవరించి సునంబు నెల్లయుద్యోగంబు లెన్ని
చూడఁ, దాపాంతములు ననిత్యము లని చింతించి యును వానియం
దునిచినప్రియంబు, నంతయుఁ దనయందె హత్తి యాత్మజ్ఞాన వాం
ఛుఁడై సద్గురు స్వామిచరణ,

గీ. శరణుఁడై శాస్త్రరూపకై శ్వర్యగౌర, వప్రసాదముఁ గాంచి శ్రవణ
మననము,లును నిదిధ్యాసనంబును ఘనతరోక్త, విధి ననుష్ఠించి పరి
పూర్ణ విధిఁ దనర్చి. ౫౧

వ. శాస్త్రగురూపదేశంబు చేతను శాస్త్రానుసారంబులై తోఁచిన యుక్తులచేతం దను నఖిలసాక్షి యగునసంస్పృష్టాపరోక్షచైతన్యస్వరూపకునిఁగా నెఱింగి తాను వేఱుగాక వ్యష్టిసమష్ట్యాత్మకం బయినప్రపంచంబు సర్వంబున కాధారం బైన తనయందుఁ గల్పితం బనియు నట్టిదృశ్యంబునకు ద్రష్ట యైన నేన పరుండనని నెండియు నెల్లయుం దానువాన బ్రహ్మంబు బ్రహ్మంబ తాననియెడుతాదాత్మ్యంబనుభవించి యయ్యనుభవంబు దనయందుఁ బ్రవిలాపనంబుఁ జేసికొని తద్విలాపనంబు చైతన్యప్రకారరూపకుం డై నతన్నుఁగాఁ గనుంగొని యఖండబ్రహ్మానందమూర్తియై వెలుంగు నేవంవిధం బగున శ్రేయంబునకు వాసనాక్షయంబ కారణం బని చెప్పిన నప్పార్థివుం డిట్లనియె. ౫౨

క. జీవన్ముక్తివిధంబును,భావంబున వినఁగఁదలఁచి ప్రార్థింతు మిముఁ
దేవవినుతచరితా మీ,ప్రావీణ్యము వెలయదానఁ బలుకవె యనుడున్.

వ. మునీంద్రుం డిట్లనియె ౫౩

క. ప్రత్యగభిన్నబ్రహ్మ, ప్రత్యక్షుం డైనవాఁడు బహులోదితక
ర్మత్యాగపరాయణుఁడై, సత్యమున సుఖించునట్లు సకలవిధములన్.

క. చిత్తము నుపలాలించియు, పాత్రశముం డగుచు శాంతిఁ బరఁగి ప్రపంచం, బుత్తది యనునిశ్చయమున, నత్తఱి విషయాభిలాష ఋంతయు లేకన్. ౫౬

వ. ప్రబలప్రారబ్ధకర్మానుభవశరీరంబు గలిగియుఁ బూర్ణానందాత్మస్వరూపదృష్టి గలవాఁడగుట నిత్యసంతుష్టుండును, నంతస్సుఖుండును, నాత్మారాముండును, నంతఃప్రకాశకుండును, నాత్మరతుండును, నాత్మతృప్తుండును, దూరీకృతదురితక్రియాకలాపుండును, జితేంద్రియుండును, బ్రశాంతుండును, గృతకృత్యుండును నై ప్రకాశించునరుండు జీవన్ముక్తుండు వెండియు. ౫౭

మ. బలవత్కర్మపరంపరావశముచేఁ బ్రాప్తంబు లౌచుండు నిం
డలు గామంబును క్రోధము న్బ్రణుతిసంతాపావమానాదరం
బులు నేతద్బహువృత్తిరూపవిలస ద్భూరిప్రభావోద్భవం
బులు దుఃఖాదులు వానిచేతఁ గడుఁబొ ల్పొంజేవయుం బాయుచున్.

శా. దీనంబైన హృషీకసంఘమున నుం డీ యుండనట్టే మహా
మౌనీంద్రుండు తదింద్రియవ్యథలసంపర్కంబు మాయించి సౌ
ఖ్యానూనుం డగునట్టిచొప్పు వినవయ్యా మానవు ల్నిర్గత
ప్రాణం బైనకళేబరంబుఁ గని కోపస్వాపరాద్యుక్తులై. ౫౯

ఉ. కొందఱు నిందసేయుదురు గొందఱు సన్నుతిఁ జేతు రున్నతిన్
గొందఱు శోకమొందుదురు కొందఱు పొందురు రాత్మహర్షమున్
గొందఱు త్రాళ్ళఁగట్టుదురు గొందఱు మోతురు దాల్చి మూపులం
గొందఱు చిచ్చుఁ దెచ్చెదరు గొందఱు పేర్చెద రింధనంబులన్.

గీ. చేసికొన్న పెండ్లాము గతాసుతనువుఁ, గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చున
ప్పుచ్చవిల్తు, పువ్వుదూపులవ్రేటులఁ బొఱ్ఱ దూలి, మనము వివశం
బుగాఁగఁ దజ్జనులు బెగడ. ౬౦

ఆ. కన్నకొడుకు వచ్చి క్రన్నన నమ్మిన్ను, ముట్టి వెల్లు చిచ్చు నట్టనడు
మఁ, బెట్టి బట్టవిడిచి కట్టడితనమునఁ, గాల్చి బూది నీటఁ గలపునంత.

వ. మఱియు నిట్టియనేకవికారంబులచేత సంకటపడు శవశరీరంబు నిరీక్షించుచు నమర్త్యాద్యుత్తమశరీరప్రవిష్టుం డయినజీవుండు పూర్వంబునుంబోలె నేను నాయది యను నభ్యాసంబు లేకునికి నత్తెఱంగులంటక నెట్లుండు నట్లు పరిపూర్ణబ్రహ్మనిష్ఠుం డైనమహాత్ముండు దానుదనాదులుగాక సాక్షిచైతన్యప్రకాశమాత్రుండును, బూర్ణుండును నగు

టంజేసి పరిగ్రహణత్యాగాదులు నిర్వహింపరాక వెండియు నానావిధ వ్యవహారాతీతుండును, నశరీరుండును, నిరింద్రియుండును, సర్వేంద్రియ ద్రష్టయు, విశుద్ధచిన్మాత్రుండును, ద్రష్టయునై యీశరీరం బెవ్వరిదో యనుకైవడిఁ దద్వికారంబులకుఁ దాఁ గాక యొప్పు మిగులు. ౬౩

శా. భూనాథా విను మాత్మ ముక్తునకు నిర్లోకంబు వాతోద్ధతం
బైన న్వర్ష జలప్రసిక్తమయిన న్నాదిత్యసంతాపితం
బైనం బావకదగ్ధమైన నది యన్యప్రాణివోలె న్మహా
హీనుం డాస్తుఁడు గాక నాది యనితా నీక్షించుచందంబునన్.

మ. అనఘుం డైన మహాయతీశ్వరుఁడు విద్యాకాలమందుంబలెం
దనుముఖ్యంబులయందు సక్తుఁ డగుచుం దా సంచరింపందు ద
జ్జనితాధ్యాససమూహ మెప్పుడు గనుం జండాలకూపంబుగా
ఘనమై యుండుటఁ జేసి భాస్వదపరోక్షజ్ఞానదార్ఢ్యం బిలన్. ౬౪

వ. మఱియును. ౬౫

శా. కారుణ్యవ్యతిరేకమోహమదకార్కశ్యప్రతిష్ఠాదురా
చారస్త్రీజనవాసనార్థకసదాచారప్రకౌటిల్యవా
క్పారుష్యాశ్రమకార్యకర్మపరతా కర్తృత్వభోక్తృత్వహిం
సారోషాదివికారవాసనలఁ దజ్జం బోఁడు వాఁ డెప్పుడున్. ౬౬

వ. బ్రహ్మవేత్తృత్వాభిమానరూపం బగుచిత్తంబున నాత్మకా న్నబ్రహ్మజ్ఞత్వవాసన నిరసించి శుద్ధాత్మస్వరూపమాత్రుండును సర్వ పరిపూర్ణుండును నిష్ప్రపంచుండును శాంతుండునై తనయందుఁ గల్పి తంబయిన గంధర్వనగరాదికంబున కాశ్రయంబయ్యును దానం దగు లనిగగనంబు తెఱంగున నాత్మారోపితంబును పాంచభౌతికంబును నగు ప్రపంచంబు నంటక వెలుంగువాఁడు జీవన్ముక్తుండు వెండియు. ౬౭

ఆ. ఎల్లయందు నుండి యెక్కుడగువాని, వింటె తెఱఁగు తాను వెల్గు
చును న,శేషసంప్రకాశశీలుఁ డగురవివి, ధంబు గలిగి యొప్పు ధర
ణి నతఁడు ౬౮

సీ. పుత్రమిత్రాదికళత్రగృహక్షేత్ర తరుగుల్మకంటకపరివృతంబుఁ
గామరోషాదిభీకరచోరఘోరంబు బహురోగదుర్భరవ్యాఘ్రయుతము
భీమవాగ్దకదశానామపిశాచంబు సకలపాతకనిశాచరగణంబు
బంధురదైన్యసర్వంసహాభారంబు దృష్టాదవానలదీపితంబు

ఆ. స్వర్గనరకసుఖంజనవర్గతిరోహిత, మానితాపవర్గమార్గ మయిన
భవనంబులోనిపాంథులఁ గాఁగ జంతువులఁ జూచుఁ గరుణతోడ
నతఁడు. ౭౦

క. కామాదిగ్రస్తజన, స్తోమంబులతోడఁ జెలిమి సూపక యాశా,
ప్రేమములు లేక నతఁ డుద్దాముం డగుధాత్రియందు ధాత్రీనాథా.

సీ. కామంబు నరకంబుగా దండధరునిగాఁ గ్రోధంబు హర్షంబు గుసు
తరైక, వాసనవనముగా వైతరణీనది గా తృష్ణభాగ్యంబుగా విరాగ,
భావంబు శాంతియె దేవతాసురభిగా గాఢవివేకంబు కల్పతరువుఁగాఁ
బశుపుత్రాప్త కాంతాదిసంసక్తి మృత్యువుగా యోగి సత్యముగను,

గీ. భావనము సేయుచు రజస్తమోవిదూరుఁ, డజపసాత్త్వికసేవాప్రవి
జితనిద్రుఁ, డక్రియాత్మకపూజాసమాత్ముఁ డధిక, మానజపనిశ్చలుం
డయి మహిఁ దనర్చు. ౭౨

గీ. వితతగగనవితానసంయుతము చంద్ర, సూర్యపావకదీపప్రశోభితంబు,
దారకాపుష్పసంవాసితంబు నగుచు, నలరులోకత్రయమహాపురాం
తరమున. ౭౩

వ. ఇంద్రియతురంగసంగతంబును, మనఃప్రగ్రహసహితంబును, బుద్ధిసారథికంబును నగు శరీరరథంబునుం బ్రజ్ఞాంగనాసహాయుండగుచు నధిరోహించి పరమానందంబున విహరించుచు విద్యాధనాదిగూపమదంబు గలవారికిం దేటిచూడరాక కర్మశూరులసంచారంబులు విచారింపక భూతభవిష్యత్కార్యంబులు వార్యంబులు సేసి వర్తమానంబునకు హర్షమాణుండగుచు సచరాచరంబులైన నానాజగంబులనంచించు కాలంబు నిజకౌశలంబున వంచించి విశ్వవంద్యుండును, యథేష్టసంచారశీలుండును, ధీరుండును, దాంతుండును, నశ్రాంతప్రబుద్ధమనస్కుండును సమాధిసంపన్నుండును నశేషజగదింద్రజాలదర్శనుండును నసంగ్రహీతచిత్తుండును నిష్పాపుండు మితభాషణుండును నసమిత్రుండును, పేశలాచారమనోహరుఁడును, గరతలకలితపాత్ర పతితమాత్రాశనుండును నై ప్రారబ్ధవశంబునం బ్రాప్తంబు లగు దేహేంద్రియవ్యాపారరూపక పాపపుణ్యక్రియాకలాపంబునందుఁ గర్తృత్వాద్యభినివేశంబును దన్మూలలంబులైన ముఖదైన్యవికాసోదయంబులు లేక యొప్పారునతండు జీవన్ము

క్తుం డగుననె వెండియు నతని తెఱంగెఱిఁగించువాఁడై రాజేంద్రునితో మునీంద్రుం డిట్లనియె. ౭౪

చ. ఎపుడుఁ బ్రసన్నమానసుఁ డహీనవికాససముజ్జ్వలాననుం
డపగతకల్మషుండును మహాత్మ దురాత్మజనప్రసంగభా
వపరత వారలుం దనకు వారికిఁ దానును గాక తత్ప్రభే
దపటిమయంత నెమ్మదికిఁ దార్కొననీకతఁ డుర్వి నొప్పెడున్. ౭౫

వ. సర్వపదార్థంబులయందు నుపేక్షాబుద్ధిగలిగి నితాంతవేదాంతశాస్త్రవిచారాభిలాషాతిరేకియు నిగమాగమపురాణేతిహాసవిధిప్రతిషేధాధివాసనాసమూహ ఘోరకాంతారదావదహనుండును, బ్రత్యగభిన్నబ్రహ్మసాక్షాత్కారచండమార్తాండప్రకాశ దూరీకృతాజ్ఞానధ్వాంతపటలుండును, నిఖిలబాహ్యాంతరపరిపూర్ణసాక్షిచైతన్యప్రకాశమాత్రుండును నగుచు నెంతయు. ౭౬

ఆ. తన్ను నెల్లయందుఁ దనయందు నెల్లయు, నరసి తుదకుఁ దాని యఖిల మగుచుఁ, గాక తా నొకింత నేకడఁ జూచిన, నతఁడె నిండియుండు నమలబుద్ధి. ౭౭

సీ. పుట్టించి బ్రహ్మాండములు దానిదొంతర లొగిఁ జేర్చి తత్ప్రరక్షణము
గొఱకు, మీనకూర్మాదిక! నానావతారప్రదీప్తుఁడై పెక్కువుందిని
వధించి, నట్టిముకుందసహస్రంబులును దాదృశములైన పద్మజాండ
ములు నొక్క, నిమిషంబులోఁ ద్రుంచి నిఖిలంబు మ్రింగి తా మా
త్రంబు నిల్చు నమ్మన్మధారి,

గీ. పద్మజులను దిగమ్రింగి యప్రతిమమైన, బ్రహ్మ మేనని తెలిసి యప్పగిది మఱవ, కంతరారాముఁ డగుచుఁ గర్మానురూప, భవవినోదరసజ్ఞుఁడై పరఁగుచున్న. ౭౮

ఆ. అమ్మహానుభావుఁ డిమ్మెను నెవరిదో, కాఁ దలంచియును జగత్తనువుల, యందు నెప్పుడును సదాభానదర్శన, మైనశక్తి సేయఁ దమలుఁ డగుట. ౭౯

క. అవ్యక్తలింగుఁ డమలుం, డవ్యక్తాచారుఁ డజుఁడు ననికేతనుఁడై, యవ్యక్తగిరిగుహావా, సవ్యవసాయంబు గలిగి జగతిం బరఁగున్. ౮౦

వ. పరలోకభయంబును మృత్యుభయంబును బంధభయంబును

లేక నిర్వ్యాజుండును శాంతుండును నై సర్వాతీతపరిపూర్ణబ్రహ్మచైత
న్యప్రకాశస్వరూపుండను నే నని యెఱిఁగి యెఱుక మఱవక. ౮౫

క. బెదరక యొకానొకప్పుడుఁ, జెదరక నిత్యప్రకాశశీలుం డగుచుణ్,
సదమలజీవన్ముక్తుఁడు, త్రిదశాదికవంద్యుఁ డగుచు దీపించుఁగడున్.

శా. శ్రీరాజత్సురవాహినిం బడిన గాశిం బుచ్చినన్ ఘోరకాం
తారస్థాతలమందు నుగ్గినను జండాలాలయంబం దప
స్మారత్వక్తశరీరుఁడైన నతఁ డాత్మజ్ఞాని యైనాఁడె త
త్ప్రారబ్ధక్షయ మయ్యెఁ గావునఁ బరంధామంబు ప్రాపించెడున్.

క. ఏవంవిధవిభ్రాజిత, జీవన్ముక్తిప్రకారసిద్ధాంతము స
ద్భావుఁడ వగుటం జెప్పితి,భూవర మోక్షస్వరూపముం బల్కెదిఁకన్.

క. విను సుజ్ఞానము కలయును, బునరుత్థానంబు లేక పోలుపారు నుష్ను,
ప్తిని బ్రాజ్ఞుఁ డెట్టు లనువును, ఘననిరఖిలమాత్రముదముఁ గ్రాంచి
సుఖించున్. ౮౬

వ. అట్లు నిష్ప్రపంచానందమాత్రుం డగుచు గంభీరంబును,నన
భివ్యక్తంబును, నప్రమేయంబును, నన్యాత్రంబును, నాదిమధ్యాంతర
హితంబును, హేతుదృష్టాంతవర్జితంబును, నవాఙ్మానసగోచరంబును
నైన మోక్షంబుం బ్రాపించి సుఖించున ట్లెఱుంగు పలుకులు పలుక నల
విగాదని పలికినవిని యప్పలుకుల కలికిమగనిక్కొడుకుతో నేల తేఁ డిట్లనియె.

క. అలఘుకృప మహావాక్యం, బులయర్థము శిష్యుఁ డెట్లు పూతిగురా
చా, ర్యులవలన నెఱిఁగి ధన్యత, గలిగి సుఖించునొ వచింపఁగాఁ
దగుదాని. ౮౭

వ. అని యడుగుటయు జడదారి యిట్లనియె. ౮౮

మ. పరమేశార్పణబుద్ధినిశ్చయకృతప్రఖ్యాతనైమిత్తికా
ధ్వరదానవ్రతమంత్రతంత్రకలనాస్వాధ్యాయసంధ్యాదికా
చరణబ్రాహ్మణభోజనాశ్రమసదాచారోపవాసక్రియా
పరిశుద్ధాత్మకుఁడై నరుండు సగుణోపాస్తిస్ఫురద్భావుఁడై. ౮౯

గీ. మఱియు బహుజనకృతతపోమహిమఁ జేసి, సంభవించిన శ్రీరామ
చంద్రపాద, భజనతత్పరభావంబువలన శుద్ధ, మైనచిత్తంబు గలి
గిన మానవుండు. ౯౦

గీ. జంగమస్థావరోపేత సకలజగ మ,సత్య మనియును బహుదుఃఖసహి
త మనియుఁ, దలఁచి సంసారసంతాపదారుణాగ్ని, వలన సంతప్య
మానుఁడై చెలువు దక్కి. ౯౧

వ. నిత్యానిత్యవస్తువివేకంబును నిహాముత్రార్థఫలభోగవిరాగత్వం
బును, శమదమాదిషట్కసంపత్తియు, ముముక్షుత్వంబు ననియెడు నా
ల్గుసాధనంబులు గలవాఁడు పరమగురుచరణారవిందసందర్శనార్థం బచ్చ
టచ్చటఁ బర్యటనంబు సేయుచు నెక్కడేని ౯౨

క. మాఽతవేదాంతార్థని, ధానము గలవాని శాంతు దాంతుగురుని బ్ర
హ్మానుభవరసజ్ఞుంగని, కానుకయిడి శరణుచొచ్చి కడువినయమునన్.

సీ. అష్టాంగయుక్తంబు లైన దానశనమస్కారము లొనసి యాచార్య
తిలక, సంసారమార్గానుసారి నయ్యును సులభంబుగా నెట్లు తద్భవ
సముద్ర, తరణంబునకు నేను దక్షుఁడ నగుదునో యట్లు వేదాంత
గోప్యార్థవితతి, నురుకృపామూర్తివై యుపదేశ మొనరింప వే యని
తత్పురోవీథి దండ,

గీ. వత్పతితుఁ డగునప్పు డెవ్వరున గురుఁడు, దివ్యతత్త్వమతనికి బోధిం
చు నత్తె,అంగు సెప్పెద విననయ్య రాజచంద్ర, ప్రియము భక్తి
యు వేడుక పెనఁగొనంగ. ౯౩

వ. ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థ వేదోపనిషత్తులయందుఁ
'ప్రజ్ఞానం బ్రహ్మం' బనియు 'నహం బ్రహ్మాస్మి' యనియుఁ 'దత్త్వ
మసి' యనియు 'నయమాత్మా బ్రహ్మ'మ్మనియు నాలుగు మహావాక్యం
బులుగలవు. వాని యర్థంబుల తెఱం గెఱుంగుటకుఁ దొల్త పదార్థావ
గతియ కారణం బగుటం జేసి తత్ప్రకారంబు విచారింపవలయు నది క్ర
మంబుగ నాకర్ణింపుము. ౯౪

సీ. ఉర్వీశ ముఖ్యవేదోపనిషత్తునఁ దత్త్వమసి యనాఁగఁ దనరు నమ్మ
హావాక్యమునఁ బదత్రయము గల దందుఁ దత్పదమీశ్వరుండు త్వం
పదము జీవుఁ, డసిపదం బుభయాత్మ్యైక్యంబు బోధించుఁ దత్తత్త్వ
రూపతత్త్వంబు వినుము, ప్రీతి నధిష్ఠానచైతన్యమందుఁ గల్పిత
మాయ లెస్స వెల్గెడువిదేహ,

ఆ. మందుఁ బ్రతిఫలించు నచ్చిదాభాసుని, కర్తృభావభోక్తృకత్వము

ఖ్య, గుణసమూహమెల్లఁ గూడినది త్వంపదార్థ జీవరూప మనఁగఁ
బడియె ౯౬

వ. మాయాధిష్ఠానచైతన్యంబు మాయయందుఁ బ్రతిఫలించిన చిత్స్వరూపుని ధర్మంబులైన సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వాది గుణగణంబులు గూడినం దత్పదార్థభూతపరమాత్మ యగు. ౯౭

గీ. ఆత్మ పరమాత్మ పరమాత్మ యాత్మ యనెడు, నైక్యరూపార్థమును
జెప్పు నసి యనంగఁ, బరఁగుపదమన్న నమ్మునీశ్వరునితోడఁ, బలికె
జనకుండు కౌరవకులవరేణ్య. ౯౮

వ. మాయోపాధియు సర్వజ్ఞత్వాదిగుణవిశిష్టుండు నగు నీశ్వరునకు నవిద్యావదంతఃకరణోపాధియు నహంబుద్ధివేద్యత్వ కించిద్జ్ఞత్వాదిగుణకలితుండు నగు జీవునితోడ నైకాత్మకత్వం బెట్లు సిద్ధించు నత్తెఱంగు సమ్యక్స్ఫుటభాషణంబులచేత వివరింపు మని బహుప్రకారంబులఁ బ్రార్థించుటయు సంతసంబున నరుంధతీకాంతుండు వసుంధరాకాంతునితో నిట్లనియె. ౯౯

గీ. ఆత్మభావంబు నే ననుపది పరోక్ష, భావ మీశ్వరధర్మమప్పగిదిఁ గ
లుగు, నాత్మ పరమాత్మకవిరోధ మడఁచియుక్తి, లక్షణాజ్ఞాతమును
యుక్తి నీక్షితంబు. ౧౦౦

సీ. అయినతదుభయచిదాత్మైకత్వము గ్రహించినవాఁడె యైక్యసంసిద్ధి
యుతుఁడు, పూర్వము తత్స్వరూపుండె విస్మృతకర చామీకరన్యా
యనరణిఁ దోఁచు, మఱియును దద్వ్యర్థమానంబు వినవయ్య త
త్త్వంపదముల కర్థద్వయంబు, గలదు వాచ్యంబు లక్ష్యం బనా
నందు సర్వజ్ఞత్వసర్వేశ్వరత్వములను,

గీ. మాయయె యుపాధిగాఁగ నమేయుఁడైన, పరుఁడు తత్పదవాచ్యం
బుప్రత్యగాత్మ, పరఁగు నంతఃకరణమే యుపాధిగాఁగ, నలరి త్వంప
దమునకు వాచ్యార్థ మగుచు. ౧౦౧

గీ తదుభయవిశేషణాంశకత్యాగమున న, రాధినాయక శుద్ధచిదాత్మ
లక్ష్య, మగువిరోధంబువలన వాచ్యద్వయమున, కైక్య మొప్పమి
నైనలక్ష్యంబులకును. ౧౦౨

సీ. పరఁగు నైక్యంబు నిర్బాధకమై గంగ యుండు ఘోషం బనునట్టిపలుకు, దలఁపంగ నేటిలోపలఁ బల్లె నిలుచుట సంభవింపదు గాన చతురమతులు, గంగాపదార్థంబుగాఁ బల్కఁబడు ప్రవాహంబు విడిచి తత్తటంబునందు, నూరున్న దనుచు విచారించి రిది జహల్లక్షణ దీనిచే లక్షణార్థ్య,

గీ కలుగ దాత్మపరాత్మ కైక్యంబు గంగ, యట్ల చైతన్యపర్యంతమాత్మ విడువ, నసనిమీఁద ముముక్షువు లైతనర్చ్చ, వారిరూపంబునకు హాని వచ్చుఁ గాదె ౧౦౩

ఆ. అన్నమయమనోమయాదికోశచతుష్క, మాత్మగాఁగఁ గొంద ఱందురి జడము, లగుట బ్రహ్మ మగునె యవి యధిష్ఠానచైతన్యమందు నిలుచు ధారుణీశ. ౧౦౪

క. అంచితబుద్ధిని వినుమిఁక, 'మంచాః క్రోశంతి' యనెడుమాట మతివిచా, రించఁగ నంచలు గూయునె, మంచలపై నిలిచియున్న మనుజులు గాకన్. ౧౦౫

క. అనునదియ జహల్లక్షణ, యనఁగాఁ దగు దానిచేత నాత్మపరైక్యంబును జెప్ప వలనుగాదని,యనఘులు మునిరాజులందు రదివినిపింతున్.

వ సర్వజ్ఞత్వాదిగుణవిశిష్టుం డగు నీశ్వరునకుఁ గించిల్జ్ఞత్వధర్మంబు గల జీవునకును నైక్యంబు సంభవింపనేర దజహల్లక్షణాచేత నానందమయకోశాతీతం బగు సచ్చిదానందబ్రహ్మంబు సెప్పంబడు నని దేనివలన నైక్యంబు నిర్బాధకంబుగా సాధింపనచ్చు నట్టిజహదజహల్లక్షణ తెఱం గెఱింగించువాఁడై మునిపుంగవుం డిట్లనియె. ౧౦౬

సీ. అవనీశతిలక సోయం దేవదత్తుం డనంబడుపలుకు శాస్త్రంబులందుఁ, బ్రథితంబు దానియర్థంబును విను కాశి యందు గంగాతీర మందు నైదు, వత్సరంబులు గలవాఁ డైన నే దేవదత్తాహ్వయుఁడు శరత్కాలమందు, నవలోకితుం డగునతనిఁ గావేరితీరమున శ్రీరంగపురమున వష్టి,

గీ. వత్సరంబులు గలిగిన వానిఁ గాంచి, తనమనోవీథియందు నే తత్తదీయు,మైన దేశాదికంబు వాచ్యంబు గాఁగఁ, దలఁచిన విరోధ మెప్పుడు దానివలన. ౧౦౭

వ. అది యెట్లంటేని గంగాతీరంబు కావేరితీరంబును, గావేరితీరంబు గంగాతీరంబును, గాశీదేశంబు శ్రీరంగదేశంబును, శ్రీరంగదేశంబు గాశీదేశంబును, శరత్కాలంబు వసంతకాలంబును, వసంతకాలంబు శరత్కాలంబును, గౌమారంబు వార్ధకంబును, వార్ధకంబు గౌమారంబును, గాకునికి వాచ్యార్థరూపంబైన యేతదీయదేశకాలాదికంబును, దదీయకాలదేశాదికంబును బరిత్యజించిన శుద్ధదేవదత్తుండు లక్ష్యార్థభూతుండగునట్లు పరస్పరవిరోధంబులైన తత్త్వంపదవాచ్యార్థరూపక సర్వజ్ఞత్వకించిజ్జ్ఞత్వాదిధర్మంబులం దొలంగించి తదుభయలక్ష్యార్థరూపంబును నేకంబునునై యధిష్ఠానచైతన్యంబు వోఁచు నిత్తెఱంగున.

క. బ్రహ్మంబె నీవు నీవే, బ్రహ్మం బనునదియె భాగలక్షణ యిట్లే
బ్రహ్మానుబోధకం బగు, బ్రహ్మజ్ఞమహాత్తరైకవాక్యత్రయముఁ.

వ. ఇంక ఋగ్వేదోపనిషదుక్తంబయిన 'ప్రజ్ఞానం బ్రహ్మే'తి మహావాక్యంబునం గలియర్థంబు విచారించు తెఱంగు సెప్పెద నాకర్ణింపుము. చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులు మొదలుగాఁగల నిఖిలేంద్రియంబులవలన నుద్గతంబయి యంతఃకరణవృత్తితోడం గూడుకొను నేజ్ఞానంబున నానావిధరూపంబుల ననేకశబ్దంబులను లవణతిక్తాదిరసంబులను సుగంధదుర్గంధంబులను నుఱియు నెల్లబాహ్యపదార్థంబుల నెఱుంగు సంకల్పవికల్పంబు లంతఃకరణవృత్తులనియు క్షుత్పిపాసాదులు ప్రాణధర్మంబులనియు సాక్షిరూపంబైన యేజ్ఞానంబునం దెలియు నదియ ప్రజ్ఞానం బనుపదమునకు లక్ష్యార్థంబగు నంతఃకరణంబును దాను నని యెఱనది వాచ్యార్థం బింక బ్రహ్మపదలక్ష్యవాచ్యరూపార్థద్వయంబు దెలియఁబఱచెద నాకర్ణింపుము. ౧౧౧

శా. భూత ప్రేత పిశాచ రాక్షస మరుద్యాభమీధ్రిదిక్పాలక
వ్రాత బ్రహ్మపిపీలికామనుజగోవర్గేందుభాన్వప్సరో
జాతాశ్వప్లవగేభముఖ్యతనుభృత్సంఘాతమం దొప్పు నే
చైతన్యం బదె సుమ్ము బ్రహ్మపదలక్ష్యార్థంబు ధాత్రీశ్వరా. ౧౧౨

ఆ. అబ్జగర్భదేహ మాదిగాఁగఁ బిపీలి, కాశరీరము తుదగాఁగ నఖిల,
మయ్యె వాచ్యరూపకార్థంబు బ్రహ్మపదమ్మునకును శాస్త్రసమ్మ
తముగ. ౧౧౩

వ. మాయాకార్యంబును బరస్పరవిరుద్ధధర్మంబు నగునంతఃకర
ణాజగద్వ్యాపకవాచ్యార్థద్వయంబుఁ బరిత్యజించిన సకలచరాచరజంతు
సంతానాంతస్స్ఫూర్తి యైనప్రజ్ఞానంబె బ్రహ్మంబగు. చైతన్యప్రజ్ఞానబ్రహ్మ
శబ్దంబు లాత్మనామభేదంబు లింతియకాని వాస్తవంబున నిఖిలప్రకా
రంబుల భేదాభావంబె యనినిశ్చయంబు చేసికొను మింక యజుర్వేదోప
నిషదుక్తం బగు'నహం బ్రహ్మాస్మి' యనుమహావాక్యంబునకుఁ బదార్థం
బులు సెప్పెద నాకర్ణింపుము. ౧౧౪

గీ. అహ మనఁగ బ్రహ్మ మనఁగను నస్మి యనఁగ, నిమ్మహావాక్యమం
దున నెసఁగు మూఁడు, పదములందు నహం బనఁ బరఁగు మొదలి,
పలుకునకు నర్థ మెఱిఁగింతుఁ బార్థివేంద్ర. ౧౧౫

ఆ. జ్ఞానయోగ్యమైన మేనందు బుద్ధిసా, క్షిత్వమునను బరమశివుఁడు
నిండి, యలరుచుండియు నహ మని చెప్పఁబడుఁగానఁ, బ్రీతిలక్షణో
క్తరీతి వినుము ౧౧౬

గీ. నిర్వికార మగుటఁ జేసి నే ననెడు ప్ర, కాశచైతన్య మయ్యహంకా
రము జడ, మగుట నహ మని తోఁచు నే యాత్మయందుఁ, దలఁపఁ
బరమార్థభూతచైతన్య మధిప. ౧౧౭

క. అరయ నహంకారముతోఁ, బరఁగిన నే నను తెఱంగు పాటిల్లె మహీ,
వర దానికి వాచ్య మహం, కరణము లక్ష్యంబు చిత్ప్రకాశమె సుమ్మా.

గీ. తాను పరిపూర్ణుఁ డనఁగ నెందైననుండు, నట్టిపరమాత్మ లక్ష్య మ
య్యాత్మ వాచ్య, మట్టివాచ్యంబు లెసలించి యస్మిపదము, నేను
బ్రహ్మంబు నని దాని నిగ్రహించు. ౧౧౯

వ. ఇంక నథర్వవేదోపనిషదుక్తం బయిన 'అయమాత్మా బ్రహ్మ' బను
మహావాక్యంబునకుఁ బదార్థంబుల నెఱింగించెద. ౧౨౦

గీ. అయ మనఁగ నాత్మ యనఁగ బ్రహ్మం బనంగ, నమ్మహావాక్యమం
దున నలరు మూఁడు, పదములందున విను మాదిపదమునర్థ, మెఱుఁ
గఁ బల్కెద ధారుణీపతులలామ. ౧౨౧

వ. అయ మనెడుపదంబుచేత స్వప్రకాశంబును నిత్యాపరోక్షం
బును నై యాయాత్మ యని చెప్పఁబడుఁగావున నహంకారంబు మొద
లుగాఁ గొని స్థూలదేహపర్యంతంబు మిథ్యారూపంబుగా నెఱుంగుచై
తన్యంబె ప్రత్యగాత్మ యగునానావిధవృత్త్యనూనజగంబులఁ దత్పదం

చె బ్రహ్మంబు బ్రహ్మశబ్దమునకు లక్ష్యార్థంబయిన జగదధిష్ఠానభూతబ్రహ్మంబె యాత్మ యనంబడు నట్లగుటం జేసి. ౧౨౨

ఆ. తాను స్వప్రకాశమానాత్మరూపుండు, స్వప్రకాశమానసత్స్వరూ
ప, కుండె తా నని యెడునమ్మహావాక్యార్థ, బోధ మొంది ముక్తిఁ
బొందు నరుఁడు. ౧౨౩

క. కావునఁ బ్రత్యగభిన్నం, బై విమలం బయ్యు నద్వయం బై యేకం,
బై విశ్వమైన బ్రహ్మము, నీవే నీ వదియె యిది వినిశ్చయము నృపా.

వ. అని యమ్మహాత్ముం డద్దియేనియుం బలుకం దలంచినవాఁడై పరమకరుణాకటాక్షవీక్షణంబున నాకుమానవల్లభుని రీక్షించుచుఁ దదుద్దేశంబుగా నిట్లనియె. ౧౨౫

గీ. అవిరళానందుఁడైన నీయందుఁ గల్పి, తంబులై కనులజూఁడు పూ
ర్వంబుగాఁగ, నుండు జగములు నీవు లేకున్న నెంద, డంగునో
యది దలఁపుము తవర వగుచు ౧౨౬

ఉ. లేదు ప్రపంచ మంతయును లేదు చరాచరభూతకోటియున్,
లేదు గుణేంద్రియప్రతతి లేదు మనంబును బ్రాణసంఘమున్,
లేదు శరీరచిత్తములు లే వొకకర్తయు లేఁడు బుద్ధియున్,
లే దొకబ్రహ్మమే వెలుఁగు నిక్కువ మొక్కఁడఁ జూడఁ దానయై. ౧౨౭

ఉ. చిత్తు సమస్తలోకములు చిత్తు చరాచరరూపదేహముల్
చిత్తు మనంబు బుద్ధియును జిత్తు ధరాదిసమస్తలోకముల్
చిత్తు హృషీకకర్తలును జిత్తు గణింపఁగ నిల్లభూతముల్
చిత్తు పరంబు సత్యమును జిత్తనుమీ పరమాత్మరూపమున్. ౧౨౮

గీ వనట నశియించెనేని సర్వంబు సుఖ మ, సత్య మడఁగిన నెల్లయు
సత్స్వరూప, మట్లు గావునఁ జిద్రూపమై యఖండ, మై ప్రకాశించుఁ
బరమాత్మ యఖిలమందు. ౧౨౯

శా. మాయామాత్రవిలాసమంతయు మనోమార్గంబునం దల్ప నే,
మాయాతీతుఁడ నద్వితీయుఁడను సన్మాత్రుండ నే తాదృశా,
మేయమూర్తికి నాకు శాస్త్రచయముల్ మేలుంగడుంగీడు మి,
థ్యాయంత్రంబులు గాని నిక్కములుగా వంచు న్విచారింపుమా.

ఆ. ఎత్తెనేని భిక్ష మెత్తఁగనిమ్ము రా, జ్యమ్ము నరసెనేని యరయుని

మ్ము, యోగిదోషములకుఁ దాఁ గాక పొల్పు నీ, రంటకుండు
పద్మ మట్ల తలఁప. ౧౩౧

మ. కలలోఁ దోఁచినపుణ్యపాపములు జాగ్రద్వేళ నూపింప మి,
థ్యలుగా వే యటు జాగ్రతీయ మగుపుణ్యాపుణ్యకర్మంబునుం,
దలపోయ స్వభుఁడైన నాయెడ నతథ్యం బంచుఁ జింతించున,
త్యల సుజ్ఞానవిభిన్నసంశయకుఁడై యోగూఢుఁ డింపొందుచున్. ౧౩౨

చ. పలికినఁ బల్కుఁ గాక పలుపల్కులు వ్యర్థముగాఁగ వాక్కు దాఁ,
దలఁచినఁ దల్చుఁగాక మది ధాత్రి విభుత్వము సేయఁ గర్మముల్,
సలిపిన సల్పుఁగాక యచలావర దేహము పూర్ణుఁడైన నిన్,
గలఁపఁగ నేర్చునే యవి వికారవిహీనతఁ దేజరిల్లుటన్. ౧౩౩

ఉ. కోరినఁ గోరనిమ్ము పలుకోర్కులు నెమ్మది ప్రాణసంఘముల్,
జేరినఁ జేరనిమ్ము నిజచేష్టలనైన క్షుధాదికంబులన్,
గారణకార్యదూరుఁ డవికారవిహీనుఁడ నిర్గుణుండ ని,
స్సారుఁడనైన నన్నుఁ గలఁపంగలవే యవి యంచుఁ జూడుమీ. ౧౩౪

క. మేను పొడగానఁగాఁబడ, దానందసముద్రమగ్న మగు వేళల నెం,
తేనియు జలమధ్యస్థం, బైనలవణ మట్ల చూవె యవనీనాథా.

చ. పరఁగుదశేంద్రియంబులును బ్రాణసమూహముఁ జిత్తమయ్యహం,
కరణము బుద్ధియు న్మనమొకానొకకాలమునందునుం బర,
స్పరజడభావసంగతులఁ బొల్పడక న్విలసచ్చిదబ్ధివై,
తిరమగు నీయెడం బరమదివ్యసుఖైకనిమగ్నము ల్గదా. ౧౩౫

క. ఎట్టఁగిరి వాత్మస్థానము, మఱపు పలాయనముఁ జెందె మనుజేశ్వర
నీ, కరయఁగఁ గర్తృత్వంబును, గరణీయం బించుకైనఁ గలదే
యిపుడున్. ౧౩౬

గీ. చిదమృతసుఖాబ్ధియందునఁ జిత్తఫేన, మఖిలవృత్తితరంగంబు లడఁ
గె నిట్లు, స్తిమితసుఖసాగరుండవై తేజరిల్లు, నీకు దుఃఖంబు లేఁక
లేవు నిర్మలాత్మ. ౧౩౭

గీ. నేను ఘనచిత్ప్రకాశుండ నేనఖండ, బోధుఁడఁ బరాత్పరుండఁ
బ్రభూతసుఖుఁడ, వారిదము మిన్నుఁబోలె సంసారదుఃఖ, మాత్మ
నంట దటంచు మహాత్ముఁ డరయు. ౧౩౮

క. అనిశంబు మూత్రమలభా, జనము న్మస్తిష్కమాంససహితమయి

నయి, త్తను వున్ననుండని మ్మే, ననుపమచిద్ఘనుఁడ నని కృతార్థుఁ
డుపొంగున్. ౧౪౦

సీ. వాతంబు పైత్యంబు నాతతశ్లేష్మంబు నతిభయంకర మహావ్యాధి
చయముఁ, బంగుత్వమును గురూపత్వంబు దుర్గంధ మును సుగం
ధంబును భూసురత్వ, మును శూద్రభావంబు మూకత్వమును రాజ
ధర్మంబుఁ గులము గోత్రంబు నాశ్ర, మాదులు సింహాసనహనన
త్వ వామనత్వంబులుఁ బ్రాంశుకత్వంబు మఱియు.

గీ. నఖిలధర్మంబులెల్ల స్థూలాంగమునకుఁ, గాక తద్భిన్నుఁ డైయొప్పఁ
గాంచు నాకుఁ, గలవె యని సంతతానందజలధి నోలి, లాడు ను
త్తముఁ డగుయోగి యనులచిత్త. ౧౪౧

గీ. జ్ఞానకర్మేంద్రియప్రాణసంఘచిత్త, బుద్ధియు న్గంబు జన్ముమునై పొల్పు
లింగ, దేహమేఁగా నఖండైకదీప్తిఁ జత్స్వ, రూపుఁడ నటంచుఁ బొం
గు నారూఢుఁ డెపుడు. ౧౪౨

గీ. ఆఁకలియు దప్పియును గావు మాదిగాఁగ, నఖిలధర్మంబు లరయ
లింగాశ్రితంబు, లంతెకాక యలింగుఁడ నైన నాకుఁ, గలవె యని
సంతసించు విజ్ఞానఘనుఁడు. ౧౪౩

క. మేనికి ననాదియగు న, జ్ఞానము కారణము నేను గారణతనుఁడఁ గా,
గాను నిరంజనుఁడ ననుచు, మానినపరుఁడు దేజరిల్లు మహిమాఢ్యుండై.

క. అరయ నిత్యుండ నిరా, కారుఁడనై వెలుఁగు నాకుఁ గలవే తత్త,
త్కారణతనుధర్మము లని, యారూఢుఁడు తనకుఁ దానె యానం
దించున్. ౧౪౫

సీ. మానవేశ్వర యధిష్ఠానచిదాభాస బుద్ధు లొక్కటియుఁగాఁ బొల్పు
నట్టు, లజ్ఞానమున జీవుఁ డనఁబడుఁ బ్రత్యేకమాత్మ యధిష్ఠాన మ
గు నె జీవ, భావంబ వస్తుభానమునఁ జిదాభాసు నకును జడత్వంబు
ప్రకట మగుటఁ, బ్రజ్ఞకుఁ గల్గదాభానకూటస్థబుద్ధిత్రయమె తలంప
దేహియయ్యెఁ,

గీ. దన్నుఁ దా మఱచుటఁ జేసి తనకు జీవ, పరులను విభేదబుద్ధి యేర్ప
డియె వాస్త, వమున నించుకయైన నవ్వరుసలే ద,టంచు నపరోక్ష
వర్తియై యలరు బుధుఁడు. ౧౪౬

క. ఏకరణి ఘటాకాశను, కాకాశద్వితయ మమ్మహాకాశమునం,

దే కల్పిత మగునట్లు చి, దాకాశం బైనయాత్మయందె తలంపన్.
వ జీవేశ్వరులు గల్పింపంబడిరి. మాయయుఁ దత్కార్యంబైన యవిద్యయు నశించిన జీవత్వంబును బరమాత్మకత్వంబును లేక నిరుపాధికత్వంబువలన గగనంబుంబోలె శుద్ధచిత్స్వరూపుండ నై యెందియు.

గీ. అవ్యయంబు నిరామయ మస్వయంబు, సత్యమును జిద్ఘనంబును శాశ్వతంబు, విమలమును దృశ్యరహితమై వెలయు నెద్ది, యప్పదము నేన యని మాన మాశ్రయింపు. ౧౪౯

చ. మఱియు బుధుం డఖండము నమాన మచేతన మద్వితీయముం, బర మమలం బనంతము నపారసుఖంబు నిరంశకంబు భా, సురము నమేయ మాద్యమును శుద్ధము దివ్యము నైతనర్చు న, ప్పరమపదంబు నేన యని పాల్గిన మానమెలాల్పు నెప్పుడున్. ౧౫౦

క. భూనాథ యులోకమునకు, భానుఁడు గలయప్పుడు చీఁకువాలైన గతిఁ, దాను బ్రకాశించిన స్వజ్ఞానము నిగుడక యడంగు సంశయములతోన్. ౧౫౧

క. జ్ఞానంబు లేనికుత్సిత, మానవుఁడును బ్రహ్మ సత్యమా యని కన్నుల్, గానని వానికి నుజ్జ్వల, భానుఁడు గన్పడమి లోకభావ్యము కాదే.

ఆ. జడము గానితనకు జన్మాత్తి దోషసం, ఘంబు గలదె విషముకన్న భిన్న, మయినయమృతమునకు నవిషదోషగుణంబు గలిగియున్నె నరవరేణ్య. ౧౫౩

క. ఇంచుకబోధంబైన హరించుఁ జుమీ లీలపోలెఁ బృథులావిద్యం గొం చెపుదీపమువలన న,శించుఁ గదా విపులమైన చీఁకటి జనకా.

సీ. అనృతంబు దుఃఖజాడ్యములు నజ్ఞానంబువలనఁ గలుగుఁ గాక యల ఘుచిత్స్వ, రూపుండ సత్స్వత్త్వరుచిరుండ నానందమయుఁడైన నా కణుమాత్రమైన, నంటునే కాలత్రయంబున దేహబుద్ధింద్రియాది కమైన యెల్లజగము, గాను నే సర్వప్రకారంబులను రజ్జు వహిగాఁగ నేర్చునే యట్లు గాన,

గీ. నద్వయుఁడ నేను నేను జన్మాదిషడ్వి, కారశూన్యుండ నేను జిద్ఘనుఁడ నిత్య, ముక్తుఁడను నే నటంచు నిర్ముక్తహృదయ, సంశయుండగువాఁడు దా సంతసించు. ౧౫౫

ఆ. కార్యసాక్షి ననుట కడుభ్రాంతి బుద్ధియె, యంధకారవిలయమందు

దక్షుఁ, డైనకమలమిత్రుఁ డత్తమంబునకుఁ దా, సాక్షి యగున
యంచుఁ జతురుఁ డెన్న. ౧౪౬

ఉ. శీతజలంబు నిప్పుసెగఁ జెంది మనుల్లగుమాడ్కి బుద్ధిసం,
ఘాతతదాత్మకత్వమునఁ గర్తను భోక్తను నే ననేటివి,
ఖ్యాతి దనర్చు వాస్తవమునందుఁ దథావిధధర్మరాశి మి,
థ్యాతనమంచు నెంచి చరితార్థుఁడు నిత్యసుఖంబు గాంచెడున్.

చ. అరయఁగ నిత్యశుద్ధియుతుఁ డై తనరారెడువాఁడు నుజ్జ్వల
త్సురసరిదాదిపుణ్యకరశోభనతీర్థములం బ్రశుద్ధి సం
స్ఫురణము గోరునే సతతముం బరిశుద్ధ మనంతమైన యం
బరము జలాభిషేకగరిమ న్దడుపంబడునే మహీశ్వరా. ౧౪౮

క. ఎట్టిపానాన్నములఁదుక, ముట్టిన యతివరుఁడు దృప్తిఁ బొందున
జగతిం, జెట్టునఁ బుట్టిన ఫలములఁ, జెట్టునకుం దృప్తిలేమి సిద్ధ
మ కాదే. ౧౪౯

గీ. అరయ నిత్యప్రకాశుండ నైననన్ను, నట్టితాదాత్మ్య మేమిసేయం
గనోపుఁ, బ్రస్తరంబునఁ జెక్కఁగఁబడిన బొంగ, వాఁడు దద్బా
ధకుం డగుఁ జూడఁగలఁడె. ౧౫౦

వ అజ్ఞానంబె యథార్థంబు గాఁగఁ బుద్ధికి లయంబు గలుగున
పుడు నిద్రకు బాధనలయునని మునిశ్రేష్ఠులు వలుకుదు రజ్ఞానంబును
దత్కార్యంబును లేక వెలుంగునాయందు నిద్రకనకాశంబు లేదనియు
జాగ్రదవస్థాసహితంబైన నివ్విశ్వంబెల్లయు బుద్ధియొక్కపూర్ణవికాసం
బనియుఁ గీర్తింపఁబడియెఁ గావున నేతత్సర్వంబు వికాసంబులోనుగాఁ
గలధర్మంబులఁ జెందక యుద్దీపించునాకు మిథ్యావాదంబు లనియు
మఱియును. ౧౫౧

ఆ. బుద్ధిసూక్ష్మధర్మమున సంచరించుట, స్వప్నమయ్యె దానిచంద
మెట్లు, సంతతంబు విగతసంభారుఁడ నగునా, యందు సంభవించు
ననుచు బుధుఁడు. ౧౫౨

క. అరయఁగఁ బరిపూర్ణుఁడు ని, శ్చరుఁడును నిత్యుం డజుండు సత్తా
మాత్ర, స్ఫురణుం డగుచు నతఁడు సుస్థిరసుఖసంపత్తిచేతఁ జెలు
వగు నధిపా. ౧౫౩

ఆ. ఒక్కదేశమనక యొప్పారునాకు గం, తవ్య మెద్ది యిదియ స్థానమ

నక, యొసఁగు నాకు నున్కి యెక్కడఁ బూర్ణుండఁ, గనదఖండచి
త్ప్రకాశకుండ. ౧౬౪

గీ. ఐననాయందుఁ గల్పింప నయ్యె స్థాన, దేశములు నే నఖండప్రకా
శకుండ, నద్వయుఁడ నని తనయందె విశ్వసగ్ర, గణ్యుఁ డగువాఁ
డు ప్రమదంబుఁ గాంచు నధిప. ౧౬౫

గీ. చతురుఁ డగువాఁడు ప్రాణసంచారశోష, ణంబునఁ బిపాస యగుఁ
గాక నాకు శోష ణాదివిరహితునకును జిదాకృతికిని, లేదటంచు మ
హానందలీల మించు. ౧౬౬

సీ. నాడీపరస్పరపీడనమునఁ బుట్టుఁగాక యాఁకలి చిత్ప్రకాశఘనుఁడ, న
వికారినైన నాయందుఁ గాదు శరీరదార్ఢ్యమునఁ జేసి ధవళరోమ,
ములతోడఁ గూడ నత్యుగ్రజరావస్థవచ్చుఁగాని నిరంశమై భవంబు,
సర్వగతత్వంబు సత్యత్వమును గలనాకు లేదు మదంబు సౌకుమార్య

గీ. మంగనాభోగమూలకం బైన జన్య, నంబు గర్వంబు లేక నిత్యంబు
వెలుఁగు, నట్టియట్టిఁడ నే నని యతివరుండు, ఘనతరానందమున
నొప్పు ననిశ మధిప. ౧౬౭

వ. అనిచెప్పిన నష్టావక్రుం డాత్మబోధప్రకారంబు వినవలతు నాయం
దుఁ బరమకృపాళుండవు గమ్మని పలుదెఱంగుల వేఁడుటయు నత్తెఱంగు
వివరించువాఁడై మిథిలాపురనాయకునితో నమ్మునినాయకుండిట్లనియె.

మ. అలఘూదగ్రతపోమహత్త్వహతనానాశేషపాపుల్ప్రశాం
తులు దూరీకృతకామరోషమదమానుల్ సాత్త్వికాచారయు
క్తులు నల్పాధికభూతజాలసముచిత్తుల్ మోక్షసంప్రాప్తికాం
క్షులు నౌ వారల కాత్మబోధ మెపుడుం గోరందగున్ భూవరా.

సీ. అన్యసాధనసమూహంబుకన్నను మోక్షమునకుఁ బ్రత్యక్షసాధన
ము బోధ, మఱుఁ బచనంబయ్యె నను తెఱంగునకు నింగలమె కార
ణమగుఁ దలఁప నట్ల, జ్ఞానంబు లేక నానానేకసాధనవర్గంబుచే నప
వర్గసుఖము, లేదు నకర్మణేత్యాదికం బగు వేదవాక్యంబు వినమె
దుర్వారమగు న,

గీ. విద్యఁ జెఱుపంగ విద్యుక్తవివిధకర్మ, జాత మవిరోధిభావంబుచేతఁ
జాల, దంధకారంబు మాయించుమాఱియుఁబోలె, విద్య యజ్ఞాన
మును బాపు విమలహృదయ. ౧౭౦

మ. జలదచ్ఛన్నదినాధినాథుఁ డన నజ్ఞానావృతుం డైనకే,
వలుఁడౌ ప్పారు నవిద్యయంతయు నభానం బైనచో నెంతయుఁ
బాలదాహాదినునందు భాస్కరుఁడు శశ్వద్దీప్తిచే మించి లో
కుల కెల్లం బొడగానవచ్చునగిది న్గోపాలచూడామణీ. ౧౭౧

ఉ. జ్ఞానము లేమిఁ జేసి కడుఁ గల్మషుఁ డై నశరీరి నెంతయుఁ
జ్ఞానముచేత నిర్మలునిఁగా నొనరించినతత్క్షణంబ యు
జ్ఞానము దానికార్య మగు సంసృతి నాశముఁ జెందు ధారుణీ
జాని జలంబులోఁ బడురజంబువిధంబున నెన్నిచూడఁగన్. ౧౭౨

మ. కలఁబోలెన్ వచియింపరయ్యె బహురాగద్వేషలోభాదిసం
కులసంసారము సుప్తికాలమున నక్కుక్కంపకుక్క మేల్కన్న న
క్కాల యెబ్భంగి భవంబు దోఁచుఁ గనుమజ్ఞానంబునన్ జ్ఞానియై
విలసింప న్బ్రశమంబు దానికగు సర్వేనాథ లోకాగ్రణీ. ౧౭౩

చ. అజర మనంత మద్వయము నవ్యయ మాన్యము నప్రమేయము
న్నజ మమలం బఖండమనుగు నాత్మఁ గనుంగొనఁ జెంతదాఁక న
ర్వజగము లంతదాఁక రుచిరస్థితి నిక్కముపోలెఁ దోఁచెడుఁ
రజతము శుక్తియందున ఘనభ్రమనల్లను దోఁచుకైవడిన్. ౧౭౪

శా. మానాతీతము నప్రతర్క్యము ననన్యాత్రంబు నిత్యం బుపా
దానం బక్రియ మప్రచింత్య మగు చైతన్యంబునం దున్భవ
స్థానాంతంబులఁ బొందుచుండును బ్రపంచం బంతయు న్నీటిలో
నానాబుద్బుదజాలముల్ గలిగి లీనంబై నచందంబునన్. ౧౭౫

గీ. అనుపమము సచ్చిదానందమును బరంబు, నైన తనయందు వివి
ధంబు నఖిలమైన, వ్యక్తిసంఘంబు గల్పింప నయ్యెఁ బసిఁడి, యం
దుఁ గటకాదిభూషాచయంబువోలె ౧౭౬

చ. అరయఁగనింద్రియాళివిషయంబుల వెంట నెయాంటి వ్యాప్తత
స్ఫురణముఁ జెంద వాత్మ కదిపోఁకె నటంచుఁ దలంచు బాలిశో
త్కరము ఘనాఘనప్రతతి గప్పనఁ బోలెను వేళఁ జంద్రుఁడుం
బరువిడునట్ల చూడఁ బటుభంగి వి దేహవసుంధరాధిపా. ౧౭౭

గీ. ఆత్మచైతన్యనిరవిరత మాశ్రయించి, తనువునఁ బ్రాణబుద్ధు లెంత
యు స్వకీయ, కార్యములయందు వర్తింపుఁ గనులమిత్రుఁ,గని నిజా
ర్థంబుల మెలంగుమనుజులట్లు. ౧౭౮

క. కాయేంద్రియగుణకర్మని,కాయం బవివేకమునను గాంతురు చిత్స్వ
మేయ మగుబ్రహ్మమందున, నాయంబరమందు నీలతాదులుపోలెన్.

గీ. పార్థివో త్తము మానసోపాధికర్తృ, తాదిగుణతతి గల్పిత మయ్యె
నాత్మ, యందుఁ జందురునందున నంబుచలన, ముఖ్యగుణసముదా
యంబువోలె నరయ. ౧౮౦

వ. ఇచ్ఛయు రాగంబును సుఖంబును దుఃఖంబును బుద్ధియందుఁ
గలవు. తద్విలయం బగుటం జేసి సుషుప్తియందు లేకుండు నట్లగుటవలన
నీసంసారంబు బుద్ధినిష్ఠమై యుండుఁగాని యాత్మనిష్ఠగాదు భానునకుఁ
బ్రకాశంబును దోయంబునకు శైత్యంబును జంద్రునకుఁ బ్రసాదంబును
వీతిహోత్రునకు వేఁడిమియు సుప్రసిద్ధంబైన తెఱంగున నాత్మకు సచ్చి
దానంద నిత్యనిర్మలత్వంబు స్వభావంబగు. ౧౮౧

ఆ. అరయ నాత్మసచ్చిదంశంబు బుద్ధివృ, త్తియును రెండుఁ గూర్చి
తెలివిగల్గు, వాఁడువోలె దేహి బహువిధావివేకంబు, చేఁ బ్రవర్త
నంబు సేయు నధిప. ౧౮౨

సీ. బుద్ధికి బోధ సంబద్ధము వికృతిసు యాత్మకు లేకుండు నఖిలమలము,
తా నెఱింగియు దేహాద్యాది జ్ఞాతను ద్రష్ట నని చు మోహించుఁద్రా
ఢిమను గాంచెఁ, గనుఁగొనుకర్తనైడిఁ దన్ను జీవునిఁగాఁగ భావించు
సంసార భయమునుఁ జెందు, నేను జీవుఁడఁ గాను మేనిసంబంధంబు
బంధు కేంద్రియ బాధ బాధనంబు,

ఆ. ద్రష్టతో డివోత్తు భావంబుతోడి చుట్టటిక మింత లేక పరఁగువాఁడ
నీశ్వరుండ నను నిట్లు చింతించిన, భవభయంబులెల్లఁ బాయు ననఘ.

ఆ. జడమునోహ్యవిషసంఘాతంబుద్ధి లెం,తయును గోప్పవలనఁ దా స్వ
యంప్ర,కాశుఁడయ్యు నాత్మ ఘటములోపలిదీపకళికవోలెఁ దోఁ
చు నలఘుతేజ. ౧౮౪

ఆ. బోధరూపకత్వమునఁ బొల్చునాత్మకు,బోధమైన యన్య బోధవలనఁ
గార్యమేమి సంప్రకాశదీపం బన్య, దీపవాంఛ యిడునె భూపతిలక.

సీ. ఖ్యాతిగా 'నేతినేతీ'తి వాక్యంబుల చేత నుపాధినిషేధకృత్య
మొనరించి దక్షుఁడై యుక్తివేదభాషితమహావాక్యసంసేవనంబు
వలన విద్యారూప వైభవప్రాప్తుఁడై యాత్మపరాత్మైక్యంబు గాంచి
చతురాత్మకుఁడు పునర్జన్మరహితశాశ్వతబ్రహ్మపదవినోదంబు నలుపు

గీ. నరయ నావిద్యకంబు దేహాదికంబు, దృశ్య మిదియెల్ల బుద్ధ్యవరీతి
నాశ, మొందు నేతద్విలక్షణ తేజ్జ్వలుండ, ననెడుచందంబు విద్య
చే నధిగమించు. ౧౮౬

వ. నేను దేహంబుకంటె విలక్షణుండఁ గావున జన్మంబును జరయును వృద్ధియుఁ గార్శ్యంబును లయంబును మఱియు నెల్లవికారంబులును నాకు లేవు. నేను కర్మేంద్రియజ్ఞానేంద్రియంబులకు నవిషయుండఁ గావున శబ్దాదివిషయంబులతోడి సాంగత్యంబు నాకు లేదు. నేను మనంబునకు నగోచరుండఁ గావున సుఖంబును దుఃఖంబును రాగంబును ద్వేషంబును భయాదికంబులు నాకు లేవు. వేదంబులవలన నప్రాణుండనియు నమనస్కుండనియు నిత్యశుద్ధబుద్ధ సచ్చిదానందస్వరూపుండనియు నాత్మ పలుకంబడు నట్లగుటం జేసి. ౧౮౭

సీ. నే నిర్వికల్పుండ నే నిర్వికారుండ నే నిరాకారుండ నిర్గుణుండ
నే నిరంజనుఁడను నిష్క్రియుండను నేను నిత్యముక్తుఁడ నేను నిర్మ
లుండ, నే నిరామయుఁడను నే శాశ్వతుండను బరుఁడను నే నిరుప
ద్రవుండ, నే నవిచింత్యుండ నేఁ బరిపూర్ణుండ భూషింప నే నిరుపా
ధికుండ,

ఆ. నాకసంబువోలె వ్యాపకుండ న,చ్యుతుఁడ నేను నిత్యశుద్ధుఁడ నని,
తనను నిశ్చయించిన సదానంద సౌ,ఖ్యంబుఁ గాంచి యొప్పు య
తివరుండు. ౧౮౮

వ. మఱియు నఖండంబును సర్వగతంబును నిస్సంగంబును నఖిలబహిరంతర్గతంబును నచలంబును నానందంబును నిత్యంబును సత్యంబును నద్వయంబును జ్ఞానంబును ననంతంబును శాంతంబును నగుబ్రహ్మంబు నేన యని విద్వాంసుండు నిశ్చయంబుగలవాఁడగు. ౧౮౯

శా. ఏవంరీతి నఖండభానముఁ దా నెంతేని దీపింప 'బ్ర
హ్మైవాహం బహమేవ బ్రహ్మ' యనునాత్మానుభూతి చేత న్నవి
ద్యావిక్షేపవికార మెల్లను నిరస్తంబై చను న్శ్రేష్ఠ
ప్రావీణ్యంబున వ్యాధిసంఘము హరింపంబడు చందంబునన్.

చ. దళముగ నిష్ఠగల్గిన బుధప్రవరుండితరప్రహూన్యను
సలసముపస్థితుండగుచు శాంతమనంబున నొప్పి యింద్రియం
బులవిషయప్రపంచమును బొల్పఁడగించి తనర్చి దాంతుఁడై

తలఁపు ఘటించి యొక్కఁడిగ ధ్యానము సేయు ననంతుఁగాఁ దనున్.

శా. వ్యోమంబందున నిండియుండు క్రియ నానోపాధిగుండై పరం
ధాముండైన రమామనోహరుఁడు తత్తద్వ్యాప్తిభేదంబులన్
భూమిన్ శాఖ బహుభిన్నమూర్తియుతుఁడుం బోలె న్వెలుంగొందుని
స్సీమోపాధిలయంబుగల్గినను దాఁ జెల్వొందు నొక్కండె యై. ౧౮౨

క. నానోపాధివశంబున, నానావస్త్వాశ్రయములు నలి జలమందున్
నానారసవర్ణాదివి,తానమువోలె న్ప్రకాశితము లగు నధిపా. ౧౮౩

మ. భువిఁ బంచీకృతకాశ్యపీముఖమహాభూతోద్భవంబు న్బరా
భవసంబంధికబంధురప్రకటదుర్భావ్యక్రియాసంచితం
బు విలోకింపఁగ స్థూలదేహ మిది సద్బుద్ధు ల్బుధు ల్దుఃఖసౌ
ఖ్యవిధానాస్పదభోగజాలసదనం బం చుర్వరానాయకా. ౧౮౪

శా. పంచప్రాణమనోగతేంద్రియతతిప్రఖ్యాసమేతంబునై
పంచీకృత్యసవాప్తభూతమిథసంపర్కోద్గతంబై మహా
పంచల్లింగసమాఖ్యఁ జెప్పఁబడు సూక్ష్మాంగంబు నిర్దేహికిన్
బంచద్భోగసమూహసాధనముగాఁ జర్చింతు రార్యు ల్భువిన్.

వ. అనాదియు ననిర్వాచ్యంబు నైనమాయ కారణోపాధియని చెప్పంబడు నేతదుపాధిత్రితయంబునకంటె భిన్నుండయిన వానిఁగా నాత్మ నెఱింగి బుధజనాగ్రేసరుం డవ్యగ్రసుఖం బనుభవించు నాత్మ నిత్యశుద్ధుండయ్యును నీలపీతాదియోగంబున నిర్మలంబైన స్ఫటికోపలంబునకుఁ దదాకారంబు దోఁచుపగిది మనోమయాదికోశపంచకభేదంబువలనఁ దత్తద్రూపంబులు గలవాఁడుంబోలె వెలుంగు నప్పరమపురుషుండనారతుండు సర్వబహిరంతర్గతుండయ్యును నెల్లెడలఁ దోఁపక స్వచ్ఛంబులైన జలాశయచంద్రోపలదర్పణాదుల యందలి ప్రతిబింబంబుచందంబున సద్బుద్ధులయందుఁ బ్రకాశించు. ౧౮౫

సీ. అఖిలంబు నగువిశ్వ మాత్మయందునఁ బ్రవిలాపించి బుద్ధివిలాస
మొప్పఁ, గడఁగి నిర్మలమైన గగనంబుపోల్కి నెల్లప్పుడు నొకనిఁగా
నాత్మఁ గాంచి, నామరూపాదినానాభేదకలితసర్వప్రపంచంబును
వఱదపాలు,చేసి తత్త్వజ్ఞాన సిద్ధిఁ బొందినవాఁడు పరిపూర్ణుఁడును ని
త్యభానురుండు,

గీ. సచ్చిదానందమయుఁడునై స్వస్వరూప, దృష్టిఁ దప్పక విధిముఖ్య దివిజులకును, దలఁప దుర్లభ మెద్ది యన్నిలవుఁ జెందు, నుఱియు విన నయ్య చెప్పెద మానవేంద్ర. ౧౯౭

క. జ్ఞాన మనియును జ్ఞేయంబు జ్ఞాత యనియు, నాత్మయందు నభేద మింతైన లేదు, తతచిదానందరూపకత్వంబునవలనఁ, దానె తాన ప్రకాశించు ననవరతము. ౧౯౮

సీ. అత్తెఱంగున నజాత్మాగణిసుందున ననవరతధ్యాన సంనెసంధన మున సంభవించిన ఘనతరానగతిశిఖాతతిచేత నజ్ఞానశాస్త్ర ములఁ గాల్చి పెంపెక్కు బుధుఁ డైనవాఁడు బోధాయనాబింబోద యంబుచేతఁ, దమమును గాఢాంధ తమసంబు ముమ్మాఱుఁ బరిహృత మైనచో భానుమంతుఁ,

గీ. డనఁగ నాత్మ తాని యూపిఱ్ఱబించి యొ,ప్పారు నిప్పుఁ బొంతనట్టిరాయిఁ, గాంచి పురుషుఁ డంచుఁ గంపించు నది బ్రహ్మంబు జీవుఁ డనుచు నజ్ఞుఁ డెన్ను. ౧౯౯

వ. శిలారోపితపురుషభ్రాంతి నశించిన శిలను శిలనుగా నెఱుం గకైవడి నేను గర్తను నేను భోక్త నివియెల్ల నాయవియనుజీవభ్రమ యభ్రకుసుమంబైన నాత్మ నాత్మగా నవలోకించు నెప్పుడు నప్ప రమపురుషుం డెల్లెడల నిండియున్నవాఁ డయ్యు నవిద్యానాశంబున నప్రా ప్తుండుఁబోలెఁ దోఁచు సంసారంబునకు మూలకారణంబైన యవిద్య నశించిన విస్మృతంబైన కంఠాభరణంబుచందంబున నాత్మీయహృద యసంపుల్లమానపద్మదళకర్ణికాంతరాళనిరంతర నితాంత దేదీప్యమా నుం డగునవ్వాసుదేవుం డనలోకింపంబడుఁ బరమాత్మస్వరూపానుభ వంబున నుత్పన్నంబయినజ్ఞానం బజ్ఞానంబును బాధించు సాధుజనచక్ర వర్తి యగుమహాత్ముండు తనయందు జగంబులను జగంబులయందుఁ దనను వెలుంగునట్లు కుదురుపఱచి జ్ఞాననేత్రంబున సర్వంబు నాత్మగా నీక్షించు. ౨౦౦

సీ. తానె సర్వము జగజ్జాతంబు దనకన్న నణుమాత్రమైన నన్యంబు లేదు, ఘటసమూహము మృత్తుకన్న భిన్నంబౌనె యట్ల యెల్లయు నాత్మ కనుచు యోగి, యుత్తముం డుక్తపూర్వోపాధిగుణముల

డించి సచ్చిదానందధర్మ, కత్వాతిశయమున గణుతింప భ్రమరకీ
టన్యాయ మొప్పార ధన్యుఁ డగుచు,

ఆ. మఱియు నిత్యముక్తి మహనీయుఁ డగుచును, మనుజదేవపూజ్య
మానుఁ డగుచు, నెల్లసంశయములు దుల్లినవాఁడయ్యు, మహిఁ ద
నర్చుచుండు మానవేంద్ర. ౧౦౧

ఆ. మోహమనుసముద్రమును దాఁటి ద్వేషరా, గాదిరాత్రిచరుల హ
తులఁ జేసి, యాత్మ యనఁగఁ బరఁగు నా రామచంద్రుండు, శాంతిసీతఁ
బొంది సౌఖ్యమొందు. ౧౦౨

సీ. అనయంబు బాహ్యసుఖాసక్తి నెడలించి వితతాత్మసౌఖ్యనిర్వృతతఁ
గాంచి, కలశంబులో నున్న సలలితదీపమువోలె భాసిల్లు యోగి యు
పాధిసంస్థుఁ, డయ్యుఁ దద్ధర్మంబు లంటఁడు గగనంబు చందంబునను
సర్వశాస్త్రవేత్త, యయ్యు మూఢాత్మకుపట్ల చూడఁబడు నాసక్తి
లేనివాఁ డయ్యుఁ బవను,

గీ. భంగిఁ దాను జరించు నుపాధిలయము, గలుగఁ గడు నిర్విశేషంబుగాఁ
బరాత్ముఁ, డందుఁ బొందుజలంబు నీరందుఁ దేజ, మందుఁ దేజంబు
గలసిన ట్లనఘచిత్త. ౧౦౩

వ. యల్లాభంబుకన్న నితరలాభంబును యత్సుఖంబుకన్న నధికసుఖం
బును యజ్ఞ్జానంబుకన్న నితరజ్ఞానంబును లే దదియ పరబ్రహ్మంబు
మఱియును. ౧౦౪

సీ. దేనిఁ జూచినఁ బరదృశ్య మింతయు లేదు తా నద్దియైన నుత్పత్తి
లేదు, దేని నెఱింగిన జ్ఞానేతరము లేదు నదియె బ్రహ్మంబుగా నర
యు బుధుఁడు, మఱియును జెప్పెద మానవేశ్వర విను తిర్యగూర్ధ్వా
ధఃప్రదేశపూర్ణ, మప్రమేయంబును ననుపమానంబును సచ్చిదానం
దలక్షణము పరమ,

గీ. నంత మేకంబు నిత్యంబు నద్వయంబు, నవ్యయంబు నఖండంబు
నప్రతర్క్య, మగునదియె బ్రహ్మ మనుచు మహానుభావుఁ, డాత్మఁ ద
లపోసి సుఖియించు ననవరతము. ౧౦౫

మ. అఘదూరాత్మక చెప్పెద న్విను మఖండానందలక్ష్మీకళ
త్రఘనానందలవాశ్రితత్వమున నారం దారతమ్యంబునన్

మఘవత్పద్మభవాదిదైవతము లానందాత్ములై యొప్పిరె
ల్లఘనుల్నారదకశ్యపాంగిరసమార్కండేయముఖ్యుల్వెసన్. ౨౦౬
ఆ. అఖిలవస్తువితతి యఖిలంబు నగుచున్న, హారములును జిత్సమన్వితంబు
లగుట సర్వతీరగుందునఁబోలె సర్వగత మాత్మ యగుచు నిగడు నధిప.
సీ. స్థూలంబు గా దెద్ది సూక్ష్మంబు గా దెద్ది హ్రస్వంబు గా దెద్ది యరసి
చూడ, దీర్ఘంబు గా దెద్ది ద్విజరాజదినరాజ శిఖిమధ్యగతమయి చె
లువుఁ జూపు, నెయ్యది దేనిచే నెల్లజగంబులు దీప్యమానము లగు
గోప్య మెద్ది, వెల్పులలోన ననల్పతరంబుగా నిండారు నెద్ది యఖండ మెద్ది,
ఆ. యనలుచేఁ బ్రతిష్ఠ మగులోపింపంబు, చందమున సమస్త జగ
ము దేని, వలన నెలుఁగుచుండు సాంతరం బెద్ది, యదియ బ్రహ్మ
మనఁగ నతిశయిల్లు. ౨౦౮
చ. పరఁగ జగద్విలక్షణము బ్రహ్మము తత్పర మింత లేదు భా
స్కరకరజాలమట్లు యటు గల్గిన మిథ్యయె యెన్నిభంగులన్
బరమవివేకసంపదలఁ బొల్పెడి జ్ఞానము నభ్యసించినన్
దిరముగ నాత్మఁగాంచి సుఖదీప్తుల య్యెద గాఢ్యపుంగవుల్. ౨౦౯
ఆ. జ్ఞాననేత్రుఁడైన పతుసూఁడుగాని న,జ్ఞాననేత్రుఁ డెట్లు సర్వగమయి
నట్టియాత్మఁగాంచు నంధుండులోకబం,ధువుఁ జూడఁగలఁడె నుతచరిత్ర.
గీ. దృఢతరశ్రవణాదికోద్దీపమైన, జ్ఞానశిఖచేతఁ దప్తుఁడై సర్వమలవి
ముక్తుఁడై శాతకుంభంబు పోల్కిఁ దాను, సంప్రదీపించు జీవుండు
జనవరేణ్య. ౨౧౧
క. హృదయాకాశోదితుఁడై, సదనులబోధాంశుఁడాత్మ చండకరుఁడు భీ
ప్రదతమ ముడఁగించిజగ,ద్విదితంబుగ నెల్లయెడల వెలుఁగుచునుండున్.
క. అని పరతత్త్వసుధారస, మును జెవులం జల్కుటయును భూవరుఁడు
ముదం,బున నొప్పె ననియు గంగా, తనయుం డిట్లనుచు ధర్మతన
యున కనియెన్. ౨౧౩
మ. ధరణీనాయకుఁ డత్తెఱంగునను వైధాత్రుం బ్రసేవించి త
త్పరతత్త్వామృతమాధురీప్రవిలసద్భాషాసుధావర్ష దు
స్తరసంసారదవానలోపశముఁడై సంప్రీతితోడ న్మను
స్ఫురణంబు ల్పదినేలు తాపసునకుం గావించెన్నుదవృత్తిన్ క్రియన్.
చ. మునివర మీరుసెప్పిన యమోఘపరాత్పరతత్త్వభావ మిం

పెనయ నెఱుంగ నిమ్మనుజు లెంతటివా రన భక్తికారణం
బనుపమమోక్షదాతలగు నంబుజనాభశివాకళత్రపా
వనచరణంబులం దిడిన భావము భక్తికిఁ గారణంబగున్. ౨౧౬

చ. హరిహరభక్తిలేశమున నంకురపచ్చును జ్ఞానవైభవ
స్ఫురణము దానిచేతఁ గడుఁబొల్పెసఁగ స్వేను తిర్యగాదులున్
బరమపదంబుఁ బొందుదురట పార్థివశేఖర దుర్లభంబె యీ
నరులకు విప్రముఖ్యులకు నాకును నీకుఁ దలంపఁగా మదిన్. ౨౧౭

క. సర్వాస్థలయందును, సర్వేశ్వరు లఖిలగతులు సత్తామాత్రుల్
సర్వజ్ఞులైన దేశవు, శర్వుల భజియించి మోక్షసంపదఁ గనుమీ.

క. అని మునినాథుఁడు సెప్పినఁ, దనలోఁ దాఁ గొంతవడి కృతధ్యా
నుండై, యనుపముచిదమృతవారాశి నిమగ్నుం డగుచు రాజశేఖ
రుఁ డెలమిన్. ౨౧౮

వ. అనుభవజ్ఞుఁ డగుటం జేసి పరమానందకందళితహృదయార
విందుం డగుచు నమ్మునిపురందరునకు ననేకవందనంబులు సేసి మహాత్మా
భవదీయమహనీయకరుణాకటాక్షవీక్షాసుధాధారలచేత ఘోరంబయిన
సంసారానలంబుఁ జల్లార్చి కృతార్థుండ నైతి ననుచు మఱియుఁ బలు
దెఱంగులఁ బ్రార్థించి పరమార్థబోధకుం డగువసిష్ఠుని వీడ్కొని వేడ్కలి
గురొత్తఁ దనపురంబునకుం జని నిరంతరసహజసమాధిసౌఖ్యసంపన్నుం
డును విన్యస్తుండు నగుచు నన్యలోకేచ్ఛుండై నని చెప్పిన. ౨౧౯

మ. విని శౌనకాదిమునులాగ్రగణ్యులు మనోవిన్యస్తసంతోషలో
చనయుగ్మోజ్వలహర్షబాష్పకణశశ్వత్స్ఫూర్తియై యొప్పి శాం
తసవృత్ దేవధునీకుమారుఁ గని యువ్యక్తభక్తిమై మ్రొక్కి తత్
ఘనతత్త్వప్రవణాత్మముఖ్యగుణము ల్గా సన్నుతించె న్గడున్. ౨౨౦

శా. శ్రద్ధాభక్తిసమన్వితస్తసుసదాచారప్రవీణార్యసం
శుద్ధాత్మైకనివాస పాపవరిపుక్ష్మాభృచ్ఛ్రయచ్ఛేదన
స్పర్ధాదిత్యవరా వరాగవిజిత క్రోధేర్ష్యావాణీశసం
పద్ధారంధగచిత్త చిత్తభవహరా శ్రీవిలాసోజ్వలా. ౨౨౧

క. కర్ణారుణచంద్రాంబక, కర్ణోక్తనమముఖ్యమునినికాయనుతాత్మా
కర్ణనిభగంధసజ్జన, కర్ణాంబుధిసోమ గామ ఘనరుచిధామా.

## మాలినీవృత్తము.

అజముఖదివిజార్చ్యా యార్యలోకైకచర్యా
కుజనరిపునిరాసా కుందమందారహాసా
త్రిజగదవనశీలా దీనలోకైకపాలా
విజితవిషయజాలా విశ్వసంస్తుత్యలీలా. ౨౨౩

## గద్యము.

ఇది శ్రీమదపరోక్షీకృతబ్రహ్మజ్ఞాన రామబ్రహ్మ గురుచరణారవిందసేవాభినందితహృదయసదమలవిబుధజనజలనిధిమృగాంక వేంకటయోగితనూజ నైజకవితావిలాసవిరచితానేకవేదాంతప్రబంధప్రదానప్రముదితసీతాకాంత యాముజాల శేషాచలాచలాలేఖరోహిణీకాంతప్రణీతంబయిన శ్రీవసిష్ఠజనకసంవాదం బనాఁబరఁగు సరతత్త్వసముద్రంబను వేదాంత ప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాసము

ఆ. వసుధఁ గ్రోధినామ వత్సరంబున మాఘ
బహుళవిదియవఱకుఁ బరసుతత్త్వ
సింధురూపమైన గ్రంథంబు రచియించె
యాముజాల శేషయాఖ్యసుకవి.

వసిష్ఠజనకసంవాదము,

సమాప్తము.

చంద్రికాప్రెస్సు, చాకలపేట, చెన్నపురి:—1927.